ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

4-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 93, పేజీలు : 12 వెల : 6.50

రష్యా అధ్యక్షుడు పుతిన్ హత్యకు కుట్ర

'మహా' వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో షిండేకు షాక్

9లో

# జాబ్‌హాబ్‌గా ఉత్తరాంధ్ర



బుధవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానకి భూమిపూజచేసిన సిఎం జగన్

## విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సిఎం జగన్ శంకుస్థాపన

### ఉత్తరాంధ్రులకోసం మరికొన్ని ప్రాజెక్టులు: సిఎం జగన్

**భోగాపురం (విజయనగరం), మే3 (ప్రభాత వార్త) :** రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర జాబ్ హబ్‌గా మారనుందని దీనితో ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం సిఎం జగన్ పలు నిర్మాణాలకు శంకుస్థాపనచేశారు. జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, తారకరామ తీర్థసాగర్, చింతపల్లి ఫిష్‌ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్, అదానీ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు సిఎం జగన్ పునాదిరాళ్లు వేశారు.
అనంతరం భోగాపురం మండలం సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్రుల కోసం తీసుకురానున్న అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాల గురించి వివరించారు.అదానీ డేటా సెంటర్, చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేశామని, ఇందుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. 2026 నాటికి రెండు రన్‌వేలతో ప్రాజెక్ట్ ఎయిరోపోర్టు టేక్ ఆఫ్ అవుతుందని, రూ.23.73 కోట్లతో చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ ప్రాంతానికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కీర్తికిరీటంగా నిలవబోతోందని అభివర్ణించారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర వైభవానికి భోగాపురంఎయిర్‌పోర్టు కేంద్ర బిందువుగా నిలవబోతోందన్నారు. భోగాపురం ≫2



వంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతు

# అకాల వర్షంతో తీవ్ర నష్టం

## భారమవుతున్న సేద్యం

### ప్రభుత్వసాయానికై రైతన్నల ఎదురుచూపు



నరసరావుపేట ప్రాంతంలో తాలు కాయలుగా మార్చిన మిర్చి

**మాచర్ల (పల్నాడుజిల్లా), మే 3 ప్రభాతవార్త:** తరాలు మారుతున్నాయి.. ప్రభుత్వాలుమారుతున్నాయి.. కానీ రైతుకు మాత్రం బాధలు తీరడం లేదు.. నిన్నా మొన్నటి దాకా ఎండిపోతున్న పంటను ఎలా కాపాడుకోవాలా అనే దిగులు.. ఇప్పుడు అకాల వర్షంతో నీట మునిగిన పంటను చూసి బతికేదెలా అని బెంబేలు.. చీడ, పీడల నుంచి గట్టెక్కాం.. చేతికందిన పంటతో హాయిగా ఉండొచ్చులే అనుకుంటూ ఊరట పొందిన రైతన్నకు ఆ సంతృప్తి కొద్ది కాలం కూడా నిలవలేదు.. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నట్టేట ముంచి రోడ్డున పడేశాయి.. తడిచిన పంటను కొనే దిక్కు లేదు.. ఆదుకునే అండ లేదు.. పొలం వెళ్తే చేజారిన పంట.. ఇంటికెళ్తే అప్పుల బాధలు.. నెత్తిన బండెడు బాధతో మిగిలాడు రైతన్న.. మాచర్ల సహా పలు నియోజకవర్గాల్లో మూడు రోజులుగా వర్షాలు ≫2

# సర్కారుకు 'సుప్రీం'లో ఊరట

## సిట్ ఏర్పాటు ఉత్తర్వుల కొనసాగింపునకు ఆదేశం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ప్రభుత్వం జారీచేసిన సిట్ ఏర్పాటు ఉత్తర్వులను కొనసాగించాలని ఆదేశించింది.దీనిపై స్టే విధిస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ అత్యున్నత న్యాయ స్థానం తోసిపు ≫2



# కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

## భారీ లోడ్‌తో లారీ వెళ్తుండగా దుర్ఘటన

### 94 యేళ్లు సేవలందించిన ఇచ్ఛాపురంలోని బ్రిడ్జి

**ప్రభావార్త-ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా):** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం బాహుదానదిపై ఉన్న వంతెన బుధవారం ఉదయం కుప్ప కూలింది. 94ఏళ్ల నాటి బాహుదా వంతెన రెండుగా తెగిపడింది. ఒడిశా అస్కా నుంచి బెంగుళూరునకు 80 టన్నుల గ్రానైట్ రాయి లోడుతో వెళ్తున్న ఒంగోలుకు చెందిన ట్రాలర్ ఇచ్ఛాపురం నుంచి చీకటిపేట మీదుగా కంచిలి వైపు వెళ్తుండగా ఒక్కసారిగా వంతెన కృంగిపోయి కూలిపోయింది. గ్రానైట్ రాయితో సహా లారీ వంతెన కింద ఉండిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడం విశేషం. 1929లో అప్పటి మద్రాస్ ప్రభుత్వం నిర్మించిన బాహుదా వంతెన 94 ఏళ్ల పాటు సేవలందించింది. శ్రీరామచంద్ర మరద్‌రాజా పేరుతో ఈ బ్రిడ్జిని నిర్మించారు.
అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ వంతెన కాలపరిమితి కేవలం 50 ఏళ్లుగానే నిర్ణయించారు. అయినప్పటికి సేవలందిస్తూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ముఖద్వారంలోకి అడుగుపెట్టిన తర్వాత దక్షిణాది రాష్ట్రాలకు వారధిలా నిలబడే వంతెన కూలిపోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగినట్టయ్యింది. ఒకప్పటి కలకత్తా, మద్రాస్ పాత 5వనెంబరు జాతీయ రహదారి గుండా ఈవంతెన నిర్మించారు. జాతీయ రహ ≫2







1.0L Turbo Boosterjet Engine with Progressive Smart Hybrid | 360 View Camera | Head Up Display | NEXTre' Rear Combination Lights | In-Built Suzuki Connect | Wireless Charger

VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO WWW.NEXAEXPERIENCE.COM TO BOOK YOUR TEST DRIVE.

Contact us at
1800-200-6392
1800-102-NEXA
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

CONTACT YOUR NEAREST NEXA DEALER: VIJAYWADA: NEXA RING ROAD (VARUN MOTORS PH: 0866-2541513), NEXA MG ROAD (PARAMSHIVA MOTORS PH: 04067263415), NELLORE: NEXA AYYAPA TEMPLE (BHARGAVI AUTOMOBILES PH: 04071326632), BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. NEXA DIVISION PH: 04071326772), GUNTUR: NEXA AUTONAGAR (JAYALAXMI AUTOMOBILES PH: 04067263454), ONGOLE: NEXA ONGOLE NORTH (JAYALAKSHMI AUTOMOTIVES PVT. LTD. PH: 9490733433).

Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.



కన్నడనాట ఎన్నికల ప్రచారం చేస్తూ ఉత్తర కన్నడ ప్రాంతంలో 'పద్మశ్రీ' అవార్డు విజేతలైన ఇద్దరు వృద్ధమహిళలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ

# కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

దారి విస్తరణలో భాగంగా బైపాస్ మార్గం గుండా మరో వంతెన నిర్మించినప్పటికి స్థానికంగా రవాణా రంగం ఉండడంతో లారీలన్నీ ఈ రోడ్డు గుండానే ప్రయాణాలు సాగిస్తున్నాయి. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు జరుగుతున్న వేళ భారీ జనాభా రద్దీ, వాహనాల రద్దీ ఉంటుంది. కేవలం లారీ దిగబడిన సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రాణనష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ సంఘటనా స్థలానికి చేరుకుని తాత్కాలిక రవాణా సౌకర్యం కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. శాశ్వత వంతెన నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులు వంతెనను పరిశీలించి జిల్లా కలెక్టర్‌తో ఫోనులో మాట్లాడారు. జిల్లాకలెక్టర్ నిధుల నుండి తక్షణం తాత్కాలిక రహదారి సౌకర్యం కల్పించేందుకు 40లక్షల నిధులుమంజూరు చేసినట్లు సాయి రాజ్ తెలిపారు. నూతనవంతెన నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు. జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో వంతెన దుస్థితిపై అక్కడే ధర్నా చేపట్టారు. నూతనవంతెన నిర్మాణానికి కాల పరిమితి తెలపాలంటూ అధికారులను డిమాండ్ చేశారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను బెల్లువడ రోడ్డు గుండా మళ్లించారు. లొద్దపుట్టి విఆర్వో రుంకు భీమారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై రమేష్ ట్రాలర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉండగా ఈవంతెన దుస్థితిపై 2009 లోనే ప్రభాతవార్త 'ఆయుష్షు తీరిన వంతెనతో క్షణక్షణం భయంభయం' అనే శీర్షిక 'హెచ్చరిస్తూ' కథనం కూడా ప్రచురించింది. అప్పటి నుంచి పాత జాతీయ రహదారి అధికారులు, గాని, ప్రస్తుత ఆర్‌అండ్‌బి అధికారులు గాని పట్టించుకోలేదు. తిత్లీ తుఫాన్ సమయంలో బెల్లువడ వరదగట్టు కొట్టుకుపోయి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు గట్టు నిర్మాణం చేపట్టలేదు. వరదగట్టు నిర్మాణంచేసి ఉంటే ప్రస్తుతం ప్రమాదం నుంచి పాదచారులకు, ద్విచక్ర వాహనాలకు దారి మళ్లించేందుకు ఉపశమనం ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రలో పర్యటించిన రోజు భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు వచ్చిననాడే ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# జాబ్‌హబ్‌గా ఉత్తరాంధ్ర

ఎయిర్‌పోర్టు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం నగరాలకు దాదాపు సమానదూరంలో ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. మరో మూడేళ్లలో ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణం పూర్తవుతుందని.. 2026 నుంచి ఇక్కడ విమానాలు ఎగిరే పరిస్థితి వస్తుందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నంలోనే తాను నివాసముంటానని జగన్ పునరుద్ఘాటించారు. విజయనగరం జిల్లాలో 49 గ్రామాలు, విజయనగరం పట్టణం, భోగాపురం ఎయిర్‌పోర్టుకు తాగునీటితో పాటు.. సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే తారకరామతీర్థ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు రూ.195 కోట్లను ఖర్చు చేస్తూ శంకుస్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ 2024 డిసెంబర్ నాటికి పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అంకితమిస్తామన్నారు. చింతపల్లిలో రూ.24 కోట్లతో ఫిష్‌ల్యాండ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశామని చెప్పారు.

**ఉత్తరాంధ్రకు నాలుగు వరాలు:**


దాదాపు 2,203 ఎకరాల విస్తీర్ణంలో రూ. 4,592 కోట్ల వ్యయంతో 36 నెలల్లో జీఎంఆర్ విశాఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ దీన్నినిర్మిస్తోంది. తొలి దశ నిర్మాణమే ఏటా 60 లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉంటుంది. అనంతరం ఏటా 1.8 కోట్ల మంది ప్రయాణించే విధంగా దశలవారీగా సౌకర్యాలను విస్తరిస్తారు. విశాఖ భోగాపురం మధ్య రూ. 6,300 కోట్లతో 55 కిలోమీటర్ల మేర 6లేన్ల రహదారి నిర్మాణం కానుంది. రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్‌పార్క్ అదానీ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.14,634 కోట్లతో మధురవాడలో 200 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ టెక్నాలజీ బిజినెస్ పార్క్‌లను అభివృద్ధి చేస్తారు. తద్వారా 39,815 మందికి ప్రత్యక్షంగా మరో 10,610 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. అదానీ డేటా సెంటర్‌తో ఐటీ బూమ్ డేటా హబ్‌తో డేటా స్పీడ్ గణనీయంగా పెరగనుంది సింగపూర్-విశాఖ వరకు సముద్ర సబ్‌మెరైన్ కేబుల్ ఏర్పాటు ద్వారా ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ ఐదు రెట్లు పెరుగుతుంది. తద్వారా భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో మరిన్ని ఐటీ సంస్థలు ఏర్పాటు కానున్నాయి. విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఐటీ ఐటీ అనుబంధ భారీ స్థాయిలో హైటెక్ ఉద్యోగాల కల్పనకు సానుకూల వాతావరణం నెలకొంటుంది.

**తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు**

జలయజ్ఞంలో భాగంగా విజయనగరం జిల్లాలో 24,710 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చంపావతి నదిపై 2005 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారు. ఆయన హఠాన్మరణంతో ఈ ప్రాజెక్టు పనులు మందగించాయి. పెండింగ్ పనులను రూ. 194.90 కోట్లతో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారు. పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాల ప్రజలకు తాగునీరు 24,710 ఎకరాలకు సాగునీటితో పాటు భోగాపురం, ఎయిర్‌పోర్టుకు అవసరమైన నీటిని అందించడం లక్ష్యంగా తారకరామ తీర్థ సాగరం ప్రాజెక్ట్ చేపట్టారు. 20214 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.

## జగన్ రివర్స్ పాలనతో రాష్ట్రంలో సంక్షోభం: చంద్రబాబు

**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రివర్స్ పాలన సాగుతోందని జగన్ పాలనలో అన్నీ వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయి పతనావస్థకు చేరుకున్నాయని టిడిజె జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు.బుధవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సన్‌రైజ్ స్టేట్‌గా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్ నేడు దివాళ తీసిందని జగన్‌రెడ్డి పాలనలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపి 14వ స్థానంలో ఉందని కేంద్ర సంస్థ తెలిపిందన్నారు.పెట్టుబడులు రాకపోతే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఇది ఎవరు చేసిన పాపం చెప్పాలన్నారు.ప్రజావేదిక కూల్చివేత విధ్వంసంతో మొదలైన జగన్ రాష్ట్రంలో రివర్స్ పాలనను కొనసాగిస్తున్నారు.ఏపిలో పెట్టుబడులు పెట్టాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోతున్నారని పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు వెళ్ళాలని అనుకోవడం లేదు.ఎందుకంటే అక్కడి ప్రభుత్వ విధానాలను ఎప్పుడూ మారుస్తూ ఉంటుందని వేదాంత గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్ అన్నారని గుర్తుచేశారు. ఏపిలో పెట్టుబడి పెట్టాలనుకున్నందుకు పశ్చాత్తాప పడుతున్నామని పలు కంపెనీ ప్రతినిధులు భవిష్యత్ మళ్లీ ఏపి ముఖం కూడాచూడడం అన్నారంటే జగన్‌రెడ్డి అరాచకం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని అన్నారు.టిడిపి హయాంలో తీసుకొచ్చిన అదానీ డేటాసెంటర్ స్టార్టప్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అమరావతి,ప్రకాశం జిల్లాలో కాగిత పరిశ్రమ,రిలయన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్ తిరుపతి అమర్‌రాజా తదితర వంటి దిగ్గజ సంస్థలు కోట్లు పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుంటే జగన్‌రెడ్డి వాటిని కమీషన్ల కోసం వాటిని పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారని విమర్శించారు. కియా కార్స్ టిడిపి హయాంలో శంకుస్థాపన చేసి మొదటి కారును కూడా విడుదల చేశాం కానీ జగన్‌రెడ్డి మరోసారి ప్రారంభించారని ఎద్దేవ చేశారు.



మధురైలో బుధవారం మీనాక్షి అమ్మవారి చిత్తిరై వేడుకలకు అశేష సంఖ్యలో హాజరైన భక్తులు

# 'సుప్రీం'లో ఊరట

చ్చింది. మెరిట్ ప్రాతిపదికనే కేసు విచారణ చేపట్టాలని,దీనిపై విచారించి తుది నిర్ణయం వెలువరించాలని హైకోర్టుకు సూచించింది.ఈ మేరకు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలో ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేస్తూ ఇచ్చిన జీవోలను సవాల్ చేస్తూ హైకోర్టులో తెలుగుదేశం పార్టీ నేతలు వర్ల రామయ్య, ఆలపాటి రాజా పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై అప్పట్లో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్దానం సిట్ ఏర్పాటుపై స్టే ఇచ్చింది.హైకోర్టు నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన అనంతరం బుధవారం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏపీ ప్రభుత్వం గత ప్రభుత్వానికి సంబంధించి పలు ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని విచారణకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.జధాని ప్రకటనకు ముందస్తు సమాచారంతో భూముల కొనుగోళ్లు జరిగాయని,క్యాపిటల్ సిటీ, రీజియన్‌లో భూముల కొనుగోళ్ళను బినామీ పేర్లతో తెలుగు దేశం నాయకులు కొనుగోళ్లు చేపట్టినట్లు వచ్చిన ఆరోపణలపై పక్కా ఆధారాలను మంత్రివర్గ ఉపసంఘం నివేదికను రూపొందించింది.రాజధాని సరిహద్దుల నిర్ణయం జరిగిందని స్పష్టం చేసింది. లంక. పోరంబోకు, ప్రభుత్వ భూముల రికార్డుల్లో భారీ అక్రమాలు గుర్తించింది.ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కోసం రికార్డులు తారుమారు చేసినట్లు నిర్ధారణ కావడంతో పాటు భూ కేటాయింపుల్లోను భారీ అక్రమాలకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పాల్పడినట్లు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. 1977 అసైన్డ్ భూముల చట్టంతో పాటు 198 ఎస్సీ.ఎస్టీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించారని నిర్ధారణ అయింది.ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై పక్కా ఆధారాలున్నట్లు మంత్రి ఉపసంఘం తన నివేదికలో తెలిపింది.ఈ2014 జూన్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు భూముల కొనుగోళ్లు జరిగినట్లు ఉపసంఘం తన నివేదికలో వివరించింది.ఇందులో 4.70వేల ఎకరాలు భూమిని ఆన్‌సైడర్ ట్రేడింగ్‌లో వాళ్ళు కొనుగోళ్ళు చేసినట్లు వివరించారు.ఈ వ్యవహారాలన్నింటిని పరిశీలించిన మీదట ప్రభుత్వం సిట్ విచారణకు చేసింది.దీనిపై టిడిపి నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు సిట్ ఏర్పాటు ఉత్తర్వులపై స్టే విధించింది.దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు హైకోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఆయా అభియోగాల విచారణకు సిట్‌కు అనుమతినిచ్చింది.

## ప్రకాశంలో పలుచోట్ల కుండపోత వర్షం

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా పొదిలి, కొనకనమిట్ల, నాగులుప్పలపాడు మండలంలో ఉన్నట్లు ఉండి ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షంతో మిరప పంటలు, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మిరప కళ్లాల్లో రైతులు పట్టలతో కప్పుకున్నా వర్షపు నీరు కళ్ళాల్లోకి ప్రవేశించి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఎకరాకు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి పండించిన పంట గిట్టుబాటు ధర లేక ఒక వైపు అకాల వర్షాలతో మరో వైపు జిల్లా రైతాంగం అతలాకుతలమవుతున్నారు. గత రెండు రోజుల నుంచి మేఘావృతమై ఉండగా రైతులు తీసుకొని కొద్దిపాటి జాగ్రత్తలు ఏ మాత్ర ఉపయోగపడలేదు. ఒకసారి కుండపోతవర్షంతో పొలాల్లోని పంటలు పూర్తిగా పంటలు కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రభుత్వమే తమను నష్టాల భారీ నుంచి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# తీవ్ర నష్టం

కురుస్తున్నాయి. నియోజకవర్గంలో వరి, మిర్చి, మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. మొన్నటి దాకా కుడి కాలువకు నీరు విడుదల కాకపోవడంతో పంటలను ఎలా కాపాడుకోవాలని రైతులు అయోమయంలో పడ్డారు. తీరా కాలువల ద్వారా నీరు విడుదల కావడంతో పంట చేతిదాకా వచ్చింది. మిర్చి రైతుల్లో కల్లాలో మిర్చిని ఆరబోశారు. వరి రైతులు కోతలకు సిద్ధమయ్యారు. అంతా సవ్యంగా ఉందనుకుంటుండగా ఒక్కసారిగా అకాలవర్షాలు వచ్చిపడ్డాయి. మాచర్ల మండలం జమ్మలమడక, కంభంపాడు, రెంటచింతల మండలంలోని పలు గ్రామాల్లో వరి పైరు పూర్తిగా నేలకొరిగింది. వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలాలతో పాటు రెంటచింతలలోని పలు గ్రామాల్లోని మిర్చి కల్లాల్లోకి వర్షపు నీరు చేరింది. మిర్చిని ఆరబెట్టుకునేందుకు కూడా ప్రకృతి అవకాశం ఇవ్వడం లేదు. కారుమబ్బులు కమ్ముకొని అడపాదడపా వర్షాలు పడుతూనే ఉన్నాయి. మొక్కజొన్న పంట కూడా వర్షానికి పూర్తిగా దెబ్బతింది.

**ఆపన్న హస్తానికై అన్నదాత ఎదురుచూపు:**

అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో ఆదుకునే వారి కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో రూ. 20 వేల దాకా ఉన్న మిర్చి ధర ఇప్పుడు రూ. 10 వేలకు పడిపోయింది. మిర్చి కాయ పూర్తిగా రంగు పోవడంతో పాటు నాణ్యత లోపించడంతో ఆ మాత్రం ధరకు కూడా కొనే వారు లేకుండా పోయారు. ఎన్నో వ్యయ ప్రయాసాలతో కాపాడుకొస్తున్న పంట అకాల వర్షంతో రోజుల వ్యవధిలోనే చేజారిపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. వ్యవసాయం యేడాదికేడాది భారంగా మారుతోందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పటికే చాలా చోట్ల రైతులు వ్యవసాయం వదిలేసి పట్టణాల వైపు మళ్లారు. కొందరు రైతులు అప్పుల బాధను తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు రైతులు ప్రభుత్వ ఆదుకుంటుందని ఎదురు చూస్తున్నారు. ఇంకొందరు రైతులు మంచి రోజులు రాకపోతాయా అని గుండెనిబ్బరంతో కాలం గడుపుతున్నారు. తమది రైతుల ప్రభుత్వమనే చెప్పుకునే ఈ రాజకీయ పార్టీలు ఏ మేర రైతన్నల వెతలు తీరుస్తాయంటూ పలువురు విమర్శిస్తున్నారు.

**భారీవర్షంతో తాలు కాయలుగా మారిన మిర్చి**

మంచి ధర పలుకుతున్న మిర్చి ఇటీవల కురిసిన వర్షాలకు తాలు కాయలుగా మారాయి. అదే విధంగా నిమ్మ తోటలు నరసరావుపేట మండలంలో అత్యధికంగా దెబ్బతిన్నాయి. దీంతో పాటు బొప్పాయి, అరటి, మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులకు నష్టం జరిగింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత నష్టాన్ని రైతులకు మిగిల్చాయి.కాయకూరల తోటలకు సంబంధించి దిగుబడి, నాణ్యత అంశాలలో రైతులకు నిరాశ మిగిలింది. దొండ, అకుకూరల తోటలు వర్షాలకు నేలవాలాయి. రైతులు అత్యధికంగా ఆశలు పెట్టుకున్న మిర్చి కళ్ళలో ఉండటంతో తడిచి పోయాయి. నాణ్యత పూర్తిగా దెబ్బ తిన్నట్లు రైతులు చెప్పుతున్నారు. వరి పంట విషయంలో సైతం ఇదే విధంగా వర్షానికి సంబంధించి సమస్యలు ఉన్నట్లు రైతులు వివరించారు. కొన్ని గ్రామాలలో ఉన్న పూల తోటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. తమను ఆదుకోవాలని, పంట నష్టం అంచనా వేసి అధికారులు తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని నష్ట పోయిన రైతులు కోరుతున్నారు.

**అన్నదాత విలవిల**

**కోనసీమ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** మండుటెండల సమయంలో రోజుల తరబడి అకాల వర్షాలు కురుస్తూ అన్నదాతలను కుదురుకోనీయకుండా చేస్తున్నాయి. అన్ని రకాల పంటలు చేతికందే తరుణంలో వర్షం, ఈదురుగాలులు విరుచుకుపడి రైతులకు తీరని నష్టాన్ని మిగులుస్తుండగా ధాన్యం సేకరణలో జాప్యం అన్నదాతలను మరింతగా వేధిస్తోంది. "తొలకరి పంట పోయింది... ఈ పంటైనా చేతికి వస్తుందని అనుకున్నాం.. చేతికి వచ్చే సమయంలో వానలు వచ్చాయి.. కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికందిన పంట కళ్లముందే తడిసిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పంట కాలం ఆశించినా దిగుబడులు రాక నష్టాన్ని చవిచూశామని.. ఈ సారి పంటలైనా నష్టాల గురించి గట్టెక్కిస్తాయని అనుకుంటే వర్షాలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికి అందిన పంట కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం భారీ వర్షాలకు తడిసిపోయింది. ఆరబెట్టటానికి వీలు లేకుండా ఆకాశంలో మబ్బులు, వానతో ధాన్యం ఆరడం లేదని రైతులు వాపోతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలో లక్షల ఎకరాల్లో వరి పంట కోత దశకు చేరుకున్నాయి. 40శాతం వరకు రైతులు పంటలను కోసి కల్లాల్లో ఆరబెట్టినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అకాల వర్షాలతో ధాన్యం కల్లాల్లోనే తడిసి పోయింది. కోయకుండా మిగిలిన పంటలు పొలాల్లోనే తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట కళ్ల ముందే తడుస్తున్నా ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు. నిల్వ చేయటానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం వర్షానికి తడవకుండా ఉండేందుకు పరదాలు దొరకటం లేదని.. ప్రభుత్వం కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయటం లేదంటున్నారు. ఈ అకాల వర్షాల వల్ల ఏం చేయాలో అర్థం కావటం లేదని ఆందోళన చెందుతున్నారు. కూలీలకు అధిక డబ్బులు చెల్లించి పంటలు పండించాం.. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు భూ యజమానులకే వర్తిస్తున్నాయని కౌలు రైతులు ఆరోపిస్తున్నారు. 90శాతం వరకు కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని .. ప్రభుత్వం అందించే ఒక్క రూపాయి కౌలు రైతులకు అందటం లేదని వాపోతున్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దళారులు క్వింటాలుకు 1100 రూపాయల నుంచి 1200 రూపాయల వరకు కొంటామంటున్నారని వాపోతున్నారు. కౌలు రైతు నాశనమైపోతున్నాడు. ఈ సంవత్సరం పంటలు నష్టపోయాం.. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 835197
2nd Prize Rs.7000/- 72296
3rd Prize Rs.3500/-
02058 40588 47465 48064 51711
58341 59865 60340 62883 77068
4th Prize Rs.200/-
0489 1612 2327 2571 3138 3741 5979
6594 6933 7309
5th Prize Rs.100/-
1838 2080 2731 4149 4161 4461 4481
5198 5511 8805
6th Prize Rs.50/-
0044 1890 3619 4591 6182 7453 9314
0234 2136 3756 4766 6208 7610 9364
0336 2216 3821 4850 6682 7668 9383
0490 2344 3895 4870 6881 7776 9425
0634 2355 3910 5049 7043 7867 9436
0796 2453 4006 5075 7088 7888 9492
1011 2474 4104 5200 7100 8012 9607
1045 2510 4109 5489 7134 8054 9926
1122 2758 4296 5516 7189 8601 9946
1187 2842 4297 5686 7311 8837 9988
1251 2856 4348 5694 7318 9025
1332 3029 4380 5875 7405 9078
1644 3044 4503 6012 7423 9167
1747 3169 4504 6126 7438 9209
1821 3334 4567 6149 7442 9212

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 497362
2nd Prize Rs.7000/- 90890
3rd Prize Rs.3500/-
06994 14849 21937 38855 57620
71033 73168 79236 89102 98957
4th Prize Rs.200/-
1867 2166 3348 3620 3735 4599 6020
7515 8232 8273
5th Prize Rs.100/-
0148 0871 2462 2466 2632 5215 5765
5915 8171 8864
6th Prize Rs.50/-
0106 0970 2077 3334 5453 7157 9183
0109 1062 2088 3338 5669 7403 9201
0117 1260 2193 3350 5753 7653 9242
0193 1391 2247 3683 5913 7699 9267
0286 1442 2309 3705 5976 7751 9464
0323 1525 2319 3706 6139 7829 9488
0407 1587 2326 4072 6154 7945 9538
0448 1610 2379 4201 6337 8049 9578
0490 1672 2409 4308 6349 8376 9768
0649 1714 2417 4311 6599 8567 9931
0675 1785 2658 4372 6787 8724
0770 1834 2771 4724 6873 8954
0806 1837 2959 5208 7011 9115
0859 1946 3065 5236 7053 9143
0888 2019 3177 5335 7070 9151

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 649625
2nd Prize Rs.7000/- 42441
3rd Prize Rs.3500/-
01793 02671 03915 35834 52767
58209 60789 80617 89831 95932
4th Prize Rs.200/-
2826 2903 3290 3953 4194 6447 6908
7604 8228 9208
5th Prize Rs.100/-
0657 4936 5476 6353 6687 7618 8303
9054 9080 9575
6th Prize Rs.50/-
0044 1424 3094 4052 5442 7255 9205
0171 1761 3171 4063 5894 7476 9240
0190 1958 3351 4233 5897 7539 9306
0209 2094 3373 4239 5953 7571 9376
0242 2126 3546 4250 6050 7620 9451
0253 2254 3613 4297 6415 7644 9470
0309 2442 3619 4315 6626 7719 9527
0357 2543 3670 4655 6652 7732 9535
0381 2561 3761 4698 6672 7743 9805
0502 2580 3803 5036 6684 7782 9984
0689 2635 3877 5047 6830 7873
0873 2650 3926 5051 6878 8288
1110 2773 3934 5120 6889 8291
1214 2851 3998 5271 7064 8923
1414 2856 4019 5290 7241 9150

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 428349
2nd Prize Rs.7000/- 39110
3rd Prize Rs.3500/-
08654 11200 25683 28510 39769
56584 79553 80244 84398 98923
4th Prize Rs.200/-
0379 0390 0530 2603 3085 3165 3413
4682 6008 6696
5th Prize Rs.100/-
0836 1486 3483 3587 5022 6130 7593
7709 8445 9465
6th Prize Rs.50/-
0011 1499 2840 4528 6758 7586 9391
0171 1554 3050 4757 6834 7741 9403
0301 1605 3167 4801 6869 7791 9458
0303 1675 3235 4853 6877 8316 9645
0439 1701 3290 5133 6942 8388 9706
0461 1811 3439 5138 7020 8411 9725
0486 1883 3454 5465 7067 8427 9726
0521 2072 3478 5599 7133 8472 9844
0706 2145 3505 5702 7148 8664 9852
0957 2171 3507 5750 7233 8895 9959
1080 2181 3540 5789 7252 9028
1103 2330 3681 6107 7292 9088
1110 2529 4130 6561 7410 9098
1176 2574 4295 6569 7492 9119
1323 2785 4441 6757 7506 9381

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 139853
2nd Prize Rs.7000/- 76923
3rd Prize Rs.3500/-
17439 19227 25764 45636 58912
63382 71857 84210 93967 93968
4th Prize Rs.200/-
1850 3062 3532 5697 6181 6580 6704
8176 9089 9355
5th Prize Rs.100/-
0669 2567 4442 5406 5653 5668 6701
7030 8469 9322
6th Prize Rs.50/-
0063 1695 3380 4843 7017 7892 9319
0280 1794 3414 4991 7114 8015 9369
0286 1855 3495 5186 7177 8041 9418
0443 1913 3594 5224 7185 8108 9590
0469 1992 3636 5302 7188 8209 9594
0522 2418 3731 5448 7251 8306 9649
0574 2461 3940 5477 7424 8367 9753
0644 2519 4105 5490 7475 8438 9759
0724 2690 4211 5686 7491 8461 9820
0876 2854 4219 6187 7537 8620 9913
1251 3004 4350 6547 7577 8677
1253 3162 4374 6613 7636 8784
1412 3211 4477 6620 7704 8943
1420 3237 4606 6737 7711 8979
1474 3341 4755 6869 7810 9105

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 361574
2nd Prize Rs.7000/- 84380
3rd Prize Rs.3500/-
12653 19572 46633 53523 64534
67335 72122 74453 83174 93197
4th Prize Rs.200/-
0033 5673 5927 6245 6671 6769 7123
7317 8437 9798
5th Prize Rs.100/-
1334 1797 3963 4828 5047 5133 6575
6626 8886 9429
6th Prize Rs.50/-
0003 1120 2060 3740 5433 6951 9268
0107 1129 2099 3835 5663 7040 9315
0207 1170 2153 4036 5725 7268 9318
0331 1214 2199 4237 5768 7348 9526
0361 1229 2317 4256 5885 7447 9539
0441 1359 2360 4332 5956 7600 9643
0485 1432 2458 4582 5961 7819 9681
0585 1509 2464 4665 6017 7861 9703
0621 1661 2807 4736 6140 8045 9732
0676 1796 2845 4769 6147 8089 9853
0705 1823 2972 4800 6508 8190
0865 1905 3164 4842 6542 8262
1053 1913 3286 5076 6713 8902
1103 1997 3571 5102 6803 9081
1116 2039 3739 5176 6809 9103

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 255157
2nd Prize Rs.7000/- 38558
3rd Prize Rs.3500/-
02681 20340 33925 45472 51239
57012 71008 76925 78625 79929
4th Prize Rs.200/-
1226 1501 1659 2429 3300 4484 7309
8866 9045 9846
5th Prize Rs.100/-
1215 1898 2781 3651 3737 4219 6277
7286 9210 9251
6th Prize Rs.50/-
0004 1871 3150 4524 5976 7615 9423
0037 1888 3259 4554 6229 7716 9438
0127 1926 3289 4613 6305 7729 9506
0177 1948 3312 4778 6469 7876 9524
0284 2029 3313 4935 6629 7950 9573
0293 2060 3632 5008 6667 8060 9631
0901 2155 3802 5051 7040 8085 9792
1197 2157 3817 5090 7119 8179 9878
1258 2264 3826 5148 7208 8280 9907
1434 2399 3837 5416 7214 8295 9910
1514 2511 3877 5550 7261 8335
1583 2876 4119 5759 7317 8388
1811 2904 4261 5862 7392 8720
1815 2933 4471 5887 7462 9085
1816 2977 4477 5915 7481 9193

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 785379
2nd Prize Rs.7000/- 94366
3rd Prize Rs.3500/-
05240 05580 32785 38874 46095
77599 89394 89677 93984 95486
4th Prize Rs.200/-
1818 2813 3073 3763 3986 5420 6239
6834 8956 9738
5th Prize Rs.100/-
0244 0669 0788 0915 1802 2536 4648
4833 6817 9439
6th Prize Rs.50/-
0050 1894 2533 4482 6275 7810 8973
0140 1976 2585 4572 6539 7817 9000
0211 1980 2637 4748 6661 7838 9076
0509 2011 2711 4935 6732 7944 9161
0563 2033 2757 5034 6862 8146 9309
0648 2040 2840 5152 6928 8244 9322
0969 2100 3041 5287 6946 8347 9703
1350 2176 3319 5323 6965 8383 9809
1452 2239 3547 5478 7121 8472 9870
1468 2244 3884 5550 7165 8484 9938
1536 2261 3965 5680 7257 8524
1647 2350 4115 5689 7334 8621
1699 2359 4233 5794 7506 8704
1776 2420 4403 6008 7539 8769
1833 2465 4407 6167 7575 8877

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 939329
2nd Prize Rs.7000/- 35905
3rd Prize Rs.3500/-
13043 26029 27294 31424 36879
38881 48072 58774 68187 78832
4th Prize Rs.200/-
0651 0879 1136 3189 5709 7032 8605
8637 8809 9894
5th Prize Rs.100/-
0058 3374 3881 4364 7334 8305 8360
8761 8790 9026
6th Prize Rs.50/-
0023 2162 3321 4375 6338 7513 9220
0045 2278 3402 4452 6349 7581 9297
0065 2306 3474 4466 6359 7650 9383
0228 2323 3552 4845 6653 7704 9394
0371 2469 3696 4882 6911 7974 9406
0629 2492 3731 5047 7008 8095 9508
0765 2516 3806 5139 7162 8115 9521
0835 2559 3815 5160 7196 8331 9652
1091 2689 3828 5186 7312 8363 9679
1110 2708 3946 5466 7327 8448 9710
1219 2817 3955 5679 7407 8484
1727 3184 4009 5846 7419 8527
1764 3197 4012 5912 7431 8726
1790 3231 4148 6102 7443 8943
1964 3284 4350 6158 7471 8992

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 736815
2nd Prize Rs.7000/- 56257
3rd Prize Rs.3500/-
07134 28964 29232 51822 54560
75352 76115 77761 94915 95559
4th Prize Rs.200/-
0186 1269 1468 4050 5605 5680 5834
6879 7923 8788
5th Prize Rs.100/-
0790 3096 3317 3650 3977 4865 5648
7168 8515 9092
6th Prize Rs.50/-
0023 1658 3054 4611 6445 7886 9156
0064 1745 3339 4687 6566 7967 9334
0230 2086 3583 4699 7022 8108 9453
0374 2154 3606 4771 7061 8144 9454
0404 2257 3647 4804 7083 8152 9592
0426 2259 3671 4855 7116 8179 9644
0582 2316 3735 5283 7259 8219 9659
0689 2422 3748 5367 7282 8294 9860
0884 2464 3958 5509 7293 8458 9929
1141 2500 4029 5511 7365 8492 9969
1195 2518 4118 5554 7415 8583
1398 2574 4151 5579 7448 8815
1411 2671 4319 5593 7556 8835
1613 2820 4406 5927 7658 8948
1652 2962 4456 6174 7866 8962

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:03/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 843130
2nd Prize Rs.7000/- 54425
3rd Prize Rs.3500/-
19292 21142 32305 43621 54700
65468 65835 76504 87144 98335
4th Prize Rs.200/-
0999 1414 3565 4096 4811 4913 7654
7740 9170 9547
5th Prize Rs.100/-
0723 1986 2932 3223 3483 3850 7027
8739 9647 9665
6th Prize Rs.50/-
0205 1929 3582 4786 6329 7374 8719
0328 2022 3583 4912 6342 7540 8737
0527 2151 3632 5001 6458 7687 8790
0558 2161 3647 5016 6505 7696 9242
0694 2251 3826 5212 6514 7737 9291
0937 2341 3885 5229 6590 7759 9479
1155 2371 3984 5523 6660 7964 9506
1208 2542 4189 5543 6734 8009 9621
1339 2550 4213 5657 6739 8065 9720
1523 2650 4276 5676 6871 8300 9902
1657 2970 4326 5704 6887 8314
1774 2976 4338 5826 7002 8340
1784 3104 4488 6116 7072 8402
1868 3189 4583 6118 7335 8454
1919 3503 4668 6308 7346 8691

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 742973
2nd Prize Rs.7000/- 64145
3rd Prize Rs.3500/-
18128 29298 31569 42517 53486
64889 75784 86590 86989 97811
4th Prize Rs.200/-
0525 2534 3334 4289 4579 4971 6167
6228 9195 9317
5th Prize Rs.100/-
1295 1691 2001 2070 3450 4310 4723
5127 8848 8901
6th Prize Rs.50/-
0122 1666 2975 4225 6500 8227 9398
0389 1886 3045 4256 6560 8305 9512
0429 1954 3101 4648 6669 8382 9517
0595 1981 3183 4650 6765 8573 9551
0898 2093 3406 4881 6807 8602 9579
0981 2139 3474 4931 6865 8731 9580
1100 2199 3610 5032 6936 8852 9731
1103 2352 3645 5206 6941 9054 9749
1138 2390 3738 5257 7336 9059 9952
1203 2433 3799 5464 7385 9115 9955
1270 2513 3858 5577 7678 9193
1461 2556 3904 5639 7771 9265
1478 2580 3913 5776 7798 9267
1578 2592 3955 6103 7969 9297
1590 2950 3964 6181 8034 9374

## వారం - వర్జ్యం

**4-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
చతుర్దశి రా.10-53; చిత్త రా.08-58
శే.వర్జ్యం ఉ.05-56 ల
తిరిగి వర్జ్యం రా.02-41 ల 04-19
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి ఉద్యోగస్తులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. అధిక ధనం ఖర్చు చేస్తారు.

**సింహం:** ఆకస్మిక ధన లాభం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం:** ఊహించని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికంగా ఉంటాయి.

**కుంభం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**మీనం:** శత్రువుల వల్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి. వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భక్తులకు వెదురుబొంగు నీళ్ల సీసాలు!

## త్వరలో తిరుమలలో అందుబాటులోకి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం వాటి స్థానంలో గాజుసీసాల నీటిని భక్తులకు అందిస్తోంది. గాజుసీసాల నీరు ధర అమాంతం 60రూపాయల వరకు విక్రయిస్తుండటంతో సామాన్యభక్తులకు భారంగా మారింది. గాజు సీసా ఖాళీది తిరిగి దుకాణాల్లో ఇస్తే 35రూపాయల వరకు భక్తులకు వెనక్కుఇస్తున్నారు. అంతేగాక గాజుసీసాలు ప్రమాదవశాత్తు క్రిందపడి పగిలిపోతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తుల చేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సిందే. కేవలం 10, 20 రూపాయలు ధర ఉన్న ప్లాస్టిక్ సీసాల నీరు మూడురెట్లు అధికంగా వెచ్చించి కొనాల్సి వస్తుండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు. ఇదే సమయంలో దాదాపు రెండేళ్ల తరువాత టిటిడి అధికారులు భక్తులకు అందుబాటులో ఉండేలా ఇప్పుడు వాటి స్థానంలో రాగి, స్టీల్ మంచినీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సులభంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిస్థానంలో టిటిడి అధికారులు భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు విక్రయించేందుకు చర్యలు తీసుకుంది. వీటి ధరలుకూడా రాగినీటి సీసాలు ధర 450 రూపాయలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. వీటిల్లో జలప్రసాదిని నీటినిపట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది.

తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, టీ దుకాణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. అయితే వీటి ధరలు అధికంగా ఉండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు.

**త్వరలో వెదురుబొంగు నీటిసీసాలు:**

సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ఇప్పటికే తిరుపతి నుంచి తిరుమలకు వస్తున్న భక్తులు తమ వెంట ప్లాస్టిక్ నీళ్లసీసాలు తీసుకురాకుండా టిటిడి అధికారులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. తిరుమలకు ప్రధాన ప్రవేశముఖద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో ప్లాస్టిక్ నీళ్లసీసాలు అనుమతించడంలేదు. ఇక్కడ భద్రత సిబ్బంది ఈ సీసాలను తీసి పడేస్తున్నారు.

ఇలా రోజువారీగా 30వేలవరకు ప్లాస్టిక్ సీసాలు కుప్పలుకుప్పలుగా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ నీళ్ల సీసాలు అనుమతించక పోవడంతో భక్తులు కూడా ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నారు. తమవెంట తెచ్చుకున్న స్టీల్, రాగి నీటి సీసాలను వాడుకుంటున్నారు. జలప్రసాదిని నీటిని పట్టుకుంటున్నారని టిటిడి అధికారుల సమాచారం. ఇప్పుడు ఇంకా సరసమైన ధరల్లో వెదురుతో తయారుచేసిన నీళ్లసీసాలు తీసుకువచ్చి భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వెదురుబొంగు నీళ్లసీసాలను ఒరిస్సాలో తయారుచేసి పలురకాల వాటిని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఇది సఫలీకృతమైతే భక్తులకు తాగునీటికి ఇబ్బందిపడే పరిస్థితి ఉండదు.



బుధవారం డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు స్వాగతం పలుకుతున్న టిటిడి అధికారులు

# భక్తిశ్రద్ధలతో పూజిస్తే గంగమ్మ ఆశీస్సులుంటాయి

## డిఆర్‌డిఓ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి

**తిరుపతి,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి చెల్లెలుగా విరాజిల్లుతున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లిని భక్తితో పూజిస్తే అమ్మవారి ఆశీస్సులందరికీ ఉంటాయని రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. గంగమ్మదేవతకు గత 700 సంవత్సరాలుగా జాతరలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలోనే తొలుత జాతర తిరుపతిలోనే మొదలైనట్లు ఆధారాలున్నాయన్నారు.

స్వామివారు కూడా తన చెల్లెలు గంగమ్మకు సారె ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇదే ఆనవాయితీ దేశంలో ప్రతి కుటుంబంలో అక్కచెల్లెలకు సారె ఇవ్వడం మొద లైందన్నారు. నేడు అమ్మవారి ఆలయ పునరు ద్ధరణ, పున:ప్రతిష్ట కార్యక్రమాలను పీఠాధిపతులు స్వరూపానందస్వామి, విజయేంద్ర సరస్వతిలు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

ఇకపై తిరుమలకు వచ్చే భక్తులు ముందుగా తిరుపతి గంగమ్మను దర్శించుకునే ఆచారం గుర్తుతెచ్చుకుని అందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. అంతకుముందు బుధవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలకమేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఒ ఎం.మునికృష్ణ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి మహాకుంబాభిషేక పూజల్లో పాల్గొన్నారు. గంగమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ట్రైకార్‌కు ఇద్దరు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్ధిక సంస్థ (ట్రైకార్) డైరెక్టర్లుగా ఇద్దరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన సుమర్ల సరస్వతి, సుర్లలోవరాజులను డైరెక్టర్లుగా నియమిస్తూ సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే జీవో ఆర్జీ సంఖ్య 121 ద్వారా ఆదేశాలు జారీ చేసారు. ట్రైకార్ డైరెక్టర్లుగా వీరు పదవి బాధ్యతలను చేపట్టిన నాటి నుండి రెండేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వులల్లో పొందుపర్చారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్ధిక సంస్థ (ట్రైకార్) ఎస్టీల సంక్షేమానికి అండగా ఉంటుంది. వారికి సహకారరంగంలోను ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన చేయూతను అందిస్తోంది. కీలకంగా గిరిజన ప్రాంతాల్లో వారిఉత్పత్తుల విక్రయం, ఇతర అంశాలకు సంబంధించి అండగా ఉంటుంది. ఈ సంస్థకు ఎస్టీ తెగలకు చెందిన వారినే డైరెక్టర్లుగా నియమిస్తోంది. తాజాగా సుమర్ల సరస్వతి, సుర్ల లోవరాజులను నియమించారు. తమ నియామకాల పట్ల వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఉపముఖ్యమంత్రి దోరకు తమ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ మోటార్‌సైకిల్ విరాళం

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలకొండపై టిటిడి విద్యుత్‌తో నడిచే వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా వాహనాలను విరాళంగా ఇచ్చే దాతలు కూడా విద్యుత్ వాహనాలను టిటిడికి అందిస్తున్నారు. బుధవారం తిరుపతి గాయత్రి ఆటోమోటివ్‌కు చెందిన రవి 1.08లక్షలు రూపాయలు విలువైన బగుస్ సి 12ఐ మాక్స్ మోటారుసైకిల్‌ను విరాళంగా అందించారు.

# రేపు పున్నమి గరుడసేవ

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పున్నమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం తిరుమలలో వెంకన్న గరుడసేవ జరగనుంది. ప్రతినెలాపౌర్ణమి వేళ ఏడుకొండలవాడు తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిస్తాడు. సర్వాలంకార భూషితుడై మలయప్ప స్వామి గరుడవాహనంపై భక్తులను కటాక్షించనున్నాడు.

# ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్‌రెడ్డి మిగిలిపోతారు

## -అచ్చెన్నాయుడు



**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** విశాఖలో 40వేల కోట్ల విలువైన భూములను దోచుకున్నారు. నాడు ఉచిత ఇసుక నేడు బకాసురుల్లా బొక్కేస్తున్నారు. రూ.10వేల కోట్లు దోచుకొని ఉత్తరాంధ్ర ద్రోహిగా సిఎం జగన్మోహనరెడ్డి మిగిలిపోతారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్‌రెడ్డి నైజం, దోచుకో పంచుకో తీసుకో అనే దోపిడికి నిలువెత్తు రూపం జగన్‌రెడ్డి అని ఘాటుగావిమర్శించారు. నాసిరకమైన మద్యాన్ని ప్రజలపై రుద్దుతూ రూ.41వేల కోట్లు మింగేశారని, గనులు దోచేస్తున్నారు. కొండలు కొల్లగొడుతున్నారని భూములు స్వాహా చేస్తున్నారని మండిపడ్డాడు. దొరికినంతా దోచుకుంటూ రాష్ట్రాన్ని గుల్లచేస్తూ ప్రతిపక్షాలపై నిందలేయడం అలవాటై పోయిందని విమర్శించాడు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారని, పోలవరం నాశం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని నీర్వీర్యం చేశారని ఆరోపించారు. సిఎం జగన్ విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పరోక్షంగా సహకరిస్తున్నాడని ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్ లేదు, భోగాపురం ఎయిర్ పోర్టు భూముల్లో 500 ఎకరాలు కొట్టేయడానికి రిజర్వ్ చేసుకున్నాడని ఆరోపించారు. రుషికొండను బోడి గుండు చేశాడు. పోర్టులను ధారాదత్తం చేస్తున్నారు. జీఓ నెం.3ద్వారా ఆదివాసీల ప్రయోజనలాకు గండి కొట్టాడని విమర్శించారు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 75వేల ఎకరాల ఆదివాసీలయు భూముల కబ్జాకు తెరలేపారన్నారు. ఈ రకంగా దోచుకోవడం ద్వారా సిఎం జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర ద్రోహిగా మారారన్నారు. పేదలకు రూ.10లు ఇచ్చి, రూ.100 కొట్టేస్తున్నాడు. రూ.6లక్షల కోట్లు అప్పుచేసి 4ఏళ్లల్లో రూ.2లక్షల కోట్లే డిబిటికి ఇచ్చారు. మిగిలిన రూ.4 లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పన్నులు, చార్జీలు, ధరలు పెంచకండా తక్కువ బడ్జెట్‌ఉన్న మూడేళ్లలో సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. జగన్‌రెడ్డి పన్నులు, చార్జీలు, భారాలు వేసి నాలుగేళ్లలో రూ.2లక్షల కోట్లు ఇచ్చాడు. అమ్మఒడి రూ.13వేలు.... నాన్న బుడ్డి రూ.72వేల కొట్టేశారని ఎద్దేశాచేశారు. డ్రైవర్లకు రూ.10వేల ఇచ్చి పోలీసులు, ఆర్టివోల జరిమానాలు, మద్యం రేట్లు, డీజిల్ రేట్లు పెంచి రూ.లక్ష కొట్టేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నిస్తున్నాడని బాబాయ్ గొడ్డలి వేటును గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని అచ్చె న్నాయడు ఆరోపించారు.

# వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

## నేడు స్వామివారి తిరుకల్యాణోత్సవం



**జగ్గయ్యపేట, మే 3, ప్రభాతవార్త :** ఉత్తర భారతదేశంలో పాంచనరసింహ క్షేత్రాల్లో విశిష్టమైన పౌరాణిక, చారిత్ర ప్రాశ్చత్యం కలిగివున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనృశింహుని దేవస్థానంలో ఈనెల 4వ తేదీ రాత్రి గం.12లకు శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరుగనుంది. దివ్యశక్తి స్వరూపునిగా, సకల రుగ్మతలను రూపుమాపే ఖడ్గధారిగా, విశ్వవైద్యునిగా భక్తుల సేవలను అందుకునే యోగానంద నృసింహుని దర్శనం పాపవినాశం అనేది అత్యంత ప్రాచీనమైన వేదాద్రి క్షేత్ర విశిష్టత. సుప్రసిద్ధి పంచనారసింహ క్షేత్రాల్లో విశిష్టమైన, అతిప్రాచీనమై, పావనకృష్ణ నదీ తీరాన యోగానంద లక్ష్మీనరసింహునిగా కొలువుదీరిన దివ్యమైన పుణ్యక్షేత్రం వేదాద్రి క్షేత్రం. విజయవాడ- హైదరాబాదు ప్రధాన రహదారిలో జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు కూడలికి 10 కిలోమీటర్ల దూరంలో వేదాద్రి గ్రామంలో పవిత్ర కృష్ణా నది ఒడ్డున ఈక్షేత్రం వుంది. పంచనారసింహ క్షేత్రంగా (జ్వాలా, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీనరసింహమూర్తులను) పూజిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా ఇతర రాష్ట్రాలు, నలుమూలల నుండి భక్తులను ఆకర్షిస్తూ ఈక్షేత్రం ప్రఖ్యాతి చెందింది.

ఈక్షేత్రానికి పౌరాణిక చారిత్రక ప్రసిద్ధికూడా వుంది. గాలి, పీడ, దడుపు, నైరాశ్యం, నిస్తేజమైన జీవనం, కఠికదారిద్రం, నిద్రలేమి, అశాంతి, అవివాహంతో పాటు సంతాన యోగం ఇంకా లభించని వారు ఈక్షేత్రానికి విచ్చేసి రాత్రిళ్లు నిద్రచేసిన వెంటనే రుగ్మతలు, బాధలు తొలగించుకుని నిర్మలమనస్కులై వెళతారనేది ఇక్కడ దైవిక శాసనం. దేవాదాయ శాఖ తరపున కార్యనిర్వహణాధికారి కె నాగరాజు పాలనా వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నిత్యం పూజాకార్యక్రమాలు ఉదయం గం.11లకు శ్రీస్వామివారి తులసీ సహస్ర నామార్చన, రాత్రి గం.7.30లకు అమ్మవారికి కుంకుమ సమస్రనామార్చన, అష్టోత్తర నామార్చన నిర్వహిస్తారు. యాత్రికులకు బసచేయుటకు దేవాలయంలో గదుల వసతి కల్పించారు.

**తిరుక్కళ్యాణ మహోత్సవానికి ముస్తాబు**

స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవాన్ని గురువారం రాత్రి వైభవంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇఓ కె నాగరాజు తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. రాత్రి అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను దేవస్థాన అర్చకులు వేదాంతం శేషాచార్యుల పర్యవేక్షణలో వాసుదేవా చార్యుల యాగ్నికంలో అర్చకస్వాములు శ్రీభూనీళా సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవా లను నిర్వహిస్తున్నట్లు ఇఓ నాగరాజు తెలిపారు. భక్తులు క్షేత్రానికి కుటుంబాలతో విచ్చేసి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

# దుర్గగుడి సూపరింటెండెంట్ ఇంటిపై ఎసిబి దాడి

## పటమట సబ్‌రిజిస్ట్రార్ ఇంటిపై కుడా!



దుర్గగుడి కార్యాలయ సూపరింటెండెంట్ ఇంటిలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారాన్ని అనుసరించి విజయవాడ దుర్గగుడి కార్యాలయ సూపరిండెంట్ వాసా నగేష్‌పైన అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. వాసా నగేష్‌పై గత కొద్ది కాలం నుంచి ఆర్థికంశాలకు సంబంధించి పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఎసిబి యాప్‌కు సైతం ఈ ఆరోపణలు వెళ్లాయి.

వీటన్నింటి పరిశీలించిన తరువాత డిజిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. వారు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో వాసా నగేష్‌కు చెందిన కుమ్మరి పాలెంలోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్ ప్లాట్ నెంబరు ఎఫ్-34 దాడులు ప్రారంభించారు. దుర్గ గుడిలోని వాసా నగేష్ కార్యాలయంలోను ఎసిబి దాడులు నిర్వహిస్తోంది. ఆయనకు, ఆయన బంధువులకు చెందిన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని బంధువుల ఇళ్లలోను ఎసిబి సోదాలు జరుగుతున్నాయి, ఈ సందర్భంలో మరొక విషయం వెలుగులోకి వచ్చింది. ఎవో నగేష్ ఈ రోజు ఎసిబి దాడులు జరుగుతాయనే సమాచారం ముందస్తుగానే తెలిసినట్లుగా నేటి నుంచి నాలుగు రోజు సెలవు పెట్టారు, ఈ అంశంపైన ఎసిబి అధికారులు వాకబు చేస్తున్నారు. ఇదే సందర్భంలో పటమట సబ్ రిజిస్ట్రార్ రాఘవరావు కార్యాలయంలోను ఎసిబి సోదాలు నిర్వహిస్తుంది. రాఘవరావుపై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగివున్నారనే ఆరోపణలున్నాయి.

ఆయన కుడా సోదాలు సమాచారం ముందే తెలిసినట్లు సెలవుపై వెళ్లడం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ అంశాన్ని ఎసిబి అధికారులు తీవ్రంగానే తీసుకుంటున్నారు. వారి సెలువు యాదృశ్చికమా? ఎవ్వరైనా తమ శాఖ నుంచి సమాచారాన్ని అందించారా ! అనే విషయంపైన ఎసిబి అధికారులు దృష్టి పెట్టారు.

# అన్నదాత గోడు ఆలకించేదెవరు?

**కాకినాడ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** బిక్కవోలు మండలంలో మామిడి, వరి, పంట రైతులు అకాల వర్షాలకు విపరీతంగా నష్టపోయారు. వరి పంటకు ఎకరాకు రూ.40వేలకు పైబడి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం వచ్చి పంట పాడు అయ్యి రైతు కంట నీరు మిగిల్చింది. భూమిని నమ్ముకొని రైతుల వద్ద కౌలుకు తీసుకుని ఆరుగాలం శ్రమించిన కౌలు రైతులు ఈ రకంగా నష్ట పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలో అర్థం కాక తలలు పట్టుకొంటున్నారు. చేలో ఉన్న పంట చేలో, కళ్ళంలో ధాన్యం కళ్ళంలో తడిసి ముద్ద అవుతుంటే ఏమీ చెయ్యలేని నిస్సహాయ పరిస్థితిలో రైతు ఉన్నాడు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా




నిబంధనలు సడలించి, ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం అన్ని రకాల పంటలను నష్ట పర్చింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న కౌలు రైతుల జీవితాలు ఇప్పుడు రైతులకు నష్టాలు ఎలా చెల్లాంచాలని ఆందోళన చెందుతున్నారు.

# రాజీవ్‌నగర్ పట్టాల బాగోతంలో సూత్రధారులెవరు?పాత్రధారులెవరు?

## ఎంఎల్‌ఏ ఆదేశించే వరకు అధికారులకు తెలియలేదా?

## విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా?



శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో ఉన్న రాజీవ్‌నగర్ దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్‌లో పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇంటి పట్టాలు, ఇంటి నిర్మాణాల్లో కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో కోట్ల రూపాయల కుంభకోణం చోటు చేసుకుంది. ఓవైపు విచారణలు మరో వైపు నివేదికలు ఇంకో వైపు విచ్చల విడిగా అమ్మకాలు సాగుతున్నాయి. ఈ విషయాలు స్థానిక శాసనసభ్యుడు అధికారుల దృష్టికి తెచ్చేవరకు అధికారులకు తెలియదా? అనేది నేడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా విచారణ నిష్పక్షపాతంగా సజావుగా పూర్తి స్థాయిలో జరుగుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలు బయట పడ్డాయంటే ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎంత వరకు సద్వినియోగం అయ్యాయో ఆ ముక్కంటీశునికే ఎరుక. రాజకీయ నాయకులు నాటి పాలకులు మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అన్నపూర్ణమ్మ మొదలుకొని నేటి ఉద్యోగి అల్లూరయ్య వరకు అలాగే నాటి రెవెన్యూ అధికారి సురేంద్రబాబు నుంచి జరీనా వరకు రాజీవ్ నగర్ భూములను అడ్డుపెట్టుకొని ఇటు రెవెన్యూ అధికారులు అటు రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీ నాయకులు లబ్ధిపొందుతున్నారన్నది జగమెరిగిన సత్యం.

**రాజీవ్‌నగర్‌లో ఏం జరుగుతుంది?**

శ్రీకాళహస్తిలోని నిరుపేదల కోసం 2006-2007లో కోట్లు వెచ్చించి సేకరించిన 295 ఎకరాల స్థలం నాటి పాలకుల మంచితనంతో కొందరు కౌన్సిలర్లకు వరంగా మారింది. కొందరు అధికారులకు కల్పతరువుగా మారింది. ఈ భూములను అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ అధికారులు కోట్లు కుమ్మరించుకుంటున్నారు. నేడు శాసనసభ్యుడు ఆదేశించారని రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అదికారులు హఠాత్తుగా రంగంలో దిగి ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అయితే శాసనసభ్యుని పేరుతో కొందరు మీడియాకు చెందిన వ్యక్తులు విచ్చలవిడిగా సాగించిన వ్యాపారంపై ఎంఎల్‌ఏ స్పందన ఏమిటనే విమర్శలు కూడా వినబడుతున్నాయి. వీటిమీద విచారణజరపరా? అని గుసగుస లాడుతున్నారు. 2007లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు హయాంలో భూసేకరణ జరిగింది. సుమారు 7వేల మందికి పట్టాలు జారి చేసారు. ఆయన ఉదాసీన వైఖరితో అప్పటి కౌన్సిలర్లు కొందరు తమ అవినీతి పంజాను విసిరారు. ఒక్కొక్కరు వందకు తక్కువ కాకుండా ప్లాట్లు తమ బంధువులు, సన్నిహితుల పేర్లతో నమోదు చేసుకొని రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని సంపాదించుకొని తరువాత ఐదేళ్ల పాటు అమ్మకాలు సాగించి కోట్లు జేబులు నింపుకున్నారు. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ ముసుగులో కొందరు దళారులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. సుమారు ఐదారేళ్లుగా అల్లూరయ్యలాంటి ఉద్యోగులు రాజీవ్ నగర్‌లో విచ్చలవిడిగా పట్టాలను రెవెన్యూ సహకారం లేకుండా సాగిస్తున్నారా? అనేది డాలర్ల ప్రశ్న. శ్రీకాళహస్తిలో 2007 నుంచి విచ్చల విడిగా రాజీవ్ నగర్ వేదికగా సాగుతుంది. నాటి పరిస్థితి ఎలా ఉన్నా నేడు జగనన్న కాలనీల పేరుతో కొందరు అధికార పార్టీ నాయకుల పేర విచ్చల విడిగా ఎలాంటి కాగితాలు లేకుండా ప్లాట్లు అమ్ముతున్నారు. మరి ఈ విషయం శాసనసభ్యునికి తెలియకుండా సాగుతాయా? అనే చర్చ చోటు చేసుకుంది. నిత్యం రాజీవ్ నగర్, జగనన్నకాలనీల్లో ఆక్రమణలు, అమ్మకాలు సాగుతుంటే ఎందుకు పట్టించుకోలేదనే విమర్శలు లేకపోలేదు. ఈ తతంగంలో రెవెన్యూ శాఖ సహకారం లేకుండా సాగుతుందా? రెవెన్యూ సహకారం లేనిదే విద్యుత్ కనెక్షన్లు ఎలా వస్తాయి? మున్సిపల్ సహకారం లేనిదే సాగుతుందా? అయితే రెవెన్యూ అధికారులకు ఉన్న పళంగా 'రాజీవ్‌నగర్ అవినీతి కంపు కొట్టిందా? అనేది చర్చనీయాంశంగా మారింది. శాసనసభ్యుడు చెబితే దాడులు చేసామని చెబుతున్న అధికారులకు వాస్తవాలు తెలియలేదా? రెవెన్యూ అధికారులు మరి ఏం విధి నిర్వహిస్తున్నట్లు? ఇప్పటికైనా పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందా? ఒక్క అల్లూరయ్యకే విచారణ పరిమితం చేస్తారా? లేక నిజమైన అక్రమణ దారుల భాగోతాన్ని అధికారులు బయట పెడతారా? లేక మాకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 3 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం ప్రస్తుత వేసవి సీజన్‌లో రైల్వే శాఖ వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-సికింద్రాబాద్-విశాఖ ప్రత్యేక రైళ్లు :**

విశాఖ పట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 28 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04 నుంచి జూన్ 29 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

**భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్ ప్రత్యేక రైళ్లు :**

భువనేశ్వర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02809 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 06నుంచి జూన్ 24వరకు ప్రతిశనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి జూన్ 25 వరకు ప్రతి ఆదివారం రాత్రి 8:15 గంటలకు తిరుపతినుంచి బయల్దేరి మరుసటిరోజు సాయంత్రం 5:25గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

మార్గ మధ్యలో ఈ రైళ్లు ఖుర్దారోడ్, బలుగాన్, బరంపురం, పలాస, శ్రీకాకుళం, విజయనగరం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

వార్త

నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, తపస్సు వల్ల జీవాత్మ, తత్వవిజ్ఞానం వల్ల బుద్ధి పరిశుభ్రమవుతాయి.

-మనువు

# కాలుష్యకాసారంలో నగరాలు!

ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్చుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలు చేస్తున్నా,ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండళ్లను ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసు కుంటున్నారు. అయినా ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయో త్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్ట ణాలలో కేంద్రీకృ తమై ఉందంటే ఇక నగరాల ప్రాధా న్యత ఎంతగా ఉందో వేరే చెప్పక్కర్లేదు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఈ కారణంగానే వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామ జనాభా తగ్గిపోతుండగా పట్టణ జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా 28.5 కోట్లు కాగా ఇప్పుడది నలభై, యాభైకోట్లకు చేరుకున్నది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు, మరి కొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేసినా పెరుగుతున్న అవసరాలను, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి. 1951లో జనాభాలెక్కల ప్రకారం మనదేశంలో కేవలం ముప్పైఆరు కోట్లు మాత్రమే. ప్రస్తుతం మన దేశజనాభా 142కోట్ల 86లక్షలకు చేరుకొని ప్రపంచంలోనే చైనాను మించి మొదటిస్థానంలోకి చేరుకొన్నది. పెరుగుతున్న జనాభాతో పాటు సమస్యలు పెరిగిపోతున్నాయి. నగరాలపై ఒత్తిడి పెరుగుతున్నది. ఒక నిర్దిష్టమైన ప్రణాళికలంటూ ఏమీ లేకుండా ఇష్టానుసారంగా కొత్తకొత్త కాలనీలు వెలుస్తున్నాయి. దాదాపు దేశంలోని అన్ని నగరాల్లోనూ ఇదే పరిస్థితి. పాలకులు ఎంత ప్రయత్నం చేసినా వలసలను నిరోధించలేకపోతున్నారు. అమెరికాలో చదరపు మీటరుకు 34మంది ఉంటే మనదేశంలో 425మందికి పైగా ఉన్నారు. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో హైదరాబాద్, చెన్నై,ఢిల్లీ, ముంబాయి,బెంగళూరు, కోల్‌కతాలలో ఒక ప్రైవేట్‌సంస్థ నిర్వహించిన సర్వేలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, గాలి, నీటి నాణ్యతలు, అటవీ విస్తీర్ణం, పచ్చదనం వాతావరణంలో మార్పులు,చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ తదితర అంశాల్లో నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడంతో తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నట్లు వెల్లడయింది. ప్రధానంగా నగరాల్లో వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని హెచ్చరించింది.చెన్నై, కోల్‌కతా, ముంబాయిలలో వాయుకాలుష్యం తీవ్రంగా ఉంటే తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం ఉంది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది.పరిశ్రమల కారణంగాఅక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయిలోకి చేరినట్లు సర్వేలో బయటపడింది.వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ము పేర్కొనడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో ఈ వాయుకాలుష్యంతో పాటు నీటికాలుష్యం కూడా చోటు చేసుకుంటున్నది. నగర శివారులో ఉన్నపరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకపోవడం దురదృష్టకరం. మరో పక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగా ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. గతంలో పాలకుల నిర్వాకం కారణంగా మూసీతో పాటు ఎన్నో చిన్ననీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారిపోయాయి.మూసీకాలుష్యం విస్తరించేకొద్దీ ముందు జల చరాలు,ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే ప్రమాదాలున్నాయి. ఇలా ఒక్క హైదరాబాదేకాదు అటు విజయవాడ, గుంటూరు, తదితర ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లుఅధికంగా ఉండడంతో శ్వాస సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక రోగాల బారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకులు ఈ వాయు, నీటి కాలుష్యం చిదిమేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాయుకాలుష్యం మనిషికే కాదు. దేశ సుసంపన్నమైన చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వ కట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోలేకపోతే జాతీయ మానవాభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి అర్థం చేసుకోవాలి.

కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.



మిల్టన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు

## ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి!

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 1.78లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామం. మన రాష్ట్రంలోకూడా సుమారు 50వేలపోస్టులు భర్తీ కావాల్సి ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించని పరిస్థితి చూస్తున్నాం. గత ప్రభుత్వంలో ఉన్న విద్యా వలంటీర్లను కూడా తొలగించారు. ఇందువలన పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. విద్యాబోధన లోపభూయిష్టంగా ఉండడంతో మధ్యలోనే విద్యను మానివేస్తున్న వారిసంఖ్యగణనీయంగా పెరుగుతోంది. సంక్షేమం పేరుతో అన్ని శాఖల్లో సంక్షోభం నెలకొంది. ఇప్పటికైనా పాలకులు ఉపాధ్యాయ ఖాళీలను సత్వరం భర్తీ చేయాలి.

-జి.భారతీయదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మంత్రిగారు దృష్టి పెట్టాలి!

రాష్ట్రంలో పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎన్నికల కోడ్ తొలగిపోగానే విడుదల చేస్తామని పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ గత ఫిబ్రవరి మాసంలో చెప్పారు. ఎన్నికలకోడ్ తొలగి రెండుమాసాలు అయినా ప్రోత్సాహకాలు విడుదలచేయలేదు. అప్పట్లో పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కోడ్ తొలగిన వెంటనే చెల్లిస్తామని మంత్రిగారు నర్మగర్భంగా చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే విశ్వసనీయత కీలకం. పాలకులు ఆ వాస్తవాన్ని విస్మరించరాదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రభుత్వ నిర్వాకం మాటేమిటి?

రాష్ట్రంలో చిట్‌ఫండ్ సంస్థలు తమ లాభాలను వివిధ రూపాల్లో తిరిగి పెట్టుబడులు పెడుతున్నాయి. అది ఏ వ్యాపారం సంస్థకైనా వారి వ్యాపారాభివృద్ధికి కీలకం. అయితే ఎటువంటి ఫిర్యాదు లేకుండానే ప్రభుత్వం ఆయా సంస్థల కార్యాలయాలపై ఎటువంటి అర్హత, అధికారం లేని సి.ఐ.డి అధికారులచేత దాడులుచేయించడం,సిబ్బందిని, ఖాతాదారులను భయభ్రాంతులకు గురి చేయడం ఆశ్చర్యంగా ఉంది. మరి ప్రభుత్వమే ఉద్యోగులకు చెందిన జిపిఎఫ్ పొదుపు మొత్తాలను ఉద్యోగులకు తెలియకుండా మళ్లించడంతో ఉద్యోగ సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇందుకు బాధ్యులు ఎవరు? ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. అధికారులు తాము చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ప్రజలను మభ్యపెడుతున్నారు

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలోఖాళీల భర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడు మాసాలకు ఒకసారి వస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడం లేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడంలేదన్నది స్పష్టమవుతున్నది.నిశితంగా పరిశీలిస్తే వైద్య, ఆరోగ్యశాఖలో పని చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత, వేతనాలు, ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆ పైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు. పాలకుల్లో కూడా ఈ సమస్య తెలిసీ, ప్రజలను మభ్యపెట్టడానికి ఖాళీల భర్తీ అని ప్రకటనలతో సరిపెడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖలో ఇది కూడా విప్లవంగా అర్థం చేసుకోవాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## చేతలు శూన్యం

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పేదరికంప్రభుత్వ తప్పిదాల గురించి చట్టసభల్లో మాట్లాడారు. సభ్యులు అడిగినా జవాబు చెప్పరు. ప్రతీనెల రేడియోలో ప్రసారమవుతున్న మన్ కీ బాత్‌లోనూ వాటి ఊసు ఎత్తరు మోడీ. ఎక్కడో ఎవరో ఏదో సాధించారని వారిని ప్రశంసిస్తుంటారు. వారి వ్యక్తిత్వం గురించి గొప్పగా చెబుతుంటారు. 99ఎపిసోడ్లను ఇలానే పూర్తి చేశారు. ఇప్పుడు మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ అంటూ నిమిష నిమిషానికి చెప్పడం, పాతవి రిపేట్ చేయడం చేస్తున్నారు. 100వ మన్ కి బాత్ ఎపిసోడ్ కోసం విపరీతంగా ప్రచారం అందిస్తున్నారు. అయితే ప్రజలకు ఉపయోగపడని ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారమయినా ఏముంది? ఇలాంటివి ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారం చేసినా ఎవరికి ఏమీ లాభం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

## దళితుల సమస్యలు పట్టించుకోండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. అందులో దళితులకు ఉన్న భూములకు సరిహద్దులు, సర్వే నంబర్లు, రైతుకు పాసుబుక్కులు, వారసత్వచట్టాలు,అసైన్మెంట్ భూముల యాజమాన్య హక్కుల గురించి నూతనచట్టాలు అమలుచేయాలి. దళితుల భూములను వారికే చెందేలా చట్టాలు చేయాలి. దళితుల కు సంబంధించిన అన్నిసమస్యలను పరిష్కరించేలా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# అవినీతి ఆరోపణలు,ప్రత్యారోపణల నిగ్గు తేలేదెలా?

**కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరిక ఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోననే భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి.**



డాక్టర్ నీలం సంపత్

ఆధునిక ప్రపంచంలో అన్ని పాలనా విధానాలలో కెల్లా అత్యంత మేలైన పాలనా విధానం నిర్ద్వందంగా ప్రజాస్వామ్యమే. ప్రజల ద్వారా, ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజలే ఎన్నికల ద్వారా తమను తామే పాలించుకునే పాలకులను ఎంపిక చేసుకునే రాజ్యాంగపరమైన వెసులుబాటు కలిగిన ఈ పాలనా వ్యవస్థలో భాగంగా కొనసాగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు పరస్పరం ఒకరిపై మరొకరు చేసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి ఆరోపణల తీరుతెన్నుల్ని పరిశీలించినప్పుడు 75 వసంతాల తర్వాత ప్రజాస్వామ్యం మళ్లీ ప్రయోగశాలలోకి నెట్టి వేయబడుతుందేమోననే భయం కలుగుతోంది. ఎన్నికల నిర్వహణ వ్యవస్థ ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ఎన్నికల్లో గెలుపు కోట్లరూపాయల ఖర్చులతో కూడినదిగా చట్టసభల్లోకి నిరుపేదలూ, మధ్యతరగతుల వారికి దారులు మూసుకుపోతున్నాయి. ఫలితంగా కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరికఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోననే భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంతోపాటు మరో పదమూడు రాష్ట్రాలు సాక్షాత్తూ ఈ దేశ ప్రధాని ఈ దేశ ప్రజల సంపదను ప్రైవేటీకరణ పేరుతో అంబానీ, అదానీ లాంటి తన స్నేహితులకు అప్పణంగా అప్పగిస్తున్నాడని ఆరోపిస్తున్నాయి. బిజెపి పాలనలోనున్న ఓ రాష్ట్రం 40శాతం కమిషన్‌లతో నడుస్తుందనే ఆరోపణలు వెలువెత్తడమే కాదు. సదరు ప్రజాప్రతినిధులలో ఒకరిద్దరిపై చర్యలు తీసుకోకతప్పలేదు. తెలంగాణ రాష్ట్రంలోని బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దళితబంధు లాంటి పథకంలో 30 శాతం కమిషన్‌లతో శాసనసభ్యులే అవినీతి వ్యవహారాన్ని నడిపిస్తున్నారని సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఆక్షేపించిన వైనాన్ని గమనించండంటూ చెప్పడాన్ని బట్టి ఆయా రాష్ట్రాలలో ప్రజాప్రతినిధులే ఆర్థిక అసమానతలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారనే సంకేతాలనిచ్చేవేనని చెప్పకతప్పదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తన ప్రత్యక్ష పర్యవేక్షణలో విధులను నిర్వర్తించే ఈ.డి, సిబిఐ, ఐ.టి లాంటి నేరపరిశోధన సంస్థలతో దాడులు చేయిస్తూ అక్రమ కేసులతో తమ ప్రభుత్వాలను భయభ్రాంతులకు గురిచేస్తూ తమ పార్టీలకు చెందిననాయకులను ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ, కోట్లరూపాయల ముడుపులతో ఉన్నత పదవులతో ప్రలోభపెడుతూ తమ ప్రభుత్వాలను కూలదోయడానికి కుట్ర చేస్తుందనే ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి.ఇకప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలలో రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్న గవర్నర్లు ప్రజాప్రభుత్వాలను అస్థిరపరుస్తున్నారనే ఆరోపణలు షరా మామూలే. ఇక నిన్నటికి నిన్న కేంద్ర హోంశాఖామాత్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనను ఉటంకిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పులివేట మొదలైందని రాష్ట్ర ప్రభుత్వం దాని వేటకు వేటు దూరంలో ఉన్నదని చేస్తున్న ప్రకటనలు ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగించేవే.మరోవైపు ప్రధానమంత్రి రాష్ట్రాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అది జరగాలంటే కేంద్రంలో,రాష్ట్రంలో ఒకేపార్టీ ప్రభుత్వం



ఉండాలని వాదిస్తుండడాన్ని బట్టి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల కేంద్ర వైఖరి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలో కొనసాగుతున్న రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం వేటాడుతుందో, కాపాడుతుందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇకపోతే డబుల్ ఇంజన్ సర్కార్ కొనసాగుతున్న రాష్ట్రాలలో బుల్‌డోజర్ సంస్కృతితోపాటు పోలీస్ రాజ్యం స్వైరవిహారం చేయడం ద్వారా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని పాలనానిపుణులతోపాటు హక్కుల ఉద్యమకారులు వాపోతున్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రతిపక్షమే లేకుండా చేస్తున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపెద్దలు వివిధ సందర్భాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేకమంది శాసనసభ్యులు తమతో టచ్‌లో ఉన్నారనే ప్రకటనలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పదుల సంఖ్యలో ప్రతిపక్ష శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని తాముచేస్తున్న అభివృద్ధి చేత ఆకర్షితులైన వారే తమ ప్రభుత్వంలో భాగస్వాములవుతున్నారని చేస్తున్న ప్రకటనలు రాజకీయాల్లో దిగజారుతున్న విలువలకు నిలువెత్తు ఉదాహరణగా చెప్పకతప్పదు. ఈ చర్యలకు అదనంగా ఈ దేశ ప్రధాని, హోంశాఖామాత్యులతో సహా కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు తెలంగాణ రాష్ట్రంతోసహా ఇంకా అనేక ప్రతిపక్ష పార్టీల పాలనలో కొనసాగుతున్న రాష్ట్రాల్లో కుటుంబాల పాలన కొనసాగుతుందనీ, ఆయా రాష్ట్రాల ప్రజలను పాలకులే వివిధ రకాల కుంభకోణాలలో నిలువునా దోపిడీ చేస్తున్నారనీ ఆరోపిస్తూ వారి కోసం జైళ్లను సిద్ధం చేస్తున్నామని ప్రకటనలు చేస్తుండడం గమనార్హం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ పత్రికలూ, ప్రసార సాధనాలతోపాటు ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా సైన్యంతో తమకు అనుకూలమైన కథనాలను వండివారుస్తూ పరస్పరం ఒకరిపై మరొకరు ఆరోపణల బురద జల్లుకునే క్రమంలో ఉపయోగిస్తున్న భాషను సభ్య సమాజం అసహ్యించుకుంటున్నా ఆయా పార్టీల అధినేతలు మాత్రం వారిని సెహభాష్ అంటూ రెచ్చ గొడుతుండడం అత్యంత దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలకోట్ల రూపాయలు అప్పులు చేస్తూ ఈ దేశాన్ని, రాష్ట్రాలను అప్పులకుప్పగా మారుస్తుండడాన్ని అధికారిక గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. అప్పులతో బడ్జెటరీ ప్రొవిజన్‌లను సమృద్ధిగా సమకూర్చినా రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ఆకలి చావులు, విద్యావైద్య సదుపాయాల కొరత, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విధ్వంసం పాలవుతున్న పర్యావరణం, మంటగలుస్తున్న మానవ సంబంధాలు పౌర హక్కుల హననం, పత్రికాస్వేచ్ఛ పాతాళానికి చేరుకోవడం,మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ లైంగికదాడులు, మత విద్వేషాలను రెచ్చగొడుతూ భారతీయ సెక్యులర్ ఆత్మపై ముప్పేటదాడి లాంటి వాస్తవిక ప్రజాసమస్యలపై పోరాడకుండా ఈ పరిస్థితులకు కారణం మీరంటే మీరేనని పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఫలితంగా సదరు ప్రజాసమస్యల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలోపడుతున్న చందంగా మారుతుండడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం న్యాయవ్యవస్థ జోక్యం అనివార్యంగా మారడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. న్యాయమూర్తుల నియామకాల్లో మా పాత్ర ఉండాల్సిందేననే కేంద్ర ప్రభుత్వ వైఖరి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోంది. వేల సంఖ్యలో కోర్టుల తీర్పులను ప్రభుత్వాలే ధిక్కరిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. దీనికి అదనంగా భాగ్యలక్ష్మి టెంపుల్‌లోనో, యాదాద్రి ఆలయంలోనో తడిబట్ట ప్రమాణాలతో న్యాయాన్యాయాల నిర్ణయం జరుగుతుందనే అధికార, విపక్ష రాజకీయ పార్టీల ఒరవడి ఈ దేశ న్యాయవ్యవస్థ అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తూ మళ్లీ సమాజాన్ని మధ్య యుగాలవైపు మళ్లిస్తోంది. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తులుగా వ్యవహరించి, ఎన్నో జాతీయ స్థాయి వివాదాలపై తీర్పులు చెప్పిన న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ ప్రాపకంతో ప్రభుత్వ ప్రాయోజిత పదవుల్లో చేరడం గతంలో వారిచ్చిన తీర్పుల్లో న్యాయాత్మకతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాత స్మృతి చిహ్నాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడం అభినందనీయమే అయితే ఈ నేపథ్యంలో ఆ మహనీయుని భావజాల వ్యాప్తి కోసం కృషి చేయకుండా అసలు ఈ రాజ్యాంగమే సరిగా లేదు దీన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగాన్ని రాసుకుందామనే పాలకుల వైఖరిని నిశితంగా పరిశీలించినప్పుడు రాజ్యాంగ నిర్మాతతోపాటు ఇతర మహనీయులు స్మృతి చిహ్నాల ఏర్పాటు ఓటు బ్యాంకును సృష్టిం చుకోవడం ద్వారా ఎన్నికలలో రాజకీయ లబ్ధిని పొందడం కోసం రాజకీయ పార్టీలు ఎంచుకున్న ఓ ఎత్తుగడగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. ●

# పోడు పట్టాలపై ప్రభుత్వం తీరు మారదా?

పి.క్రాంతి

ఫిబ్రవరి నెలాఖరులోగా పోడు భూములకు పట్టాలు ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా సాగుదారులకు ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోయినట్లేనా అన్న అనుమానం పోడుసాగుదారుల్లో కలుగుతుంది. ప్రస్తుతం ఏప్రిల్ నెలచివరి రోజుల్లో ఉండటం దీనికి కారణంకావచ్చు. ఎన్నికలముందు ఇచ్చిన అనేక హామీల మాదిరిగానే ఈ హామీ కూడా మరుగునపడుతుందేమో నన్న భయం కూడా గిరిజన రైతుల్లో వ్యక్తమవుతున్నది.ఆదివాసీ రైతుల అనుమానానికి కారణం లేకపోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేకించి ఆదివాసీలకు చేసిందికూడా ఏమీలేదు. ఇంకా గట్టిగా చెప్పాలంటే ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఇతరప్రాంతాల్లో ఖర్చు చేయబడ్డాయి. యేటా ట్రైకార్ పేరుతో ఆదివాసీలకు ఇచ్చే రుణాలు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోయింది. అనేకచోట్ల బ్యాంకర్లు ట్రైకార్ లబ్ధిదారులకు ఏదోఒక కారణంచూపి రుణాలు ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో ఎవరితో చెప్పుకోవాలో అర్థంకాక నిస్సహాయులుగా ఉండి పోయారు.ముఖ్యంగా ఐటిడిఏలు నిర్వీర్యం అయ్యాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి అనేక కారణాలతో తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల నమ్మకాన్ని కోల్పోయిందనే చెప్పాలి. పోడు వ్యవహారం మరీ ముఖ్యంగా అటవీశాఖ అధికారులకు ప్రాణ సంకటంగా మారింది. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు ఇస్తామని చెప్పడంతో ఆదివాసీల్లో ఆ భూమిపై ఆశ కలిగి పెద్ద మొత్తంలో అడవి ధ్వంసానికి గురై పోడు పెరిగింది. మరోపక్క అటవీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఆక్రమణకు గురైన అటవీ భూములు గుంజుకొని వాటిల్లో తిరిగి అడవులు పెంచాలని ఒత్తిడితీసుకువస్తుంది. అనేకచోట్ల పేదలు సాగు చేస్తున్న పోడు భూములు గుంజుకొని వాటిల్లో ప్లాంటేషన్లు ఏర్పాటు చేశారు. ఇంకో పక్క హరితహారాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు



చేస్తూ అటవీ అధికారులకు టార్గెట్లు ఇస్తుంది. దీంతో ఓవైపు పోడుసాగుదారులను పట్టాల పేరుతో ప్రోత్సహిస్తూ ఇంకో పక్క అటవీ అధికారులకు అటవీ విస్తీర్ణం పెంచాలని ఆర్డర్లు వేయడంలో ప్రభుత్వఆంతర్యం ఏమిటో అంతుపట్టడంలేదు.ప్రస్తుతం తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతుంది. వ్యవసాయం కోసం ఆదివాసీలు తమ పోడు భూములను సిద్ధం చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే అటవీశాఖ పోడువ్యవసాయాన్ని అడ్డుకుంటూనే ఉంది. వ్యవసాయ సీజన్ మొదలైందంటే ఇటు పోడు సాగుదారులు అటవీ అధికారులకు మధ్య రోజుల తరబడి ఆదివాసీ గ్రామాల్లో పెద్దయుద్ధమే జరుగుతుంది. అనేకసార్లు కొట్లాటల్లో రెండువైపుల నుంచి తీవ్ర గాయాలు కావడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు అనేక చోట్ల చేసుకున్నాయి. ఇస్తానన్న పట్టాలు ఇంతవరకూ పత్తాలేవు. పైగా ఇస్తారన్న గ్యారంటీ లేదు.ఈ క్రమంలోనే తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఇప్పుడు క్షేత్రస్థాయిలో అటవీ అధికారులు ఏం చేయాలో, ఎలా ముందుకు సాగాలో అర్థంకావట్లేదు. పోడు సాగును అడ్డుకుంటే అధికారపార్టీనుంచి తీవ్రస్థాయిలో బెదిరింపులు ఎదురవుతున్నాయి.పోడుసాగు ఆపకుంటే ఉన్నతాధికారుల నుంచి తీవ్రస్థాయిలో ఒత్తిడి ఎదురవుతుంది.ఈ యేడాది వ్యవసాయ సీజన్‌లో పోడు సాగుదారుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.కెసిఆర్ కానీ, బిఆర్ఎస్‌పార్టీ కానీ పోడుభూముల సమస్యను ఆశామాషీగా తీసుకొని మాట తప్పితే ఆదివాసీలు కెసిఆర్‌ను ఎప్పటికీనమ్మరు.తెలంగాణలోఉన్న ఆదివాసీసమాజం బిఆర్ఎస్ పార్టీకి దూరంకాక తప్పదు. రాష్ట్రంలో 12 గిరిజన అసెంబ్లీ స్థానాలపై ఆప్రభావం ప్రత్యక్షంగానో,మరికొన్ని స్థానాల్లో పరోక్షంగానో పడనుంది. ఆదివాసీలను మోసం చేసిన చరిత్రలో కెసిఆర్ నిలిచిపోతారు.ఇప్పటికే అనేక సామాజికవర్గాల్లో ఆ పార్టీ అప్రతిష్టలను మూటగట్టుకుంది.ఏపథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలుచేయలేని ప్రభుత్వంగా ముద్రపడినమాట వాస్తవం. వర్షాకాలం మొదలు కాకముందే, ఎలాంటి భయం లేకుండా హక్కు పత్రాలతో తమ పోడు భూముల్లోకి ఆనందంగా అడుగు పెట్టి వ్యవసాయం చేసుకునేలా ప్రభుత్వం మాట నిలుపుకోవాలి. ●

# ఎన్నికలవేళ వాగ్దానాల జోరు

రావుశ్రీ

గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్, వివిధ రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకునే క్రమంలో రాజకీయ పార్టీ లు, వివిధ రకాల పథకాలు, వాగ్దానాలతో ఓటర్ల ముందుకు వస్తూ ఒకరికి మించి ఒకరు సాధ్యం కాని ఆ మాటకొస్తే ఆదా యానికి మించి అప్పులు చేసే విధంగా వాగ్దానాలు ఇస్తూ అధి కారం చేపట్టడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నవరత్నాలు పేరుతో అధికారం చేపట్టిన ప్రస్తుతం ప్రభు త్వం ఆ వాగ్దానాలు అమలు కొరకు గత నాలుగేళ్లుగా ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పులు చేస్తున్నారో అందరం చూస్తూనే ఉన్నాం.సంక్షేమపథకాలు అర్హులైన పేదలకు అందించుట మంచిదే.కానీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ముఖ్యంగా చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించకుండా,పరిశ్రమలు స్థాపించకుండా, కేవలం వచ్చిన ఆదాయం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు, రుణాల ద్వారా వచ్చిన సొమ్ము అంతా ఉచితాలకు ఖర్చు చేసుకుంటూపోతే భవిష్యత్తు ఏమిటి? ఆలోచన చేయాలి.ఇటీవలకాలంలో పంజాబ్‌లో జరిగినఎన్నికల్లో కూడా ఎన్నిపథకాలు, వాగ్దానాలు ఇస్తూ ఆప్ పార్టీఅధికారంలోకి వచ్చిందో మనం అందరం చూస్తూనేఉన్నాం. ప్రస్తుతంఅధికారంలో ఉన్న వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు అన్నీ ఆయా ప్రజలకు అనేక ఉచిత పథకాల హామీల ద్వారా అధికారంలోకి వచ్చాయి. సంక్షేమ పథకాలు అమలు ద్వారా సమాజంలో అసమానతలు తొలగించేందుకు ప్రయత్నాలు చేయాలి. సంక్షేమ రాజ్యస్థాపనకు కృషి చేయాలని రాజ్యాంగం కూడా సూచిస్తుంది. కానీ ప్రజలను ప్రలోభాలకు గురి చేయకూడదు. ముఖ్యంగా ప్రజలను, యువతను తమకాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితికి ప్రభుత్వాలు కృషిచేయాలి.దానికి అనుగుణంగా విద్య, నైపుణ్యాలు అందించాలి. పరిశ్రమలు స్థాపించి ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద,మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడుతుంది. రాష్ట్ర, దేశ జిడిపి వృద్ధి చెందుతుంది. వస్తు ఉత్పత్తి, రవాణా ఎగుమతుల ద్వారా ఆదాయం సమ కూర్చుకుంటూ రాష్ట్రాలు, దేశం కూడా పురోభివృద్ధి సాధిస్తాయి. ఆ విధంగా పార్టీలు తమ ఎజెండాతో ఎన్నికలవేళ ప్రజలముందుకు రావాలి. ఇక ప్రస్తుతం



జరుగుతున్న కర్ణాటక రాష్ట్ర ఎన్నికలవేళ ఆయాపార్టీలు ఎన్నెన్నో వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తయినా,అనేక సంవత్సరాలుగా అనేక వర్గాల ప్రజలకు అనేక రాయితీలు ఇస్తున్నా నేటికీ చాలామంది పేదరికంలో ఉండటానికి కారణం ఏమిటి?ఈ వాస్తవాన్ని అందరూ ఆలోచన చేయాలి. ప్రజల అందరికీ విద్య, వైద్యం అందించకుండా, వీటి కొరకు తగిన నిధులు మంజూరు చేయకుండా ఎన్ని పథకాలు, అమలు చేసినా దేశంలోని పేదరికం నిర్మూలించడం అసాధ్యం అని పార్టీలు,ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రభుత్వాలు ఉత్పాదక రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. మేధోవలసలు అరికట్టాలి. ప్రతీ సంవత్సరం మనదేశం నుంచి అనేక లక్షలమంది దేశ పౌరసత్వం వదులుకుని, ఇతర దేశాలకు శాశ్వతంగా వెళ్లిపోవడం దేనికి సంకే తమో ఇకనైనా పాలకులు గ్రహించాలి.ధరల పెరుగుదల ముకుతాడు వేయాలి. వ్యవసాయ రంగానికి, రైతులకు ప్రభుత్వాలు భరోసా కల్పించాలి. కేవలం ఉచితాల ద్వారా వాస్తవ పరిస్థితిని మార్చలేం అని గ్రహించాలి. ఇటీవలకాలంలో ప్రతీనెలా పేద మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి ద్వారా ప్రభుత్వానికి జిఎస్టీ రూపంలో వస్తున్న లక్షల కోట్ల రూపాయలు ఏయే రంగాలకు ఖర్చు చేస్తున్నారో ప్రజలందరికీ తెలియాలి. గతనెల ఏప్రిల్ నెలలో రికార్డుస్థాయిలో 1.87లక్షల రూపాయలు జిఎస్టీ రాబడివచ్చింది అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ రాబడులతో వ్యవసాయం, పారిశ్రామికరంగాల్లో ఎక్కువగా ఖర్చు చేయుటద్వారా దేశం స్వావలంబన దిశగాఅడుగులు వేస్తోంది. అంతేకానీ అనుత్పాదకరంగాల్లో ఖర్చుచేయడం ద్వారా ఫలితాలు శూన్యం అని గ్రహించాలి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అనేక లక్షల కోట్లరూపాయల అప్పులఊబిలో కూరుకుపోయింది. అదేబాటలో వివిధ రాష్ట్రాలు ఉన్నాయి. ఎఫ్ఆర్‌బియం పరిధి దాటి అనేక వేల కోట్లరూపాయల అప్పులు చేస్తున్నాయి. కావున ఎన్నికలవేళ పార్టీలు ప్రజల వాస్తవజీవితాల్లో వెలుగులు నింపేందుకు అవసరమైన విద్య,వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి ప్రయత్నాలు చేయాలి.అదేవిధంగా ప్రజలు కూడా తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అండగానిలవాలి. తాత్కాలిక ఉపశమనం పొందే ఉచితాలకు లొంగరాదు. కుల,మత, వర్గప్రాంతీయ భాషా లింగ వంటి సంకుచిత భావాలకు లొంగకుండా తమకు తమపిల్లల భవిష్యత్తుగురించి ఆలోచించే పార్టీలకు అండగాఉండుట ద్వారానే భారత్ భవిష్యత్తులో అభివృద్ధిచెందిన దేశాల జాబితాలో చేరుతుందని గ్రహించాలి. ఎన్నికలవేళ అప్రమత్తంగా ఉండాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యా దార్శనికులు ఉపాధ్యాయులే

## --ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి

గుంటూరు కల్చరల్, మే 3, ప్రభాతవార్త : ఏ దేశ సమగ్ర అభివృద్ధిలోనైనా విద్యా ప్రధాన భూమిక పోషిస్తుందని సమాజ గతిని మార్చగలిగే చోదకశక్తి ఉపాధ్యాయులు మాత్రమేనని ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి పేర్కొన్నారు.మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ,స్టెప్,సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ సంస్థల సంయుక్తాధ్వర్యంలో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్,భాష్యం విద్యాసంస్థలు సౌజన్యంతో ఐదు రోజులపాటు నిర్వహించే "టీచర్స్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం" ప్రారంభించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న డాక్టర్ శ్రీకృష్ణమూర్తి మాట్లాడుతూ 60శాతం పైగా యువతతో ప్రపంచ పటంలో అగ్ర భారతంగా మారబోతున్న నేపథ్యంలో బోధనతోపాటు,సమయపాలన నైతిక విలువలు క్రీడలు,కళలు,జీవన నైపుణ్యాలు నేరు ్చకొని సమాజం పట్ల, దేశం పట్ల గౌరవంతో మెలిగేలా తీర్చిదిద్దవలసిన బాధ్యత




ఉపాధ్యాయులపైనే ఉందన్నారు.సాధారణ ఉపాధ్యాయుడు బోధనకే పరిమితం అవుతాడని ఉత్తమ ఉపాధ్యాయుడు పిల్లల మదిలో కలకాలం గుర్తుండేలా స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుచూపుమేరలో వస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు విజయాలకు శ్రమ నిజాయితీ కమిట్‌మెంట్ మాత్రమే కొలమానాలని వివరించారు.డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం చెప్పినట్లు దేశభక్తి సమాజం పట్ల బాధ్యతలు నేర్పగలిగితే దేశం గర్వించదగ్గ పౌరులుగా విద్యార్థులురాణిస్తారని వివరించారు.దేశ నిర్మాణ గతిని మార్చడానికి 5రోజులపాటు శిక్షణ కార్యక్రమంలో 400మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు.సభకు అధ్యక్షత వహించిన సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ అధ్యక్షులు ప్రొఫెసర్ నూతలపాటి అరవింద్ మాట్లాడుతూ జై జవాన్,జై కిసాన్,జై టీచర్,జై భారత్ నినాదాలు మదిలో నింపుకున్న ఉపాధ్యాయులు తమ విద్యార్థులను జాగృతం చేయగలిగితే దేశం కీర్తి బావుట ఎగరవేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో స్టెప్పు అధ్యక్షులు ప్రత్యూష సుబ్బారావు,మానవతా చైర్మన్ పావులూరి రమేష్,భాష్యం హనుమంతరావు,నల్లమోతు రామారావు,సాంబశివరావు,డాక్టర్ మోహన్ భాస్కర్,డాక్టర్ స్వప్న,వెంకటేశ్వరెడ్డి,ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## తిరువూరు నియోజకవర్గ పరిధిలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ఎ కొండూరు, మే 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజక వర్గ పరిధిలో వరి, మొక్కజొన్న పంటల కొనుగోలు కొరకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిది ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావును విజయవాడ క్యాంప్ కార్యాలయ ంలో బుధవారం కలసి వినతిపత్రం అందచేశారు.



# గాంధీహిల్‌ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దండి

**విజయవాడ కార్పొరేషన్,మే 3,ప్రభాతవార్త**

గాంధీహిల్‌ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి

## కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

గాంధీహిల్‌ను పర్యటించారు. గాంధీహిల్‌ను పర్యాటక ప్రదేశంగా రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నగర ప్రజలు వేసవి కాలంలో సాయంత్రం వేళలు గాంధీ హిల్‌కు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. చిన్నారుల నుండి పెద్ద వాళ్ళ వరకు ఆహ్లాదాన్నందించేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కళాక ృతులను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని, ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో ఆటపరికరాల ఏర్పాటుకు తగిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గాంధీ హిల్ కాంపౌండ్ వాల్,కొండపైకి వెళ్ళే దారిలో ఉన్న వాల్ తగిన మరమ్మత్తులు నిర్వహించడంతో పాటు మెట్ల మార్గానికి ఇరువైపులా చెట్ల కొమ్మలకు ట్రిమ్మింగ్ నిర్వహించాలన్నారు. ఇంపుగా పెరిగిన చెట్ల గుబుర్లను తొలగించి పరిసరాలన్నీ పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్



జుబిన్ శిరన్‌రాయ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణమూర్తి, ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాస్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. తీవ్ర పంట నష్టం.. రైతు కంట కన్నీరు

నిన్న మొన్నటి దాకా ఎండిపోతున్న పంటను ఎలా కాపాడుకోవాలా? అనే దిగులు.. ఇప్పుడు అకాల వర్షంతో నీట మునిగిన పంటను చూసి బతికేదెలా అని బెంబేలు.. చీడ, పీడల నుంచి గట్టెక్కాం.. చేతికందిన పంటతో హాయిగా ఉండొచ్చులే అనుకుంటూ ఊరట పొందిన రైతన్నకు ఆ సంతృప్తి కొద్ది కాలం కూడా నిలవలేదు.. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నట్టేట ముంచి రోడ్డున పడేశాయి.. తడిచిన పంటను కొనే దిక్కు లేదు.. ఆదుకునే అండ లేదు.. పొలం వెళ్తే చేజారిన పంట.. ఇంటికెళ్తే అప్పుల బాధలు.. నెత్తిన బండెడు బాధతో మిగిలాడు రైతన్న..

వివరాలు మెయిన్‌లో





## ఆగస్టు లోపు గ్రౌండ్,ఫస్ట్ ఫ్లోర్లను పూర్తి చేయాలి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మే 3,ప్రభాతవార్త**

ఆగస్ట లోపు గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్‌ల పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని



మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ స్థితిగతులను,అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు తదితరల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ యం .ప్రభాకరరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'మోక్షగుండం'ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### - కేంద్ర హోంశాఖ ఇంటిలిజెన్స్ బ్యూరో సీనియర్ ఎస్‌పి సాయిశ్రీనివాస్
### - ఘనంగా ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే3, ప్రభాతవార్త: నేటి యువ ఇంజనీర్లకు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర హోంశాఖ ఇంటిలిజెన్స్ బ్యూరో సీనియర్ ఎస్‌పి సాయిశ్రీనివాస్ అన్నారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంకు విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రపంచ నలుమూలల వర్సిటీ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని




గుర్తుచేశారు. వారిబాటలో నేటితరం విద్యార్థులు నడవాలన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నత విలువలతో అనేక రంగాలలో ముందంజలో ఉండి వర్సిటీ ఖ్యాతిని ఇనుమడింపచేయాలని సూచించారు. కష్టపడితే ప్రతీ ఒక్కరికి మంచి భవిష్యత్ ఉటుందని తెలిపారు. వర్సిటీ విద్యార్థులు 85శాతానికిపైగా ప్రాంగణ ఎంపికలలో ఉపాధి అవకాశాలు సాధించడం సంతోషించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు యువత సైబర్ క్రైమ్‌తో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న సినీ సంగీత దర్శకులు యశ్వంత్‌నాగ్ మాట్లాడుతూ విద్యార్ధులు నిత్యం ఉత్సాహంగా ఉంటూ ఉన్ని కళలలోనూ ముందుండి అనేక రంగాలలో భవిష్యత్‌ను మంచిగా రూపొందించుకోవాలని అన్నారు. మరొక ప్రత్యేక అతిధిగా పాల్గొన్న అమెరికాలోని తెహెర ట్రస్ట్




వ్యవస్థాపకులు జహరా బేగం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను గుర్తెరగాలని సూచించారు. ఏఎన్‌యు వీసి ఆచార్య రాజశేఖర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాణా దగ్గుపాటి సమర్పణలో వస్తున్న నూతన చిత్రం 'పరేషాన్' చలనచిత్ర బృందం విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీనివాసరెడ్డి, డాక్టర జి.ప్రతిభ, డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డా॥ యం.గోపీకృష్ణ, డా॥ ఆర్ఎస్.శ్రీనివాస్. డా॥ సిహెచ్.తిరుమలరావు, డా॥ టీవీఎస్ వరలక్ష్మి, డా॥పుణ్యశేఖర్, మహ్మద్ తౌసిఫ్, డా॥నాగకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య హామీలతో ఉత్తరాంధ్ర ప్రజల్ని మోసం చేస్తున్న సీఎం జగన్

### --వైకాపా పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాలు నిర్వీర్యం

గుంటూరు కలెక్టరేట్, మే 3, ప్రభాతవార్త : వైసీపీ అసమర్థ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమై రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని,భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు.హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ ఏపి క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తోట మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగురన్నరేళ్ళ కాలంలో ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యుంత ఇక్కడ బ్రతకలేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇనాళ్లు ఉత్తరాంధ్ర అభివృద్ధి పట్టని సీఎం జగన్



నేడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ శంఖుస్థాపనలో ఉత్తరాంధ్ర దశ మారుస్తామని ప్రకటించడాన్ని అక్కడి ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఎద్దేవ చేశారు.ఒకసారి శంకుస్థాపన చేసిన విమానాశ్రయానికి ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తానరి నిలదీశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణను చేయ్యోందంటూ గత 800రోజులుగా కార్మికులు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు.ఆదాని ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్‌కు జగన్ కొమ్ముకాయడం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు.వచ్చే సెప్టెంబర్ నుండి విశాఖలో తాను కాపురం ఉంటానని పేర్కొంటున్న జగన్ ఎక్కడ నివశించిన రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఘాటుగా విమర్శించారు.వైసీపీ చేపడతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం ప్రభుత్వాన్ని చీత్కరించుకుంటుందన్న సత్యాన్ని పాలకులు గ్రహించకుంటే రానున్న ఎన్నికల్లో వైకాపాను ప్రజలే గద్దె దింపుతారని హెచ్చరించారు.తొలుత విజయనగరం జిల్లాకు చెందిన ఈ.రాజీవ్,సరా స్రావు పేట కి చెందిన హనుమాన్ చౌదరి,విజయవాడకు చెందిన గుహన్ చౌదరి,శ్రీకాకుళంకు చెందిన రవి వర్మ తదితర నాయకులు తోట సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు పనులు త్వరగా పూర్తి చేయండి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మే 3,ప్రభాతవార్త** అన్ని వర్గాల ప్రజలకు ఆహ్లాదాన్నందించేలా రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్క్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్



స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కృష్ణలంక,వారధి పక్కన రాణీగారితోట రిటైనింగ్ వాల్ వద్ద ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి,పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఇళ్ళ పక్కన ఉన్న డ్రైనేజి నిర్మాణ పనులను మొదలుపెట్టాలని, రోడ్లు,బేస్మెంట్ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,ఎఇలు ఏఎస్ఎన్ ప్రసాద్,వి.చంద్రశేఖర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరీముల్లా,ఏడిహెచ్ శ్రీనివాస్,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు చీమలపాడు దర్గా అండ్ దర్బార్‌లో అతావుల్లా బాబా అర్ధ సంవతసర ఉర్సు మహోత్సవం

**ఎ కొండూరు, మే 3, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్‌లో నఖీబుల్ ఔలియా హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ అల్ బొగ్దాది బాబా వారి అర్ధ సంవత్సర ఉర్సు మహోత్సవ వేడుకలు ఈ నెల 4న ఘనంగా నిర్వహిస్తున్నట్లు పీఠాదిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బుధవారం దర్బార్ అండ్ దర్గా షరీఫ్ వద్ద జరిగిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ మానవ కళ్యాణ వేదికగా విరాజిల్లుతున్న ఈ దర్గా అండ్ దర్బార్‌లో కులమతాలకతీతంగా మహాదివ్య అన్న సమారాధన కార్యక్రమం ఈ నెల4న సాయంత్రం 7 గంటలకు ప్రారంభించనున్నట్లు బాబా వారి భక్తులందరికి ఆత్మీయ ఆహ్వానంగా భావించి ఈ ఉర్సు మహోత్సవాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఖాజా మొహియుద్దీన్ ఈ ప్రెస్‌మీట్‌లో కోరారు. ఈ ప్రెస్‌మీట్‌లో ప్రముఖ వాస్తుశిల్పి, దైవజ్ఞ ఎండి జాఫర్ సాదిక్, బొగ్దాది తాజ్ ఖాదర్ బాబు పాల్గొన్నారు.



## రూ.7.5లక్షల ప్యాకెజ్‌తో వర్సిటీ విద్యార్థులకు ఉద్యోగాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే3, ప్రభాతవార్త:** వర్సిటీలోని జువాలజీ, బోటనీ, కెమిస్ట్రీ కోర్సుల విద్యార్థులకు జాక్‌పాట్ ఉద్యోగాలు లభించాయి. ఒక్కో విద్యార్థికి రూ.7.5లక్ష వార్షిక వేతనంతో కూడిన ప్యాకేజీతో ఉద్యోగాలు వచ్చాయి. ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీస్ లిమిటెడ్ సంస్థ గత నెలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటిల్లో ఎంపికైన 15మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. వర్సిటీలో ఇటువంటి ప్యాకేజితో ఉద్యోగాలు పొందడం పట్ల ఇంటర్వ్యూలను సమన్వయం చేసిన ఓఎస్‌డి ఆచార్య కె. సునీత సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను యూనివర్సిటీ వీసి ఆచార్య పి.రాజశేఖర్, సిడిఇ డైరెక్టర్ నాగరాజు, సిడిసి డీన్ మధుబాబు, మహ్మద్ తౌసిఫ్‌లు విద్యార్థులను అభినందించారు.

## కల్పవృక్షవాహనంపై దేవదేవుడు భక్తులకు దర్శనం



**పొన్నూరురూరల్, మే 3ప్రభాతవార్త:** శ్రీ సాక్షి భావదేవుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవరోజైన బుధవారం ఉదయం స్వామివారికి విశేష అర్చనలు, హోమాలు, అభిషేకాలు జరిగాయి. రాత్రికి ప్రత్యేకంగా 'సప్తఋషిపూజ' జరిపారు. బృగు, అత్రి, కశ్యప, క్రతు, పులహ, పులహస్య, భరద్వాజులు అయిన సప్తఋషులను పూజించి వారిని స్వామివారికి జరగబోవు కళ్యాణోత్సవానికి ఆహ్వానించడం ఈ సప్తఋషి పూజలోని అంతరార్థం. తర్వాత స్వామివారిని శ్రీకృష్ణుని అలంకరణలో పొన్నవృక్ష వాహనం(కల్పవృక్షవాహనం)పై స్వర్ణపురి పురవీధుల్లో భక్తులకు దర్శనార్ధం ఊరేగించారు. సమస్త కామితార్ధములను తీర్చేది కల్పవృక్షం. భక్తుడు తన సర్వస్వము భగవంతుడేనని విశ్వసించి ఇహ,పరమైన మమకారములను వదిలేసి ఆ భగవంతుని శరణు వేడడం తద్వారా ఆయన కృపాకటాక్ష వీక్షణములను పొందడం ఈ పొన్నవృక్షవాహనం యొక్క విశిష్టత. లీలామానుష విగ్రహుడైన కృష్ణుని అలంకరణలో భావదేవుడు భక్తులకు కనువిందు చేశాడు. ఈ కార్యక్రమంలో యాజీకస్వామి ఎన్.ఎస్.కె.ఆర్.భట్టాచార్యులు(రాంబాబు), అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాథబాబు, పరాశరం కిషోర్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ నేతృత్వంలో మాజేటి జగన్నాథరావు, హరిబాబు, రత్నం తదితరులు ఏర్పాట్లు చేశారు.

## మదర్సాకు ఉచిత మంచినీటి కుళాయి



**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** పట్టణంలోని 21వ వార్డులో మదర్సా ఉంది. ఇందులో చదువుకునే విద్యార్థులు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కిలారి తక్షణమే మునిసిపల్ అధికారులతో మాట్లాడి మదర్సాకు ఉచిత మంచినీటి కుళాయి బిగించాలని ఆదేశించారు. దీంతో మునిసిపల్ సిబ్బంది ఆగమేఘాలమీద మంచినీటి కుళాయిని ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి మంచినీటి కుళాయిని మదర్సాలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినితో ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా మదర్సా విద్యార్థులు ట్యాంక్యూ ఎమ్మెల్యే సారూ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ నయాంబాషా మాట్లాడుతూ ఎమ్మెల్యే కిలారి నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఏ సమస్య రోశయ్య దృష్టికి తెచ్చినా తక్షణమే నేనున్నాంటూ స్పందిస్తూ ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారన్నారు. ఎమ్మెల్యే కిలారి అధికారంలోకి వచ్చాక చేసిన పనులను తెలియజేయాలంటే సమయం చాలదన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే అభివృద్ధి అంటే కిలారి, కిలారి అంటే అభివృద్ధి అని చెప్పారు. షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు వాసికి ప్రతిష్టాత్మక అవార్డు



**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్, ఇంటర్నేషనల్ గ్యాస్ టర్బైన్ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా ప్రపంచవ్యాప్తంగా యువశాస్త్ర వేత్తలకు ప్రదానం చేసే దిలీప్ ఆర్ బల్లాల్ అవార్డు స్వర్ణపురి పట్టణానికి చెందిన డాక్టర్ కంచర్ల రఘువీర మణికంఠాచారికి లభించింది. ప్రపంచ వ్యాప్తంగా పోటీ ఉండే ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఏటా ఒక్కరిని ఎంపిక చేస్తారు. పాత పొన్నూరుకు చెందిన అయ్యప్పస్వామి భక్తులు, గురుస్వామి కంచర్ల ధనుంజయాచారి కుమారుడు డాక్టర్ మణికంఠాచారికి దక్కింది. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ అవార్డు దక్కేందుకు తోడ్పాటు నందించిన తల్లిదండ్రులు, గురువులు, సహ శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మణికంఠను పట్టణ పుర ప్రముఖులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.

## విశాఖ ఉక్కును రక్షించుకొంటాం



**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు కార్మాగారం పరిరక్షణ కోసం గత ఎనిమిది వందల రోజుల నుంచి జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా బుధవారం ఐలాండ్ సెంటర్లో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఎఐటియుసి అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ 32మంది బలిదానంతో, 67మంది సిపిఐ, సిపిఎం పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేసిన ఫలితంగా విశాఖ ఉక్కును ఆనాడు సాధించుకొన్నామన్నారు. అలాంటి కార్మాగారాన్ని ప్రధానమంత్రి నరే ంద్రమోడి ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. మోడి ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేసిందన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని ఆంధ్రజాతి పౌరుషము ఉన్న ప్రతి ఒక్కరూ విశాఖ ఉక్కు కార్మాగారాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు, మిక్కిలి బాబూరావు, ప్రభుదాసు, సీతారామయ్య, బాబూరావు, రవిపాల్ ఆరేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పాదచారులు, ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు వివిధ ప్రాంతాలలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని రూరల్ సిఐ ప్రభాకరరావు కోరారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొప్పలపూడి అడ్డరోడ్డు వద్ద మంచినీటి చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఎండలో తిరిగేవారు ఎక్కువగా మంచినీరు తాగాలన్నారు. దాతలు ముందుకు వచ్చి అవసరమైన చోట మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్ఫలితాలను ఇస్తున్న కార్గో సర్వీసు



**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజల సౌకర్యార్థం నూతనంగా ప్రవేశపెట్టిన కార్గో సర్వీస్ సత్ఫలితాలను ఇస్తుందని, దీన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఆర్టీసి రీజనల్ మేనేజర్ జి.విజయగీత చెప్పారు. స్థానిక ఆర్టీసి డిపోను సందర్శించిన ఆమె డీపో పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. రాష్ట్రంలోని 26జిల్లాలో గుంటూరు జిల్లాలోని ఆర్టీసికి సంబంధించిన అన్ని రంగాలలో ముందంజలో ఉందన్నారు. జిల్లాలో ఉన్న గుంటూరు-1, గుటూరు-2, మంగళగిరి, తెనాలి, పొన్నూరు డిపోలు సర్వీసులను తిప్పడంలోనూ, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంలోనూ, ఆదాయాన్ని పెంచడంలోనూ, కార్గో సర్వీసును ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఇంకా అనేక విధాలుగా ముందంజలో ఉన్నాయన్నారు. పొన్నూరు డిపో గతంతో పోల్చుకొంటే మెరుగ్గా ఉందన్నారు. త్వరలో డిపో ఆవరణలో కాంక్రీటు వేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. వారం రోజుల్లో పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. దీంతో ప్రయాణీకులకు నీటిలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు వీలుగా ఉంటుందన్నారు. డిపోకు సంబంధించిన స్థలాన్ని 15సంవత్సరాల పాటు అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు. నెలకు రూ.1.32లక్షలు ఆదాయం డిపోకు రానున్నదన్నారు. పొన్నూరు నుంచి హైదరాబాదు, శ్రీశైలం, తిరుపతిలకు సర్వీసులు నడుపుతున్నామని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూరప్రయాణం చేసే సర్వీసులను ప్రజలు ఆదరిస్తే, ఇంకా కొన్ని సర్వీసులను పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ ఉన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

**బాపట్ల.మే3,ప్రభాతవార్త :**



గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అదికారులను అదేశించారు. మండల పరిదిలోని మూలపాలెం జగనన్న కాలనీలో గృహనిర్మాణాలను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలపాలెం జగనన్న కాలనీలో మొత్తం 990 గృహాలు మంజూరు అయ్యాయన్నారు. మూలపాలెం జగనన్నకాలనీలో 140 గృహాలు పూనాదుల స్థాయిలోనే ఉన్నాయన్నారు. పునాదుల స్ాయిలో నిలిచిన గృహాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. మూలపాలెం జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించం జరుగిందన్నారు. అనంతరం మూలపాలెం గ్రామంలో ఉపాధి హామీ పదకం కింద జరుగుతున్న పంటకాలువ పనులను ఆయన పరిశీలించారు. ఉపాధిహామీ పదకం కింద దిన సరి ఎంత కూలిగుట్టుతుందని కలెక్టర్ కూలీలను అడిగితెసుకున్నారు., ఉపాధి హామీ పదకం కింద పనిచేస్తున్న కూలీలకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణి కేంద్రంలో కలెక్టర్ మజ్జిగను అందజేసారు. ఈ కార్యక్రమంలో ద్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, పంచాయితీరాజ్ ఎస్ఐ శ్రీనివాస్, బాపట్ల ఆర్‌డివో రవీంద్ర, తహశీల్దార్ సంధ్యారాణి, ఎంపిడివో రాధాకృష్ణ, సచివాలయ సిబ్బ ంది. తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలి

**బాపట్ల.మే3,ప్రభాతవార్త :**



దివ్యాంగుల హక్కుల సంరక్షణకు అదికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా స్థాయి కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఆ యన మాట్లాతూ దివ్యాంగుల సంక్షేమం, హక్కుల సంరక్షణకోసం 2016లో ఏర్పాటైన చట్టాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. రాజ్యాంగంలోని 72 ఆర్టికల్ అధారంగా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. 22 మందితో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మానసిక దివా ్యంగుల సంరక్షణ పై పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు వృత్తి నైపుణ్యాల వృద్ధి కో సం అనుభంద శాఖల అధికారులు శిక్షణలు ఇవ్వాలన్నారు. ప్రతి వైద్యశాలలో దివ్యాంగులకు ప్రత్యేక ంగా బెడ్‌లు కేటాయించాలన్నారు. దివ్యాంగుల కోసం ప్రతే ్యక క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చట్టం అమలులోకి వచ్చిన విషయాన్ని దివ్యాంగులకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు అర్చన, డిఆర్‌డిఏ పిడి అర్జున్‌రావు, డిపివో రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్‌చార్జ్ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అర్జీలను గడువులోగా పరిష్కరించకపోతే చర్యలు తప్పవు



**బాపట్ల.మే3,ప్రభాతవార్త :** రెవిన్యూ అర్జీలను అధికారులు గడువులోగా పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. రెవినూ ్య అంశాలపై డివిజన్, మండల స్థాయి అధికారలతో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వీక్షణా సమావేశాన్ని నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవినూ ్య అర్జీలను గడువులోగా పరిష్కరించకపోతే అధికారులు నేరం చేసినట్లేలనన్నారు. రెవిన్యూ అంశాల పై ప్రజల నుంచి అధిక సంఖ్యలో అర్జీలు వస్తున్నాయన్నారు. రెవిన్యూ సమస్యలపై ప్రతి రోజూ మండల స్థాయి అధికారులతో విధిగా ఆర్డీవోలు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం పెడ్డింగ్‌లో ఉన్న 217 ఆర్జీలు తక్షణమే పరిష్కరించాలన్నారు. రీ సర్వేలో వచ్చిన పిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. రెవినూ ్య దస్త్రాల స్వచ్చీకరణ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. భూ సర్వే సమయంలో భూమి హక్కు దారులను పిలిపించి హద్దులు చూపాలన్నారు. హద్దురాళ్ల వేసే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం దెబ్బతినకుండా తార్పాలిన్ పట్టాలు రైతులకు అందించాలన్నారు. ఇప్పటి వరకు బాపట్లలో 8119 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కోనుగోలు చేయడం జరిగిందన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు టార్పాలిన్ పట్టాలు శరవేగంగా రైతులకు చేరవేయాలన్నారు. రైతులకు ఇబ్బ ంది కల్గకుండా రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి సంఘటనలు జరిగినా తక్షణమే కలెక్టర్ కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో కె.లక్ష్మిశివజ్యోతి, గృహనిర్మాణశాఖ పిడి ప్రసాద్, సిపివో జి.భరత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మే5 లోగా పెన్షనర్ సిఎఫ్ఎంఎస్ ఐడి నంబర్‌తో ఆధార్ నంబర్‌ను ఈకెవైసీ లింక్ చేసుకోవాలి

**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** మంగళగిరి ఉప ఖజానా కార్యాలయం ద్వారా పించన్ పొందుతున్న కుటుంబం, సేవా ఫించనుదారులు మే 5లోగా పెన్షనర్ సిఎఫ్ఎంఎస్ ఐడి నంబర్‌తో తమ ఆధార్ నంబర్‌ను ఈకెవైసీ లింక్ చేసుకోవాలని మంగళగిరి ఉపఖజానా అధికారి ఎ.శ్యాంబాబు తెలిపారు. పెన్షనర్లు అందరికీ సీఎఫ్ఎంఎస్ ఐడి నంబర్‌తో ఆధార్ నంబర్‌ను ఈకెవైసీ ద్వారా లింక్ చేయాల్సి ందిగా పలుసార్లు తెలపడం జరిగిందన్నారు. ఇంకా కొద్దిమంది ఈకెవైసీ చేయనివారు ఉన్నారని, కావున మంగళగిరి ఉప ఖజానా కార్యాలయం ద్వారా ఫించను పొందుతున్నవారు తప్పనిసరిగా మే 5వ తేదీలోగా తమ ఆధార్‌ను సిఎఫ్ఎంఎస్ ఐడికి ఈకెవైసీ చేయించుకోవాలని విజ్ఞప్తిచేశారు. మంగళగిరి ఉప ఖజానా కార్యాలయంలో కానీ హెర్బ్‌యాప్ నందుకానీ ఈకెవైసీ చేయాల్సి ందిగా కోరారు.

## చెరువులోనికి దూసుకెళ్ళిన ద్విచక్రవాహనం

### -ఏపి సచివాలయ పోస్ట్‌మెన్ దుర్మరణం

**తాడేపల్లి, మే 3, ప్రభాతవార్త :**



ఈనెలాఖరున పదవీ విరమణ చేయనున్న ఏపి సచివాలయ పోస్టుమెన్ ఒకరు ప్రమాదవశాత్తు తన ద్విచక్రవాహనంతో సహా చెరువులోనికి దూసుకెళ్ళి దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ...నగరంలోని పాత మంగళగిరికి చెందిన కేశవరావు(62)వెలగపూడిలోని ఏపి సచివాలయంలో పోస్ట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ప్రతిరోజు మాదిరి బుధవారం ఉదయం 10గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై ఏపి సచివాలయానికి బయలు దేరాడు. మార్గమధ్యలోని యర్రబాలెం చెరువు వద్ద చేరుకునే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులోనికి దూసూకుపోయాడు. అయితే ఈ ప్రమాదాన్ని అటుగా వచ్చే వాహనదారులు కూడా ఎవరూ గమనించలేదు. అదేరోజు మధ్యాహ్నం ఓ గుర్తు తెలియని శవం నీటిపై తేలియాడుతోందని స్థానికులు మంగళగిరి రూరల్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకున్న రూరల్ పోలీసులు స్థానికుల సహాయంతో నీటిపై తేలియాడుతున్న మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని మెడలో ఉన్న గుర్తింపుకార్డు ఆధారంగా ఏపి సచివాలయ పోస్ట్‌మెన్ కేశవరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. అనంతరం కేశవరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చినకాకాని ఎనా ్నరై ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నారు. కాగా మృతునికి భార్య, కుమార్డు, కుమార్తె ఉన్నారు.

## జర్నలిజంలో ప్రతిభకు పురస్కారాలు





**తాడేపల్లి, మే 3, ప్రభాతవార్త :** ఇటీవల ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారాలకు రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో మంగళగిరి నుండి ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు ఎంపిక కాగా...సోషల్ మీడియా విభాగంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో మంగళగిరికి చెందిన వ్యక్తి ఆద్వర్యంలో నడుస్తున్న తెలుగు న్యూస్ వెబ్‌సైట్‌ను ఉగాది పురస్కారం వరించిన విషయం విధితమే.. ఈనేపధ్యంలో గుంటూరులో జరిగిన కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సిబిఐ మాజీ జేడి లక్ష్మీనారాయణ, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. సామాజిక స్పృహ, భాద్యత, భద్రత విభాగంలో మంగళగిరి నగర పరిధి నవులూరు మక్కెవారిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఈపూరి రాజారత్నం, జంతు సంరక్షణ-బాల కార్మిక నిర్మూలనా విభాగంలో మంగళగిరికి చెందిన మరో సీనియర్ జర్నలిస్టు, ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్, తెలుగు న్యూస్ వెబ్‌సైట్‌లో మంగళగిరి నగర పరిధి యర్రబాలెంకు చెందిన ఏనేపల్లి శ్రీనివాసరావు(వాసు)లు ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ప్రతిభా పురస్కారాలు అందుకున్న వారికి పలువురు అభినందనలు తెలిపారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



**కొల్లిపర,మే 3 ప్రభాతవార్త:** అకాల వర్షాలకు తడిచిన పంటలను ఆఖరు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అత్తోట, తూములూరు, దావులూరు గ్రామాలలో వర్షానికి తడిచి..దెబ్బతిన్న పంటలను ఆలపాటి టీడీపీ బృందంతో కలసి పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తడిసిన మొక్కజొన్న.జొన్న, పసుపు పంటలను కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. వర్షాలకు పంటలు తడిచిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతే పట్టించుకున్న నాధుడే లేడన్నారు. వర్షానికి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించకపోతే టీడీపీ ఆద్వదర్యంలో పోరాటానికి సిద్దమని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి టీడీపీ నేతలు గుదిబండి గోవర్ధనరెడ్డి, కంచర్ల అమృతరాజు, కోటా మార్కండేయులు, ఆరిమండ వెంకటరెడ్డి. చింతల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ చోరీకి పాల్పడిన యువకులు అరెస్టు...

**కొల్లిపర,మే 3 ప్రభాతవార్త:**

మోటార్ సైకిల్స్ చోరీకి పాల్పడుతున్న యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. తెనాలి రూరల్ సిఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తెనాలికి చెందిన యువకులు ఛాయా కుమార్, రత్నబాబు, దుర్గా ప్రసాద్ చెడు వ్యసనాలకు బానిసలు కాగా సులభంగా డబ్బు సంపాదించాలని మోటారు సైకిల్ చోరీకి పాల్పడుతున్నట్లు తెలిపారు. ముగ్గురు నిందితులపై దుగ్గిరాల, కొల్లిపర, చేబ్రోలు, మంగళగిరి, తాడేపల్లి, ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్లలో ఎనిమిది కేసులు ఉన్నట్లు తెలియజేసారు. తమకు రాబడిన సమాచారం మేరకు ఈ నెల 1 వ తేదీన దావులూరు అడ్డరోడ్డు వద్ద నిందితులను అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. వీరి వద్ద నుండి 8 బైకులను స్వాదీనం చేసుకోగా వాటి విలువ రూ.10 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. జిల్లా సిసిఎస్ సహకారంతో ముద్దాయిలను పట్టుకోవటం జరిగిందన్నారు. గడసిన మూడు నెలల కాలంలో కొల్లిపర ఎస్ఐ రవీంద్రరెడ్డి, పోలీస్‌సిబ్బంది కలసి 50 బైకులు పట్టుకోవటం జరిదిందని తెలిఆపారు. ఈ సమావేశంలో ఎఎస్ఐ పోతురాజు, హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్‌కుమార్, బి.తాతారావు, కానిస్టేబుల్స్ కూర్మారావు, చంద్రకుమార్, విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను చేరుకోకపోతే చర్యలు తప్పవు

### - మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

పొన్నూరు,మే 3,ప్రభాతవార్త: మండల పరిధిలోని పలు గ్రామాల్లో జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు.



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గృహనిర్మాణశాఖాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల వారిగా ఏ మేరకు ప్రగతి సాధించారన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటి నివేశన స్థలం పొందిన ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా చైతన్యం తేవాలన్నారు. డ్వాక్రా సభ్యులైతే వారికి రుణ సదుపాయాన్ని కూడా సత్వరమే కల్పించే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు గృహనిర్మాణంపై సమీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగి ఆశించిన మేర లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎవరిస్థాయిలో వారు భాగస్వాములై అంకితభావంతో విధులను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, గృహనిర్మాణశాఖ డిఇ డిఎన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి, ఈఓపిఆర్డీ పూషడపు శివసుబ్రహ్మణ్యం, ఎపిఎం అత్తలూరి గోపి మాట్లాడారు.

## డ్రెయిన్ వాల్ పునర్నిర్మాణం చేయిస్తాం

**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** పట్టణంలోని 26వ వార్డులో నూతనంగా నిర్మాణం చేస్తున్న డ్రెయిన్ నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.ఏడుకొండలు తెలిపారు. డ్రెయిన్ వాల్ కాంక్రీట్ సరిగ్గా ఆరకపోవడం, పచ్చిగా ఉండడంతోపాటు కురిసిన భారీ వర్షానికి డ్రెయిన్ నిర్మాణం పక్కనున్న కాంపౌండ్ వాల్ పచ్చిగా వున్న డ్రెయిన్ గోడపై పడడంతో పడిపోవడం జరిగిందన్నారు. పడిపోయిన డ్రెయిన్ నిర్మాణాన్ని అదే కాంట్రాక్టర్ ద్వారా నిర్మాణం చేయిస్తున్నామన్నారు. కాంక్రీట్ యొక్క క్యూబ్‌లను కూడా ఏడు రోజులకు, 28రోజులకు కూడా పరీక్షిస్తున్నట్లు చెప్పారు. అకాల వర్షం వల్ల పచ్చిగా ఉండడం వల్లే పడిపోయిందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూను అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదన్నారు.

## గసుపరిపాలన అందించడంలో వైకాపా విఫలం

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజానీకం కోరుకొన్న విధంగా సుపరిపాలన అందించడంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో బుధవారం జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, అదేమని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. నిరసన తెలిపేవారిపై పోలీసులతో దాడులు చేయిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే ప్రజలంతా ఈ ప్రభుత్వ పాలనలో విరక్తి చెందారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఇంటింటికి తిరిగిన మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొవ్వా వెంకటకృష్ణ, గరిగంటి సాయిబాబు, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వర రావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, లక్ష్మీనారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ శంకుస్థాపన

**నరసరావుపేట టౌన్, మే 3 ప్రభాతవార్త :** పట్టణంలోని బరంపేటలో బుధవారం విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపి కృష్ణదేవరాయులు హాజరయ్యారు.



ఈ సందర్భంగా కమిటి సభ్యులకు వారు అభినందనాలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ బిసీలకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పెద్ద పీఠ వేసారని తెలిపారు. అన్నీ రంగాలలో బిసీలు అంటే సమాజానికి వెన్నుముఖ అని భావించి ప్రాధన్యత కల్పించారని తెలిపారు. మంత్రి వర్గంలో 50శాతం స్దానం కల్పించారని పేర్కొన్నారు. అదే విధంగా అన్నీ కులాల వారికి అభివృద్ధిని అందించేందుకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి 95శాతం అమలు చేసి చూపిన సిఎం దేశంలో ఎవరైన ఉన్నారంటే అది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వివరించారు. నియోజకవర్గంలో తమ విజయానికి పూర్తి స్దాయిలో బిసీలు ఉన్నారని, వారికి ఎల్లప్పుడు సహాయ సహాకారాలు అందిస్తామన్నారు. రూ.70లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న భవనానికి ప్రభుత్వం తరుపున పూర్తి చేయూతను అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, బిసీ నాయకులు అచ్చి శివకోటి, మీరావలి, ఎంపిపి మూరబోయన శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కర్మగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో

**నరసరావుపేట, మే 3 ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు కర్మగారం ప్రైవేటీకరణ చేయటాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం పట్టణ శివారులోని గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిపై సిపిఐ, సిపిఎం, ఏఐటీయుసీ, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు వి రాధాకృష్ణమూర్తి, కాసా రాంబాబు, వైదన వెంకట్, ముజఫర్ అహ్మద్, విజయకుమార్, గోపాల్, శివకుమారి, సిలార్, ఉప్పలపాటిరంగయ్య, సైదా తదితరులు నాయకత్వం వహించారు. నాయకులను పోలీస్‌లు పట్టణంలోనూ, గుంటూరు రోడ్డులోనూ అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు తమ పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు. బిజెపి ప్రభుత్వం కారుచౌకగా ప్రభుత్వ రంగ సంస్దలను బడా వ్యాపారులకు అందిస్తుందని విమర్శించారు. 32మంది బలిదానంతో సాధించుకున్నవిశాఖ ఉక్కును కేంద్రం ప్రజల నుండి దూరం చేస్తుందన్నారు. అదే విధంగా పిడియం నాయకులు నల్లపాటి రామారావు మాట్లాడుతూ ప్రజలకోసం,రాష్ట్రం కోసం జరుగుతున్న పోరాటాన్ని పోలీస్ అరెస్ట్‌లతో ఆపాలేరని తెలిపారు. తక్షణమే నాయకులను విడుదల చేయాలని రామారావుడిమాండ్ చేసారు.

## వర్షాలకు తడిచి తాలు కాయలుగా మారిన మిర్చి

**- ఇతర పంటలలో దెబ్బతిన్న నాణ్యత**



**నరసరావుపేట, మే 3 ప్రభాతవార్త :** మంచి ధర పలుకుతున్న మిర్చి ఇటీవల కురిసిన వర్షాలకు తాలు కాయలుగా మారాయి. అదేవిధంగా నిమ్మ తోటలు నరసరావుపేట మండలంలో అత్యధికంగా దెబ్బతిన్నాయి. దీంతో పాటు బొప్పాయి, అరటి, మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులకు నష్టం జరిగింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత నష్టాన్ని రైతులకు మిగిల్చాయి.కాయకూరల తోటలకు సంబంధించి దిగుబడి, నాణ్యత అంశాలలో రైతులకు నిరాశ మిగిలింది. దొండ, అకుకూరల తోటలు వర్షాలకు నేలవాలాయి. రైతులు అత్యధికంగా ఆశలు పెట్టుకున్న మిర్చి కళ్ళలో ఉండటంతో తడిచి పోయాయి. నాణ్యత పూర్తిగా దెబ్బతిన్నట్లు రైతులు చెప్పుతున్నారు. వరి పంట విషయంలో సైతం ఇదే విధంగా వర్షానికి సంబంధించి సమస్యలు ఉన్నట్లు రైతులువివరించారు. కొన్ని గ్రామాలలో ఉన్న పూల తోటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. తమను ఆదుకోవాలని, పంట నష్టం అంచనా వేసి అధికారులు తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని ఈ సందర్భంగా నష్ట పోయిన రైతులు కోరుతున్నారు.

## నరసరావుపేట అభివృద్ధిని టిడిపి చేసింది

**...డాక్టర్ అరవిందబాబు**



**నరసరావుపేట, మే 3 ప్రభాతవార్త :** నరసరావుపేట అభివృద్ధి టిడిపి హాయంలో జరిగిందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడఅరవిందబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఆయన పర్యటించి మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి అధికారపార్టీ చెప్పాలని ఆయన ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వసుపత్రి, స్మశానవాటిక అభివృద్ధి, టౌన్‌హాల్, షాదీఖానా, రైల్వే అండర్‌బ్రిడ్జి, ఫ్లైఓవర్‌లు తమ పార్టీ నిర్మించటం జరిగిందన్నారు. కాగా తమ హాయంలో నిర్మించిన వాటికి రంగులు మాత్రమే వైకాపా వారు అద్ది అభివృద్ధి జరిగిన్నట్లు చెప్పుతున్నారని తెలిపారు. ఇంటింటికి కుళాయి తమ పార్టీ ఇచ్చిందని తెలిపారు. కోటప్పకొండకు అత్యధికనిధులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు తీసుకుని వచ్చారని గుర్తు చేసారు. టిడ్కొ ఇళ్లు, జెఎన్టీయు కళాశాల ఇక్కడకు టిడిపి తెచ్చిందన్నారు. ఇప్పటికైన విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వైకాపా నాయకులకు డాక్టర్ అరవిందబాబు హితువు పలికారు. కార్యక్రమంలో ఆయన వెంటనాయకులు కొల్లిబ్రహ్మాయ్య తదితరులు ఉన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం ప్రత్యేక పూజలు



**నరసరావుపేట, మే 3 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దరెడ్డిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు ఆయన ఆలయాన్నిసందర్శించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి ఈ సందర్భంగా శంకుస్దాపన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి ఆలయనిర్మాణం వేగంగా పూర్తి చేసుకుని భక్తులకు అందుబాటులోకి రావాలని ఎమ్మెల్యే అకాంక్షించారు. అదే విధంగా ఈ ఏడాది సైతం సకాలంలో వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని ఆయన కోరుకున్నారు. అదే విధంగా సమాజంలో అన్ని వృత్తుల వారు ముఖ్యంగా గ్రామంఐక్యతతో నిలిచి అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ దృష్టిలో అదానీ ఒక్కడే పేదవాడు

**డాక్టర్ రామచంద్రారెడ్డి**

**మాచర్ల, మే 3 ప్రభాతవార్త:** బీజేపీ దృష్టిలో అదానీ ఒక్కడే పేదవాడుగా ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొత్తగా తెస్తున్న వందే భారత్ రైళ్లు పూర్తిగా కుట్రతో అదానీకి కారుచౌకగా అమ్మడానికే అని ఆరోపించారు. విమాన చార్జీల కన్నా భారత్ రైళ్ల చార్జీలు అధికంగా ఉన్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట సత్యనారాయణ, నాగరాజు, ప్రతాప్‌బాబు తదితరులు ఉన్నారు.

## రైతులను ఆదుకోవటంలో వైకాపా ప్రభుత్వం విఫలం

**: 'ప్రత్తిపాటి'ఆగ్రహం**



**నాదెండ్ల,మే3,ప్రభాతవార్త:** రైతులను ఆదుకోవడంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం నాదెండ్ల మండలంలోని ఇర్లపాడు, చిలకలూరిపేట మండలంలోని గంగన్న పాలెం గ్రామ పొలాలలో మిర్చి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి నష్టపోయిన పంట వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్ాలతో రైతాంగం పంట తీవ్రంగా నష్టపోయిందన్నారు. పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను పలకరించిన పాపాన పోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి కానీ, మం త్రులు, శాసనసభ్యులు కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు నష్టపరిహారం చెల్లిస్దామని భరోసానిస్తూ వారికి నష్టపరిహారం చెల్లిస్తునా న్నరన్నారు. కానీ ఇక్కడ మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం కనీసం పంట నష్టపరిహార అంచనాలు తయారుచేయకపోగా గడిచిన రెండు సంవత్సరాల కాలంగా పంట నష్టపోయిన రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదని అన్నారు. అకాల వర్షాలతో మిరి ్చపంట తడిచిపోయి, దిగుబడులు పడిపోయి ఎకరాకు 20 క్వింటాళ్ళు రావలసిన మిర్చి దిగుబడులు పడిపోగా, క్వింటా రూ20వేలు అమ్మాల్సిన మిర్చి రకాలు తడిచిపోవడంతో కేవలం రూ8వేలకు అమ్ముకోవలసిన పరిసి ్దతి నెలకొనిఉన్నది అన్నారు. కనీసం కోత కూలి కూడా రావటంలేదు అన్నారు. అదే విధంగా మొక్కజొన్న పంటకూడా తడిచిపోయి రూ2200 అమ్మాల్సిన మొక్కజొన్న కేవలం రూ1500కే రైతులు అమ్ముకోవలసి వస్తుందన్నారు. వారికి కనీస పెటు ్టబడులు కూడా వచ్చే పరిస్దితి లేకుండా పోయిందన్నారు. రైతుల కోసమే ఆర్‌బికే కేంద్రాలను ఎర్పాటుచేశామని, వాటి ద్వారా రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తామని ఆర్భాటపు ప్రకటనలను చేయటమే తప్ప ఒక్క క్వింటాకూడా కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇలాంటి దుస్దితిలో ఉన్న రైతన్నలను ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి వెంటనే మొక్కజొన్న రైతులకు మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో ప్రత్తిపాటితోపాటు నరసరావుపేట పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, రా ష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, ఆ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు రంగానాధుల నాగేశ్వరరావు, పి హనుమంతరావు, జి రామాంజనేయులు, పి కోటిలింగం, యం చందు, నరేంద్రబాబు, దొప్పలపూడి ప్రసాద్, అనీల్, రాజశేఖర్, సాంబయ్య, రైతులు పాల్గొ న్నారు

## 'ప్రత్తిపాటి' దంపతులను సత్కరించిన తెదేపా నేతలు



**చిలకలూరిపేట,మే3,ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు, వెంకటకుమారి వివాహ దినోత్సవ సందర్భంగా పార్టీ నాయ కులు బుధవారం ప్రత్తిపాటి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటికి శాలువాలు వేసి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ జరీనా సుల్తానా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దిబోయిన శివ, జంగా వినాయకరావు, షేక్ రసూల్, జవ్వాజి మదన్‌మోహన్, గంగా శ్రీనివాసరావు, ఎస్ఎస్ సుభాని, ఆరె మల్లిఖార్జునరావు, మది ్దరాల రవికుమార్, పిల్లికోటి, గుర్రం నాగపూర్ణచంద్రరావు, మారెళ్ల అప్పారావు, పలువురు పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.


## పోలేరమ్మ తల్లికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పూజలు



**చిలకలూరిపేట,మే3,ప్రభాతవార్త:** మండలంలోని మానుకొండవారిపాలెం గ్రామంలో వేంచేసియున్న పోలేరమ్మతల్లి దేవాలయ 15వ తిరునాళ్ల మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు రాజశేఖర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానుకొండవారిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కల్లి వెంకటరెడ్డి, కౌని ్సలర్ మానుకొండ మాధవిరెడ్డి,కల్లి శ్రీనివాసరెడ్డి, బైకా వెంకటరెడ్డి, మానుకొండ అప్పిరెడ్డి, మానుకొండ శ్రీనివాసరెడ్డి, చిర్రా వెంకటేశ్వరరెడ్డి, కల్లి వెంకటరెడి ్డలు రాజశేఖర్‌కు ఘనస్వాగతం పలికారు.

మానుకొండవారిపాలెంలో పోలేరమ్మతల్లి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలలో వైసిపి నాయకులు విడదల గోపి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైసిపి నాయకులు పఠాన్ తలహాఖాన్, తాళ్ల అంజిరెడ్డి, తొట్టెంపూడి శ్రీను, జిలాని, గ్రామ నాయకులు శివారెడ్డి, టి వీరారెడ్డి, ఎం విష్ణురెడ్డి, టి రవీందర్‌రెడ్డి, ఎం చంద్రశేఖర్‌రెడ్డి, టి వేణుగోపాలరెడ్డి, కె శ్రీనివాసరెడ్డి, కె పరమేష్‌రెడి ్డ, ఎం నాగేం ద్ర రెడ్డిలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## రాష్ట్రంలో కిడ్నీ మాఫియాను అరికట్టాలి



**చిలకలూరిపేట,మే3,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కిడ్ని మాఫియా ప్రధాన సూత్రధారులను బయటకులాగాలని జనసేన పార్టీ నాయకుడు పెంటేల బాలాజీ డిమాండ్‌చేశారు. ఈ మాఫియాలో ప్రధాన సూత్రదారుడు ఎవరైనా సరే తక్షణమే అరెస్ట్ చేసి విచారణ చేపట్టాలన్నారు. నిరుద్యోగ యువతను, నిరపేద కుటుంబాలను విశాఖ కిడ్ని మాఫియా పావులుగా వాడుకుంటుందన్నారు. వైసిపి ప్రభుత్వ నిర ్లక్ష్య ధోరణికి పేద ప్రజలు బలవుతున్నారని బాలాజీ ఆరోపించారు. నగదు ఆశచూపి శరీర అవయవాలు దోచుకునే స్దితికి వ్యవస్దను తీసుకువచ్చారంటే పరిస్దితి ఏ విధంగా ఉందో అర్దమవుతుందన్నారు. ఇంతకాలం గుట్టుచప్పుడు కాకుండా నడిపించిన కిడ్ని రాకెట్ భాదితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాలు నివాసం ఉండే ప్రాంతాలను టార్గెట్ చేసుకొని ఈ ముఠా, పెద్దా,చిన్నా, ఆడా,మగ తేడా లేకుండా ఆసలేం జరుగుతందో తెలుపుకొనే లోపే కిడ్నిలు మాయం చేసు ్తన్నట్లు తెలుస్తుందన్నారు. విద్యావంతులైన యువతకు ప్రభుత్వం సరైన ఉద్యాగాలు అందించలేదనే కారణంగా అడ్డదారులో తొక్కుతున్నారని ఆవేదన చెందారు. కిడ్ని మాఫియాను నిర్మూలించే భాద్యత వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. ఇదే విషయాన్ని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. త్వరలో జనసేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టనున్నట్లు బాలాజీ వివరించారు.

## మాజీ సర్పంచ్ ఇంట్లో చోరీ: రూ. లక్ష నగదు అపహరణ

**చిలకలూరిపేట,మే3,ప్రభాతవార్త:** మండలంలోని దండమూడి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కనపర్తి పద్మావతి గృహంలో బుధవారం దొంగలు పడి బీరువాలో ఉన్న లక్షరూపాయిల నగదు, వెండి విగ్రహాలు దోచుకువెళ్లారు. ఈ మేరకు పద్మావతి రూరల్ పోలీసులకు పిర్యాదు చేసింది. అదేవిధంగా గొట్టిపాడు గ్రామంలో నాగమల్లేశ్వరావు గృహంలో దొంగలు పడి రెండున్నర సెవర్ల చైను, చెవికమ్మలు, రూ5వేల నగదు దొంగిలించారు. అదే గ్రామంలో మరో ఇంటిలో రూ5వేలు నగదు దొంగిలించారు. గత కొద్ది నెలలుగా దండమూడి, గొట్టిపాడు గ్రామాలలో నాలుగైదు దొంగతనాలు జరిగాయి. ఇరుగ్రామాల ప్రజలు దొంగలబారినుంచి తమను కాపాడాలని పోలీసులను కోరుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఈ గ్రామాలపై పోలీస్ గస్తీ పెంచి, జరిగిన దొంగతనాలలో పోయిన సొమ్మును రికవరి చేయించవలసినదిగా బాధితులు కోరుతున్నారు.

## ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ఉదృతం చేస్తాం



**వినుకొండ,మే3,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు పరంగా కాకుండా ప్రజా ఉద్యమాలు ఉదృతం చేస్తామని సీపీఐ నాయకులు ఏ. మారుతీ వరప్రసాద్ అన్నారు. వామపక్ష, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల పిలుపు మేరకు పట్టణంలోని శివయ్య స్థూపం సెంటర్‌లో రాస్తారోకో కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడుకోవడం కోసం ఎన్ని పోరాటాలైన చేస్తామని చెప్పారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు బూదాల శ్రీను, ఉలవలపూడి రాము, యువజన సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**నూజెండ్ల,మే3,ప్రభాతవార్త:** మండలంలోని ఐనవోలు, పాత జెడ్డావారిపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను, నీడవసతి ఏర్పాట్లను మండల అభివృది ్ధ అధికారి జిలానీబాషా, ఏపీవో కట్టా నాగేశ్వరరావులు పరిశీలించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. సర్పంచ్ సుబ్బారావు జడ్డావారిపాలెంలో కూలీలకు మజ్జిగ ప్యాకేట్లు ఏర్పాటు చేయగా ఎంపిడివో చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ రాజావరపు గజాబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని సిపిఐ రాస్తారోకో



**దాచేపల్లి,మే 3, ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ డిమాండ్ చేసారు.నారాయణపురంలోని బంగ్లా సెంటర్లో జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాకటరీ ప్రైవేటీకరన నిలుపుదల చేయాలని,విశాఖ ఉక్కు ఫ్యాటరీ కోసం 12 మంది ప్రాణత్యాగం చేసి రాష్ట్రంలో ఉన్న సిపిఐ, సిపిఎం ,ఎంపీలు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి అనేక ఉద్యమాలు ద్వారా సాధించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రస్తుత కే ంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి ప్రవేటీకరణ చేయాలని చూస్తున్నాడని,దీనిని వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు అందరూ ఎంపిలు కే ంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి పై ఒత్తిడి తీసుకొచ్చి ప్రైవేటికరణ ఆపాలని అన్నారు.ఈ కార్యాక్రమంలో సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి,ఎఐటియూసి నాయకులు వేముల వెంకటరెడ్డి,బుర్రి కృష్ణారెడ్డి,పత్తిపాటి వెంకటనాగరాజు,తెలనాకుల సత్యన్నారాయణ,ఎడ్ల భాస్కర్,శ్రీరాములు,రాజశేఖర్,అన్నపురెడ్డి సత్యం,రామయ ్య,జె.శ్రీనివాసరావు,పిచ్చయ్యమాచర్ల నియోజకవర్గ కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి,కోటేశ్వరరావు,జాని,గాలీసా,శాంతి బి.సైదమ్మ బేగం తదితరులున్నారు.

## ఘనంగా తక్కెళ్ళపాడులో బాల అంకమ్మ ఆలయ ప్రతిష్ఠా మహోత్సం



**దాచేపల్లి,మే 3, ప్రభాతవార్త:** మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో బాల అంకమ్మ ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిది.బాల అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు హోమాలు కన్నుల పండువగా నిర్వహించడం జరిగిది.గ్రామంలోని అందరి సహయ సహాకారంతో అమ్మవారి దేవాలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతిష్టా హహోత్సవం వైభవంగా నిర్వహించారు.సుమారు 30వేల మందికి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మాజీ మంత్రి వర్యులు కాసు కృష్ణారెడ్డి ఆలయాన్ని సందర్శించి మా కుటుంబానికి పల్నాడు ప్రాంత వాసులకు అవినాభావ సంబంధం వుందని పల్నాడు ప్రాంత ప్రజలు మా కుటుంబ సభ్యులని అన్నారు.గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినని శ్రీనివాసరావు బాల అంకమ్మ తల్లిని దర్శించుకొన్నారు.ఆలయ కమిటి సభ్యులు యరపతినేనికి ఘన స్వాగతం పలికారు యరపతినేని అమ్మవారి పూజా కార్యాక్రమంలో పల్గోన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

**నరసరావుపేట టౌన్, మే 3 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కుర్తి గ్రామానికి చెందిన రాచగిరి అరుణని లైంగికంగా వేధించి కులదూషణకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులు, బాధితులు ఈ సందర్భంగా అధికారులను కోరారు. జరిగిన అన్యాయంపై పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన చర్యలు ఇంత వరకు తీసుకోలేదని వారు తెలిపారు. పోలీస్‌లు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స ్పందించారని తగిన న్యాయం చేయాలని పోలీస్‌శాఖ అధికారులకు తెలిపారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కె కృష్ణ, చిన్న ప్రసాద్, బ్రహ్మయ్య, రాజశేఖర్, కంబాల ఏడు కొండలు పాల్గొన్నారు.

## నరసరావుపేట నేర సమాచారం.....

**నరసరావుపేట టౌన్, మే 3 ప్రభాతవార్త :**

**దాడిలో ఆటో డ్రైవర్ మృతి ......**

మండలంలోని అల్లూరివారి పాలెం గ్రామానికి చెందిన జేమ్స్ అనే ఆటో డ్రైవర్ దాడిలో మృతి చెందారు. గ్రామస్థులు కథనంమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జేమ్స్‌కు భార్య ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. తన కుటుంబాన్ని ఆటో నడిపి పోషిస్తున్నారు. గత కొంత కాలంగా గ్రామంలోని కొందరితో విభేదాలు ఉన్నట్లు చెప్పుతున్నారు. ఈ ఘర్షణ నేపథ్యంలో ఇరు వర్గాలు పోలీస్ కేసుల వరకు వెళ్లాయి. ఒక కేసులో జేమ్స్ బెయిల్ తెచ్చుకున్నారు. ఆటోలో గ్రామానికి వస్తున్న ఆతనిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సున్నపు బట్టీల వద్ద ఆటాకాయించి దాడి చేసిన్నట్లు చెప్పుతున్నారు. ఈ దాడిలోనే గాయపడి జేమ్స్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పూర్తి వివరాలు పోలీస్ విచారణలో తేలాయాల్సి ఉంది.

**పల్టీ కొట్టిన మినీ లారీ...**

మండలంలోని రావిపాడు గ్రామం వద్ద మినీ లారీ పల్టీ కొట్టింది. స్దానికులు తెలిపిన వివరాలు ప్రకారం. గ్రామంలో పాలపాడుకు వెళ్లే రహదారలో మలుపు వద్ద ఈ సంఘటన జరిగింది. మినీలారీ రావిపాడు వైపుకు వెళ్తూ రాత్రి కాలువ మలుపు వద్ద బోల్తా పడింది. వెంటనే రహదారిపై వెళ్తున్న వాహనదారులు లారీలో చిక్కుకొన్న డ్రైవర్, క్లీనర్‌లను బైటకు లాగారు. గాయ పడిన వారిని అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు తరలించారు.

## అశోక్ న్యూరో కేర్ హాస్పిటల్ ప్రారంభం

నరసరావుపేట, మే 3 ప్రభాతవార్త : పట్టణంలోని గుంటూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ న్యూరో కేర్ హాస్పిటల్‌నుబుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ పాతూరి అశోక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలుడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మానాయుడుతో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పట్టణప్రముఖులు హాజరయా ్యరు. ఈ సందర్భంగా వారు డాక్టర్ పాతూరి అశోక్‌కు శుభకాంక్షలు తెలిపారు. న్యూరో హాస్పిటల్ మంచి అభివృద్ధి సాధించాలని, పేద వర్గాలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యేలు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మానాయుడు ప్రముఖులు అకాంక్షించారు.

స్టార్ హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'రామబాణం'.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు విలక్షణ పాత్రలో కన్పించునున్నారు. మే 5న ఈచిత్రం విడుదల సందర్భంగా జగపతిబాబుతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

# నాకు డబ్బు ప్రాధాన్యత కాదు.. పాత్ర ముఖ్యం..



**'రామబాణం' కథ ఒప్పుకోవటానికి కారణం?**
ఇపుడనీన హారర్, యాక్షన్, థ్రిల్లర్స్ ఎక్కువగా వస్తున్నాయి.. ఫ్యామిలీ డ్రామా వచ్చి చాలా కాలమైంది.. అలాగే గోపీచంద్, శ్రీవాస్, నేను కలిసి లక్ష్యం మూవీ చేశాం. ఇది మెయిన్ ఎట్రాక్షన్.. అలాగే రామబాణం లో అన్నదమ్ముల కాన్సెప్ట్ అద్భుతంగా కుదిరింది.. గతంలో చేసిన శివరామరాజు కూడ అన్నదమ్ముల కథే. ఈసినిమా చూసి విడిపోయిన కొన్ని కుటుంబాలు కలిశాయి.. రామబాణం కూడ చాలా మంచి ఉద్దేశ్యంతో చేసిన సినిమా.. సింగిల్ సెన్సార్ కట్ లేకుండా హాయిగా ఓ మంచిసినిమా చూశామనే అనుభూతిని కల్గిస్తుంది రామబాణం.

**జగపతిబాబు పాత్ర బావుండాలని హీరోలు కూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కదా.. ఆ కోణంలో చూసుకుంటే రామబాణంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఇప్పటి వరకు దాదాపు 70కి పైగా క్యారెక్టర్ రోల్స్‌చేశాను.. అయితే ఇందులో చెప్పుకోవటానికి ఏడెనిమిది సినిమాలే ఉన్నాయి.. కొన్ని సరిగ్గా వాడుకోలేదని చెప్పాలి.. రామబాణంలోగోపీచంద్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. అన్నదమ్ముల కథ కావాలి.. ఇద్దరి పాత్రలు పండితేనే సినిమా ఆడుతుందని గోపీచంద్ కచ్చితంగా ఉన్నారు. అది క్లైమాక్స్‌లో తెలుస్తుంది.. ఈ విషయంలో గోపీచంద్‌ను మెచ్చుకోవాలి.. సెంటిమెంట్ తగ్గిపోయిన రోజుల్లో ఇలాంటి కథలు రావటం చాలా అవసరమని నా భావన.

**నెగిటివ్ రోల్స్ బలంగా చేస్తున్న సమయంలో మళ్లీ పాజిటివ్ రోల్స్ వైపు రావటానికి కారణం?**
నేను యాక్టర్‌ని.. అందులోనూ డైరెక్టర్ యాక్టర్‌ని, డైరెక్టర్‌కి ఏం కావాలో వాళ్ల కళ్లతో చూస్తే అర్థమవుతుంది. ఆ ఫీల్ వచ్చినపుడు పెర్ఫామెన్స్ కూడ బాగుంటుంది.. ఇపుడు మంచి డైరెక్టర్లు ఉన్నారు. కొన్నిటికి కాంబినేషన్ కుదురుతుంది..

**అన్నీ న్యూక్లియర్ ఫ్యామిలీలు అయిపోతున్నాయి? ఫ్యామిలీ కథలు జనాలు చూడటం లేదనే అభిప్రాయం కూడ ఉంది.. ఇలాంటి సమయంలో రామబాణం రావటం ఎలా అన్పిస్తోంది?**
రామబాణం గొప్పదనం అదే.. ఇపుడు సెంటిమెంట్ తగ్గిపోయింది. నెగిటివిటీ పెరిగిపోయింది.. సినిమా ఎంత క్రూరంగా ఉంటే అంత బాగుంటుంది.. ఆందుకే నేను సక్సెస్ అయ్యాను (నవ్వుతూ).. అయితే అంత నెగిటివిటీలో కూడ పాజిటివిటీ ఉందని చెప్పటానికి వస్తుంది రామబాణం.

**ఖుష్బూగారితో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**
ఖుష్బూకి నాకు స్నేహం చిన్నప్పటి నుంచి ఉంది.. కానీ ఎపుడూ సినిమా చేయటం కుదరలేదు.. తనుమంచి కంఫర్టబుల్ ఆర్టిస్టు.. తనతో కచ్చితంగా మళ్లీ మళ్లీ వర్క్‌చేస్తా..

**ఇపుడు ఏదైనా పాత్ర నచ్చకపోతే నో చెప్పగలుగుతున్నారా?**
కాంబినేషనన ఉంటే చాలు.. సెట్ ప్రాపర్టీగా కావాలనుకునే పాత్రలు చేయటం లేదు. ఒక రిచ్‌నెస్ కావాలి.. జగపతిబాబు ఉన్నాడు. పెట్టేయండనే సినిమాలకు నేను రాను.. గతంలో అలాంటివి తప్పక చేశాను.. కానీఇపుడు అలాంటి వాటికి నో చెబుతున్నా.

**బాలీవుడ్ వలన మైలేజ్ వస్తుందా?**
వందశాతం వస్తుంది.. అందులో సల్మాన్‌ఖాన్‌తో చేసిన సినిమాతో డౌట్ లేకుండా వచ్చింది.. ఇపుడు బాలీవుడ్ నుంచి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

**మీ సెకండ్ ఇన్నింగ్స్‌లో మార్కెట్, స్టార్‌డమ్ పెరిగాయి కదా.. ఎలా అన్పిస్తోంది?**
నా జీవితమే పెరిగింది. (నవ్వుతూ).. ఈ ఫేజ్ అన్ని రకాలుగా బావుంది.. హీరో అనేది పెద్ద బాధ్యత.. ఇపుడా ఒత్తిడి లేకపోవటంతో దర్శకుడు కోరుకునే పెర్ఫామెన్స్ డెలివరీ చేయటం ఇంకా సులువవుతుంది..

**సెకండ్ ఇన్నింగ్స్‌లో మీకు బాగా నచ్చిన పాత్ర?**
లెజెండ్‌లో చేసిన పాత్ర.. అది అన్‌బిలీవిబుల్ క్యారెక్టర్. తర్వాత అరవింద సమేత.. రంగస్థలం కూడ తృప్తినిచ్చాయి.

**రామబాణంలో ఆర్గానిక్ ఫుడ్ అనే పాయింట్ ఉంది.. మీరు ఆర్గానిక్ ఫుడ్ ఇష్టపతారు దాని గురించి?**
ఆర్గానిక్ ఫుడ్ అనేది లేదు.. మనం తినే రైస్‌లో కూడ లేదు.. చద్దన్నం యుఎస్‌లో కూడ హెల్తీఫుడ్.. ఆ సెన్స్ వస్తుంది.. కానీ ఎవరూ సరిగా ఫాలో కావటం లేదు.. నాకు చద్దన్నం, పప్పుచారు అన్నం చాలా ఇష్టం.. ఇప్పటికీ అదే తింటాను.

**సముద్రం అనే వెబ్‌సిరీస్ అనుకున్నారు కదా.. ఏమైంది?**
మెటీరియల్ షూట్ చేశాం. కానీ మేం అనుకున్నట్టు రాలేదు.. దీంతో నా లైబ్రరీలోనే ఉంచేశాను.. అలాంటి కంటెంట్ తీసే సెన్సిబులిటీ ఉన్న దర్శకుడు దొరికినపుడు దాని గురించి ఆలోచిస్తాను.

**చిన్న సినిమాలు, యువదర్శకులు మిమ్మల్ని అప్రోచ్ అవ్వాలంటే వారి కోణం ఎలా ఉంది?**
చిన్న సినిమా అనేది ఉండదు. సినిమా హిట్ అయితే పెద్ద సినిమా అవుతుంది.. కలర్‌ఫొటో, కేరాఫ్ కంచరపాలెం, బలగం సినిమాలు చూశాను.. నాకు చాలా నచ్చాయి.. అందులో నేను నేను అనే బాధ కూడ ఉంది.. అయితే నేను చిన్న సినిమాలు చేయను, వారికి అందనని ఫిక్స్ అయిపోయారు. రెండూ తప్పే... నాకు డబ్బు ప్రాధాన్యత కాదు.. పాత్ర సినిమా ముఖ్యం.. నాకు రెమ్యూనరేషన్ కంటే ప్యాషన్ ముఖ్యం.

**చాలా పాత్రలు చేశారు కదా.. ఇంకా చేయాలనుకునే పాత్ర ఉందా?**
నాకు గాడ్‌ఫాదర్ లాంటి పాత్ర చేయాలని ఉంది.. అలాగే 'గాయం'కు మరోస్థాయిలో ఉండే పాత్ర చేయాలని ఉంది.

# 'భువన విజయమ్' రిలీజ్ డేట్

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యలమంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్, వి ఎస్కే నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇప్పటికే టీజర్, థీమ్‌సాంగ్ బర్త్ ఆఫ్ భువన విజయమ్. సినిమాపై ఆసక్తిని పెంచాయి... తాజాగా మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. శ్రీమతి లక్ష్మి సమర్పిస్తున్నారు.శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు..



# పదేళ్ల కష్టం 'బలగం'తో ఫలించింది: సంజయ్ కృష్ణ



పదేళ్ల కష్టం బలగం సినిమాతో ఫలించిందని యాక్టర్ సంజయ్ కృష్ణ అన్నారు. ఆయన ఇండస్ట్రీ లోకి ఎలా వచ్చారో ఆయన మాటల్లోనే.. మే 5న ఆయన పుట్టిన రోజు సందర్భంగా సంజయ్ కృష్ణ చిట్‌చాట్... బలగంలో నటించి సక్సెస్ సాధించాను.. ఇంటర్ వరకు నా ఎడ్యుకేషన్ అంతా విజయవాడలోనే జరిగింది.. తర్వాత హైదరాబాద్‌లోని అరోరా డిగ్రీ కళాశాలలో చదివాను.. తర్వాత అమెరికాలో ఎంబిఎ పూర్తి చేశాను.. ఇండియాకు వచ్చి ఎల్ఎల్‌బి చేశాను.. ఇక్కడకు వచ్చాక సినిమాల్లో ట్రై చేశా.. ఆడిషన్స్‌కువెళ్లి అక్కడ రూ.50, 000 పోగొట్టుకున్నాను.. తర్వాత 2013లో రిలీజ్ అయిన కాలిచరణ్ మూవీలో అవకాశం వచ్చింది. తర్వాత సాగర్‌కి చంద్ర పరచయం అవ్వటంతో అప్పట్లో ఒకడుండేవాడు అనే సినిమాలో మంచి క్యారెక్టర్ దొరికింది.. అది నాకు ప్లస్ అయ్యింది. తర్వాత కాటమరాయుడు లో చేశాను.. అలా 32 సినిమాల్లో నటించాను. ఆచార్య, గని, అఖండ, బీమ్లానాయక్ చిత్రాల్లో నేనున్నాను.. దీంతో ఇక సెట్ అయ్యింది. బ్రేక్ వచ్చేసింది అనుకున్నా.. కానీ మళ్లీ ఇంట్రడక్షన్ చేసుకోవాల్సి వచ్చేది.. ఆశలు వదులుకుని ఆల్‌రెడీ చదువుతున్నాను.. కాబట్టి ఏడాది నుంచి అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో బలగం రావటం జరిగింది.. అది పెద్ద హిట్ కావటంతో యాజ్ ఎ యాక్టర్ నాకది సక్సెస్.. ఇన్నేళ్ల కష్టం ఇపుడిలా సక్సెస్ వచ్చింది.





# విజయ్ దేవరకొండ కొత్తచిత్రం ప్రారంభం



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందించ నున్న సంగతితెలిసిందే. విజయ్ దేవరకొండ కెరీర్‌లో 12వ చిత్రంగా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్.నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత ఎస్.రాధాకృష్ణ (చినబాబు) తన చేతులమీదుగా స్క్రిప్టును యూనిట్‌కు అందజేశారు.. తొలి సన్నివేశానికి ప్రగతి ప్రింటర్స్ ఎండి పరుచూరి మహేంద్ర కెమెరా స్విచ్చాన్ చేయగా, హానరరీ కౌన్సిల్ జనరల్ ఆఫ్ సౌత్ కొరియా చుక్కపల్లి సురేష్ క్లాప్ ఇచ్చారు. అభిమానులు, ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందిస్తామని యూనిట్ నమ్మ కంగా చెబుతోంది.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్.అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

# ఆ లోటుని 'రామబాణం' భర్తీ చేస్తుంది: దర్శకుడు శ్రీవాస్

లక్ష్యం,లౌక్యం వంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత... గోపీచంద్ సరసన డింపుల్ హాయతి నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా దర్శకుడు శ్రీవాస్ మీడియాతో మాట్లాడారు.



**'రామబాణం' ట్రైలర్ చూస్తుంటే మీ స్టయిల్‌లో మాస్ స్టైలిష్ యాక్షన్ కన్పిస్తోంది.. ఇప్పటి ప్రేక్షకుల ట్రెండ్‌కు తగ్గ అంశాలు ఇందులో ఎలా ఉండబోతున్నాయి?**
గోపీచంద్‌గారు నేను కలిసి మళ్లీ సిఇమా చేయాలని అనుకున్నపుడు ఒక మంచి యాక్షన్ సినిమా చేయాలని అనుకున్నాను.. అయితే లక్ష్యం, లౌక్యం ఫ్యామిలీఆడియెన్స్‌తో పాటు మాస్ క్లాస్ అందరూ లైక్ చేసిన కథలు, మళ్లీ కలిసి చేస్తున్నపుడు మన నుంచి ప్రేక్షకులు అలాంటి సినిమా కోరుకుంటారు.. అని గోపీచంద్‌గారు నేను భావించాం... ఆయనకి ఉండే యాక్షన్, ఎమోషన్స్ అన్నీ చక్కగా కుదిరేలా అదే సమయంలో మంచి ఉద్దేశ్యం ఉన్న కథ చేయాలని అనుకున్నాం.. అన్నదమ్ముల అనుబంధం మీద ఓ కొత్త పాయింట్ దొరికతే దాన్ని అన్ని ఎమోషన్స్ ఎలిమెంట్స్ ఉన్న కథ చేయటం జరిగింది.

**ఈసినిమాకు మొదట లక్ష్యం 2 అనే టైటిళ్నఉ అనుకున్నారట.. బాలకృష్ణగారు రామబాణం టైటిల్‌ను సూచించారని విన్నాం?**
గోపీచంద్, జగపతిబాబు గారు మళ్లీ కలిసి చేస్తున్నారు కాబట్టి కొన్ని రోజులు లక్ష్యం2 అని వర్కింగ్ టైటిల్ అనుకున్నాం. అయితే ఈసినిమా వచ్చి చాలా ఏళ్లు గడిచింది. మళ్లీ ఆ కథకు సీక్వెల్ అనుకునే ఛాన్స్ ఉంది కాబట్ట ప్రత్యామ్నాయం చూశాం..

**ఆర్గానిక్ ఫుడ్ అనేది చాలా పెద్ద సబ్జెక్టు కదా.. దాని మూలాల్లోకి వెళ్లారా?**
ఆర్గానిక్ ఫుడన పాయింట్‌ను కథకు ఎంత అవసరమో అంత వాడాం.. ఏ కథ చేయాలన్నా కాన్‌ఫ్లిక్ట్ కావాలి.. కాన్‌ఫ్లిక్ట్ గురించి ఆలోచించినపుడు కరోనా తర్వాత జనాల్లో ఫుడ్‌పై అవగాహన పెరిగింది.. దాని రిలేట్‌గా పెడితే ఇంకా కనెక్టింగ్‌గా ఉంటుందని అన్పించింది.. ఆర్గానిక్ ఫుడ్ పెద్ద సబ్జెక్టు.. ఈసినిమా కథకు ఎంత కావాలో అంతవరకు చెప్పాం.

**ప్రేక్షకుల అభిరుచి మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్న సమయంలో రామబాణం లాంటి కథలు చేయటం రిస్కఅన్పించలేదా?**
హారర్, డార్క్, రగ్గడ్ మూవీస్ విడుదలై విజయం సాధిస్తే.. అందరూ అవే సినిమాలు చూస్తారని అనుకుంటాం కానీ, నాకున్న అనుభవం అవగాహన ప్రకారం.. కటుంబం అంతా కలిసి వెళ్లి చూడటానికి ఒక మంచి సినిమా కావాలి.. అందరూ కూర్చుని హ్యాపీగా చూసే సినిమా అవసరం.. ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సిఇమా రావటం లేదనే వెలితి ఎపుడూ ఉంటుంది. ఆ వెలితిని రామబాణం భర్తీచేస్తుంది.

**మీరు ఎక్కువ ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న చిత్రాలు చేస్తారు కదా.. ఇది మీ సేఫ్ జోన్ అని భావిస్తారా?**
ఫ్యామిలీ ఎమోషన్స్ తీయటం అంత తేలిక కాదండి.. అది సేఫ్‌జోన్ జోనర్ కూడా కాదు.. హారర్, థ్రిల్లర్స్ యాక్షన్, కొరియన్, ఇంగ్లీషు చిత్రాలు చూసి ప్రేరణ పొందే అవకాశం ఉంది. కానీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ అలా కాదు. కథ పాత్రలు మన జీవితం నుంచి రావాలి.. మనం నిత్యం చూసే పాత్రలోనే కొత్తదనం చూపించటం అంత తేలిక కాదు. నేను ఇలాంటి తరహాసినిమాలు చేయటానికి నేను వచ్చిన నేపథ్యం కారణం కావచ్చు. అలాగే ఇలాంటి చిత్రాల్లో నాకు ప్రేక్షకుల నుంచి ఆదరణ లభించింది.. అయితే దర్శకుడిగా అన్ని రకాల చిత్రాలు చేయటానికి సిద్ధం

**సొంత కథ, బయటి కథ ..ఈ రెండింటిలో ఏది చేయటానికి ఇష్టపడతారు?**
నేను రెండూ చేయగలను... దాసరి గారిలా సొంతగా కథ రాసుకుని డైరెక్టు చేయగలను. అలాగే రాఘవేంద్రరావుగారిలా ఎవరైనా మంచి పాయింట్ చెబితే దాన్ని స్క్రిప్టుగా మలచుకోగలను.. అయితే రెడీమేడ్‌గా ఉన్న మంచి కథలను ఎంచుకుని దర్శకత్వంవైపు ఎక్కువ దృష్టి పెట్టాలనేది నా వ్యక్తిగత అభిప్రాయం.

**పాన్‌ఇండియా సినిమాలు చేసే ఆలోచన ఉందా?**
మనం చేసేసినిమా పాన్‌ఇండియా వెళ్లాలి కానీ,, పాన్‌ఇండియా సినిమా అనుకుఇ చేస్తే కుదరదని నా అభిప్రాయం.

**గోపీచంద్‌తో రెండు సినిమాలుచేశారు కదా.. ఆ అనుబంధం రామాబాణంలో ఎంత హెల్ప్ అయ్యింది?**
గోపీచంద్‌గారి బాడీ లాంగ్వేజ్‌పై ముందే ఒక అవగాహన ఉంది.. ఆయనకి ఎలాంటి సీన్స్ నప్పుతాయనేది స్క్రిప్ట్‌లెవల్‌లోనే ఫిల్టర్ అయిపోతాయి.. తర్వాత వర్క్ చేయటం చాలా తేలికగా ఉంటుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతల గురించి?**
రామబాణం లాంటి సినిమాలు గ్రాండ్ స్కిల్ చేయాలని అనుకున్నపుడు కథను అర్థం చేసుకుని అన్నీ సమకూర్చే నిర్మాతలు కావాలి.. రామబాణం సినిమా ఇంత గ్రాండ్‌గా రావటానికి కారణం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌గారు.. వివేక్‌గారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. రామబాణం చూస్తున్నపుడు ప్రేక్షకులకు ఫుల్‌మీల్స్‌లా ఉంటుంది.. ఈ సమ్మర్‌కి ప్రేక్షకులకు మంచి అనుభూతి ఇస్తుంది.

# 60 సినిమాలు అద్భుతమైన ప్రయాణం..



'నాంది'తో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్.. దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో రాబోతున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్‌పెద్ది నిర్మించారు. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో 'అల్లరి' నరేష్ మీడియాతో మాట్లాడారు.

**'ఉగ్రం'పై చాలా నమ్మకంగా కన్పిస్తున్నారు?**
అవునండీ... చాలా నమ్మకంగా ఉన్నాను.. ఉగ్రం సిఇమా చూసిన తర్వాత ప్రతి క్రాఫ్ట్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు.. శ్రీచరణ్ దాదాపు రెండున్నర నెలలు కష్టపడి చాలా కొత్త సౌండ్ చేశాడు.. అలాగే బ్రహ్మకడలి సిద్ ఎడిటర్ ప్రసాద్, అబ్బూరి రవిగారు ఇలా అందరం కలిసి టీం వర్క్‌చేశాం.. నాంది తర్వాత టీం అందరిపై అంచనాలు పెరిగాయి.. ఆ అంచనాలు అందుకోవటం కోసం పదింతలు కసిగా పనిచేశాం..

**'నాంది', మారేడుమిల్లి, ఉగ్రం మూడు సిరియస్ కథలే చేశారు కదా.. అదే జోనర్‌లో వెళ్లాలని అనుకుంటున్నారా?**
నాందికి ముందు రచయితలు నన్ను దృష్టిలోపెట్టుకుని ఒక తరహా కతలు రాసేవారు. మహర్షి తర్వాత ఇలాంటి సినిమాలు కూడ చేయగలను అని కొత్త కథలు రాయటం మొదలుపెట్టారు.. ఉగ్రం తర్వాత మరిన్ని కొత్త కథలు రాస్తారనే నమ్మకం ఉంది..

**కామెడీ పాత్రలు సునాయాసంగా చేశారు కదా..యాక్షన్ రోల్ చేయటం సవాల్‌గా అన్పించిందా?**
కామెడీ చేయటం చాలా కష్టం.. కామెడీ చేసేవారు ఏదైనా చేయగలుగుతారు.. రంగమార్తాండలో బ్రహ్మానందంగారు, విడుదలలో సూరి అని అందరూ వెల్‌కమ్ చేశారు. ఇపుడు ట్రెండ్ మారుతోంది.. ఉగ్రం విషయానికొస్తే దర్శకుడు విజయ్ నా ప్లస్సుల కంటే మైనస్సులు ముందుగా చెప్పేశాడు.. పోలీసు పాత్రకు నా ఎత్తు పొడుగు ఓకే. అయితే నా కంటే ఎత్తు తక్కువ ఉన్న వాళ్లతో చేసినపుడు నేను ఒంగి మాట్లాడతానని, వరుసగా కామెడీ సినిమాలు చేయటం వలన వీటన్నిటినీ అధిగమించాలని ముందే వివరంగా చెప్పాడు.. చాలా జాగ్రత్తలు తీసుకుని కంట్రోల్ చేసి ఉగ్రం చేశాను.. క్రిష్‌గారి నమ్మకంతో గమ్యం వచ్చింది. సముద్రఖని గారి నమ్మకంతో శంభో శివ శంభో వచ్చింది. ఇపుడు విజయ్ నమ్మకంతో నాంది, ఉగ్రం వచ్చాయి. దర్శకుడు నమ్మితే రిజల్ట్ వేరేలా ఉంటుంది.. ఇంత ఇంటెన్స్ రోల్ చేస్తానని కలలో కూడ అనుకోలేదు. ఈ క్రెడిట్ అంతా విజయ్‌కి వెళుతుంది.

> **నాన్నగారి పేరు కాపాడుకుంటే చాలు.. పరిశ్రమలో వివాదాల జోలికి వెళ్లొద్దు.. ఎవరి గురించి చెడుగా మాట్లాడొద్దని ఆయన చెప్పారు.. నాన్నగారు చెప్పినట్టు నా పని తప్ప నాకు మరో ఆలోచన లేదు.**

**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**
ఇందులోమూడు వేరియేషన్స్ ఉండే పాత్రలో కన్పిస్తాను. ఐదేళ్ల టైం లిమిట్‌లో జరుగుతుంది.. ఎస్ ఐ శిక్షణ ఉండగా, ఒక అమ్మాయిని ప్రేమించటం, తర్వాత పెళ్లి , ఒక కూతురు ఉంటుంది.. పెళ్లి తర్వాత బరువు పెరుగుతారని నా బరువు కూడ కాస్త పెంచాడు విజయ్ (నవ్వుతూ), మొదట సిఐ, తర్వాత ఎస్ఐ, చివర్లోషార్ట్ హెయిర్ పాత్ర చేయటం జరిగింది.

**యాంగ్రీ మ్యాన్ పాత్రలో కూడ మిమ్మల్ని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారని అర్థమవుతోంది. ఎలా అన్పిస్తోంది?**
ప్రేక్షకులు ఎక్కడా ఒక్క నెగిటివ్ కామెంట్ కూడ చేయలేదు. ఒక్కసారి యాక్షన్‌లోకి మారినపుడు నాకూ ఓ చిన్న భయం ఉండేది.. కానీ ప్రేక్షకులు పాత్రకే కనెక్ట్ అయ్యారు. నిజాయితీని చూశారు. ఇందులోయాక్షన్ కూడ సహజంగానే చేయటం జరిగింది.

**హీరోయిన్ మిర్నా ఎంపిక ఎవరి ఛాయిస్?**
విజయ్‌దే... ఇందులో చాలా కష్టమైన ఒక సన్నివేశం ఉంది.. అందులో కోసం, ఏడుపు , బాధ ఇలా అన్నీ కన్పించాలి.. ఆ సీన్ ఆడిషన్‌ని చాలా చక్కగా చేసింది..

**యాక్షన్ సీన్స్ చేయటం ఎలా అన్పించింది?**
ఇది వరకూ యాక్షన్ సీన్స్‌చేశాను. అవి కామెడీగా ఉంటాయి..నాకు రోప్, ఫైట్లు కొత్త కాదు.. అయితే ఇందులో ఎమోషన్ కొత్త ఫైట్లు కోసం రిహార్సల్స్ చేయటం కలిసొచ్చింది.. యాక్షన్ సీన్స్ అన్నీ డూప్ లేకుండా చేశాను..

**మీకు ఇది 60వ చిత్రం.. ఈ ప్రయాణం ఎలా అన్పిస్తోంది?**
ఇది అద్భుతమైన ప్రయాణం.. ఎత్తుపల్లాలు ఉన్నాయి... గెలుపు, ఓటములని ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో నేర్చుకున్నాను. 60 సినిమాలు చేయటం అంత సులభం కాదు. ప్రేక్షకుల ఆదరణ వలనే ఇది సాధ్యపడింది.. ఈ ప్రయాణంలో బాపుగారు, విశ్వనాథ్‌గారు, పెద్ద వంశీ, కృష్ణవంశీ గారు లాంటి లెజెండరీ దర్శకులతో పనిచేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నా..

**ఇవివి గారి వారసత్వాన్ని మీరు ఎలా కంటిన్యూ చేయాలని అనుకుంటున్నారు?**
ఆయన్ని మించి చేయటం కష్టం. ఆయన పేరు కాపాడుకుంటే చాలు.. పరిశ్రమలో వివాదాల జోలికి వెళ్లొద్దు.. ఎవరి గురించి చెడుగా మాట్లాడొద్దని ఆయన చెప్పారు.. నాన్నగారు చెప్పినట్టు నా పని తప్ప నాకు మరో ఆలోచన లేదు.


**ఇవివిలో సినిమాలు చేసే ఆలోచన ఉందా?**
ఉంది. ఆ బ్యానర్‌లో నాన్నగారి మార్క్ సినిమాలు చేయాలి..అలాంటి కథలు కోసం ఎదురుచూస్తున్నాను. కథ దొరికితే నేనే నిర్మాణం చేస్తాను. దర్శకత్వం చేసే ఆలోచన ఉంది. కానీ ఇపుడు కాదు దానికి చాలా సమయం ఉంది.. నేను దర్శకత్వం చేస్తే మాత్రం ఆందులోనటించను.

**ఉగ్రం 2 ఉంటుందా?**
లేదండీ.. కానీ నరేష్ విజయ్ 3 మాత్రం ఉంటుంది.. దానికి ఒక లుక్ కూడ అనుకున్నాం. వచ్చే ఏడాది అది జరగొచ్చు.ఈ సినిమా తర్వాత ఒక కామెడీ సినిమా చేస్తున్నాను.. కామెడీ వదలటం లేదు.నేను ఆడా ఉంటా,, ఈడా ఉంటా.. (నవ్వుతూ)

**కొత్త సినిమా విశేషాలు?**
నేను ఫరియా అబ్దుల్లా కలిసి ఒక సినిమా చేస్తున్నాం.. సబ్బుగారి దర్శకత్వంలోసినిమా చేస్తు న్నా. జెండా అనే కథను కొనుకున్నాను.. నేనే నిర్మాతగా చేస్తాను.. దర్శకుడు పేరు ఖరారు కాలేదు.

# 26న నరేష్, పవిత్ర లోకేష్ 'మళ్లీ పెళ్లి'

నవరసరాయ డాక్టర్ నరేష్ వికె. గోల్డెన్ జుబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ కథానా యిక... మెగా మేకర్ ఎంఎస్ రాజు రచన, దర్శకత్వం వహిస్తున్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా దీన్ని నిర్మిస్తున్నారు. తాజాగా బుధవారం మేకర్స్ సినిమా విడుదల తేదీని ప్రకటించారు.. మళ్లీ పెళజ్ల వేసవిలో మే 26న విడుదల కానుంది.. విడుదల తేదీ పోస్టర్‌లో నరేష్,పవిత్ర లోకేష్ తమ అనురాగబంధాన్ని పంచుకునానరు.. పోస్టర్‌లో ఒకరినొకరు ప్రేమగా కౌగిలించుకుంటూ కన్పించారు. సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. జయసుధ, శరత్‌బాబు కీలక పాత్రల్లో కన్పించనున్నారు.. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు.



# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'అధర్వ'

ప్రేక్షకుల ముందుకు త్వరలో 'అధర్వ' చిత్రం రాబోతోంది.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ హీరో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా నటీనటులుగా తెరకెక్కుతున్న కొత్త చిత్రమిది.. డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్ చేస్తూ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా రూపొందుతున్న ఈసినిమాకు మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తు న్నారు. సుభాష్ నూతలపాటి నిర్మాత బాధ్యతలు చేపట్టారు.. విజయ్, ఝాన్సీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం చివరి దశలోఉన్నాయి. జూన్‌లోఈచిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు.



# రెజ్లర్ల దీక్షకు ఒలింపిక్ సంఘం చీఫ్ పిటి ఉష మద్దతు

**న్యూఢిల్లీ, మే 3:** రెజ్లింగ్ సమాఖ్యచీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని నిరసన తెలుపుతూ గడిచిన పదిరోజులుగా జంతర్‌మంతర్‌వద్ద దీక్ష



చేస్తున్న రెజ్లర్ల శిబిరానికి భారత్ ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్, ఎంపి పిటి ఉష వెళ్లి బాధితులను పరామర్శించారు. దీక్షచేస్తున్న రెజ్లర్లకు తన మద్దతును ప్రకటించారు. మొదట తాను అథ్లెట్‌ను అని తర్వాతనే ఒలింపిక్ అసోసియేషన్‌ఛైర్మన్ అని ఆమె చెప్పారు. గతనెల 23వ తేదీనుంచి నిరవధిక నిరసన దీక్షలునిర్వహిస్తున్న రెజ్లర్లకు తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మీడియాలో తన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారంచేసారని ఆమె పేర్కొంటూ రెజ్లర్లకు తన మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఆమె ఛైర్మన్ హోదాలో దీక్షచేస్తున్న రెజ్లర్లు క్రమశిక్షణ తప్పారని, ముందు ఐఒఎను సంప్రదించి ఉంటే చర్యలకు సిఫారసు చేసే వారమని ముందు ఆటపై దృష్టిసారించాలని వ్యాఖ్యలుచేయడంతో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తుననిరసనలు వెల్లువెత్తాయి. తాజాగా శిబిరంలో పిటి ఉష సుమారు గంటపాటు రెజ్లర్లతో గడిపారు. ప్రభుత్వంపై పోరాటం తమ లక్ష్యం కాదని, తమకు న్యాయం జరగాలన్నదే తమ అభిమతమని రెజ్లర్లు పిటి ఉషకు స్పష్టంచేసినట్లు రెజ్లర్ బజరంగ్‌పూనియా తెలిపారు.

### మహారాష్ట్ర వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో

# ఏక్‌నాథ్‌షిండేకు షాక్

## ఎంవిఎ కూటమికి మెజార్టీ కమిటీలు

**ముంబయి, మే 3:** మహారాష్ట్రలో మార్కెట్ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో మహావికాస్ అగాఢి అత్యధిక స్థానాలను గెలుచుకుని తన సత్తాను చూపించింది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కమిటీలకు ఇటీవలే మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరిగిన ఎన్నికలు ఎంవిఎ కూటమికి పట్టం కట్టాయి. కాగా షిండేకు ఇదొక షాక్ అనే చెప్పాలి. ఉద్ధవ్‌థాకరే శివసేన, శరద్‌పవార్ నేతృత్వంలోని నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ సంగ్లీలో 18 స్థానాలు గెలిచింది. మొత్తం 148 ఎపిఎంసి స్థానాలు ఎన్నికలకు రాగా బారామతి ఎపిఎంసి ఎన్‌సిపి 18 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ మాజీ సిఎం అశోక్‌చవాన్ స్వస్థలం పార్లి, నాందేడ్‌లలో కూడా గణనీయంగా ఎపిఎంసి స్థానాలు గెలిచినట్లుప్రకటించారు. పూణెలో మొత్తం 18 స్థానాల్లో బిజెపి అధీనంలోని ప్యానెల్ 13స్థానాలు గెలిచింది. బారామతి ఎపిఎంసి ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారు. 20 ఏళ్ల తర్వాత పూణె ఎపిఎంసికి ఎన్నికలు జరిగాయి. అన్నాసాహెబ్ మగర్ షెత్కారీ వికాస్ ప్యానెల్‌కు బిజెపి మద్దతుఇవ్వడంతో 13స్థానాలు గెలిచింది. ఎన్‌సిపికి ఈ స్థానిక పార్టీకి గట్టిపోటీ ఎదురయింది. బారామతి ఎపిఎంసిలో ఎన్‌సిపి అభ్యర్థులు అన్నినాలుగుస్థానాలు గెలిచారు. బారామతి ఎమ్మెల్యే అజిత్‌పవార్ మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ సొసైటీలు మంచి తీర్పును ఇచ్చారన్నారు. బారామతిలో ప్రతిసారి 80 నుంచి 85శాతం ఓట్లుస్థాఇస్తామని, కొత్తగ ఆఎన్నికైన అభ్యర్థులు మార్కెట్ల వృద్ధికి కృషిచేస్తారని హామీ ఇచ్చారు. శరద్‌పవార్ మార్గదర్శకత్వంలో బారామతిలో పటిష్ఠంగా కృషిచేస్తున్నామని అకోలా ఎపిఎంసిలో కూడా 18స్థానాలు గెలిచామని, విదర్భ ప్రాంతంలో ఎన్‌సిపి 11 స్థానాలు గెలిస్తే బిజెపి మద్దతున్న ప్యానెల్‌కు ఐదుసీట్లు లభించాయి. థాకరే వర్గానికి రెండుసీట్లు లభించాయి. వంచిత్ అగాధి ప్యానెల్‌కు ఒక్కస్థానం కూడా రాలేదు.



గోండియా ఎపిఎంసిలో సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ అగర్వాల్ ప్యానెల్ విజయంవైపు దూసుకుపోయింది. టిరోరాలో బిజెపి అభ్యర్థులు 18 స్థానాల్లో పదింట గెలిచారు. అర్జుని మోర్గాంవ్‌ఖలో బిజెపి మద్దతున్న షెట్కారి వికాస్ ప్యానెల్, మహావికాస్ అగాధి మద్దతున్న కృషి వికాస్ పరివర్తన్ ప్యానెల్ తొమ్మిదిసీట్ల చొప్పున గెలిచాయి. అమగాంవ్‌లో బిజెపి ఎన్‌సిపిలపోటీలో ఎన్‌సిపి ప్యానెల్ 14స్థానాలు గెలిచింది. గోండియాస్థానంలో ఎమ్మెల్యే అగర్వాల్, కాంగ్రెస్‌నేత అశోక్గఉప్తాల ప్యానెల్ 18 స్థానాల్లో 14 సీట్లు దక్కించుకోగలిగాయి.

## పాకిస్థాన్‌లో గత నెలలో 48కి పెరిగిన టెర్రరిస్ట్ దాడులు

**ఇస్లామాబాద్, మే 3:** పాకిస్థాన్‌లో తీవ్రవాద దాడులు ఏప్రిల్ నెలలో పెరిగాయి. గత నెలలో మొత్తం 48 ఉగ్రదాడి ఘటనలు జరగగా 68 మంది మృతి చెందగా, 55 మంది గాయపడినట్లుగా తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ విడుదల చేసిన తన నివేదికలో మార్చిలో 39 మిలిటెంట్ దాడులు నమోదు కాగా ఈ ఘటనల్లో 58 మంది మృతి చెందారని, 73 మంది గాయపడినట్లు తెలిపింది. గత నెలలో ఉగ్రవాదుల దాడుల్లో 23 శాతం పెరుగుదల, మరణాలు 17 శాతం పెరిగినట్లు వెల్లడించింది. గాయపడ్డ వారి సంఖ్య మాత్రమే 25 శాతం తగ్గిందని ఈ ఇస్లామాబాద్ థింక్ ట్యాంక్ వెల్లడించింది. భద్రతా బలగాల మరణాలు ఏప్రిల్ నెలలో 35 శాతం పెరిగాయి. పాక్ సెక్యూరిటీ సిబ్బంది దాదాపు 41 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు వెల్లడించింది. అలాగే 40 మందిని అరెస్ట్ చేశారని నివేదిక పేర్కొంది. ఉగ్రదాడుల్లో ఖైబర్ పఖ్తుంఖ్వా అత్యంత ప్రభావిత ప్రావిన్స్‌గా మిగిలిందని, ఏప్రిల్‌లో ఇక్కడే 49 శాతం నమోదయినట్లు వెల్లడించింది. కాగా ఈ ఏడాది జనవరి నుండి పాకిస్థాన్‌లో 439 ఉగ్రవాద దాడుల్లో మొత్తం 293 మంది మరణించగా 521 మంది గాయపడ్డారని మిలటరీ మీడియా వింగ్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్ గతవారం తెలిపింది.

# అధ్వాన్న స్థితిలో భారత్ పత్రికాస్వేచ్ఛ




## 180 దేశాల్లో భారత్‌కు 161వ ర్యాంకు

## రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ నివేదిక

**న్యూఢిల్లీ, మే 3:** పత్రికా స్వేచ్ఛపరంగా ప్రపంచంలోని 180 దేశాల్లో భారత్ 161వ స్థానంలో ఉంది. ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా విడుదలయిన 2023 పత్రికాస్వేచ్ఛ సూచీని ప్రపంచ ఫోరమ్ విడుదలచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్‌లో జర్నలిస్టులపై హింస పెరిగిందని, రాజకీయంగా మీడియాపట్ల వివక్ష కొనసాగుతోందని రాజకీయ నేతలచేతుల్లో మీడియా యాజమాన్యాలు చేరుకోవడం వల్లనే భారత్‌లో పత్రికాస్వేచ్ఛపై ఆంక్షలు ఉన్నట్లు తేలింది. 2014లో ప్రధాని నరేంద్రమోడీ పాలనప్పటినుంచి బిజెపి తన హిందూ జాతీయ వాదహక్కులపైనే పని చేస్తున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్(ఆర్‌ఎస్‌ఎఫ్) నివేదిక విడుదలచేసింది. గడచిన కొన్నేళ్లుగా పత్రికాస్వేచ్ఛలో భారత్ రాంకు పడిపోతోంది. 2019లో 140వ స్థానంలో ఉంటే 2020లో 142, 2021లో కూడా అదే ర్యాంకులో కొనసాగితే 2022లో మాత్రం 150వ ర్యాంకుకు దిగజారింది. భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాత్రం పత్రికాస్వేచ్ఛపరంగా కొంత మెరుగైన స్థానంలో ఉంది. 2022లో 157వ ర్యాంకులో ఉంటే 2023లో 150వ ర్యాంకుకు చేరింది. ఆర్‌ఎస్‌ఎఫ్ విశ్లేషణ ప్రకారం సమా చార ప్రసారాన్ని భారత్ లో ప్రమాద కరమైన ఆంక్షలతో తొక్కి పెడు తున్నట్లు వెల్లడించింది. రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలున్న వాణిజ్యవేత్తలచేతుల్లోకి మీడియా సంస్థలు వెళ్లడం వల్లనే ఈ విధాన ంకొనసాగుతోందని, ప్రధాన మీడియా స్రవంతి మొత్తం ఇపుడు సంపన్న వ్యాపార వేత్తలచేతుల్లోకి వెళ్లినట్లు అందులోనూ వారంతా ప్రధాని నరేంద్రమోడీకి సన్నిహితంగా ఉంటున్నవారి చేతుల్లోకి వెళ్లాయని ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. పెరుగుతున్న ఆంక్షల కారణంగా అనేక మంది జర్నలిస్టులు తమపై వస్తున్న ఒత్తిళ్లకు లొంగిపనిచేయాల్సి వస్తోందని వారంతటవారే సెన్సార్ చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 130 కోట్లరూపాయలు ప్రింట్, ఆన్‌లైన్ మీడియాకోసం వ్యాపా ప్రకటనలు జారీచేస్తోందని, ఇటీవలి కాలంలో గోడీ మీడియా కూడా పెరిగిందని ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. మీడియా ఔట్‌లెట్లు టైమ్స్‌నౌ, రిపబ్లిక్ టివి వంటివి ఇపుడు బిజెపి సానుకూల సంస్థలుగా మారినట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వివరించింది. ఇపుడు దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో జర్నలిస్టులు భౌతిక దాడులకు ఎక్కువ గురవుతున్నారని పోలీస్ హింసకూడా వీరిపై పెరిగిందని అలాగే రాజకీయ కార్యకర్తలు కూడా విరుచుకుపడుతున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వెల్లడించింది. వీటికి తోడు క్రిమినల్ గ్యాంగులు, అవినీతి స్థానిక అధికారులు, హిందూత్వ మద్దతుదారులనుంచి కూడా భౌతిక హింస పెరుగుతోందని వీటన్నింటికంటే ఇపుడు వేతనాల కోత ఆంక్షలు కూడాపెరిగినట్లు వెల్లడించింది. సోషల్‌మీడియాలో బెదిరింపులు, హత్యలు చేస్తామన్న హెచ్చరికలు పెరుగుతున్నట్లు గుర్తించింది. మహిళా జర్నలిస్టులను టార్గెట్‌చేస్తూ వారి వ్యక్తిగత డేటా మొత్తం ఆన్‌లైన్‌లో ఉంచుతూ అదనపు ఒత్తిడి, హింసకు గురిచేస్తున్నారని వివరించారు. కాశ్మీర్‌లో ఇప్పటికీ విలేకరులపరిస్థితి అధ్వాన్నంగా ఉందని పోలీస్, పారామిలిటరీ అధికారులే వీరిని ఎక్కువ హింసిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వివరించింది. ప్రత్యేకచట్టాలమాటున ఏళ్లతరబడి వీరిని డిటెన్షన్ సెంటర్లకు బదలీచేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని 31 దేశాల్లో తీవ్రస్థాయి ప్రమాదంలో పత్రికాస్వేచ్ఛ ఉన్నదని, 42 దేశాల్లో కష్టమైన పరిస్థితులు, 55 దేశాల్లో సమస్యాత్మక పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తున్నట్లు వెల్లడించింది. మరో 52 దేశాల్లో పత్రికాస్వేచ్ఛ సంతృప్తికరమైన స్థాయిలో ఉందని వివరించింది. మొత్తంగా చూస్తే ప్రతి పదిదేశాల్లో ఏడింట పత్రికాస్వేచ్ఛ అధ్వాన్నంగా ఉందని, ప్రతి పదిదేశాల్లో మూడు చోట్ల మాత్రమే సంతృప్తికరంగా ఉందని వెల్లడించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3715, మృతులు 15

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,56,716

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3718 కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,56,716కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,84,955మంది కోలుకోగా 40,177 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,584చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,66,207కి చేరగా, 80,14,341 మంది వరకు కోలుకున్నారు. 1,48,515మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,96,951కి చేరింది. అందులో 68,16,094మంది కోలుకున్నారు.

## బకింగ్‌హామ్ ప్యాలెస్ వద్ద తూటాల కలకలం


**లండన్, మే 3:** లండన్‌లోని బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో ఓ దుండగుడు కలకలం సృష్టించాడు. ప్యాలెస్‌లోకి తూటాలను విసిరాడు. బ్రిటన్ రాజు చార్లెస్-3 పట్టాభిషేకానికి నాలుగు రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ప్యాలెస్ సమీపంలోని రహదారులను కొద్దిసేపు మూసివేశారు. ప్యాలెస్ చుట్టుపక్కల గస్తీ పెంచారు. ఈ ఘటనలో ఉగ్రకోణం లేదని పోలీసులు స్పష్టం చేశారు. ప్యాలెస్‌లో నిందితుడు కాల్పులు జరపలేదని, అధికారులు, ప్రజలు ఎవరికీ గాయాలు కాలేదన్నారు. అతడి వద్ద అనుమానాస్పదంగా ఒక బ్యాగ్, కత్తి ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఘటనా సమయంలో రాజు ఛార్లెస్, ఆయన భార్య కెమిల్లా ప్యాలెస్‌లో లేరని చెప్పారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమై నిందితుడిని త్వరగా పట్టుకున్నారని, అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు మెట్రో పోలీస్ చీఫ్ సూపరింటెండెంట్ జోసెఫ్ మెక్‌డొనాల్డ్ తెలిపారు.



బ్రిటన్ రాజుగా ఛార్లెస్-3 పట్టాభిషేక్ లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్‌లో మే 6వ తేదీన జరగనున్న విషయం విదితమే. ఈ వేడుకలకు పలు దేశాల అధినేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవనున్నారు. పట్టాభిషేక వేడుకల్లో భాగంగా మే 7న విండ్సర్ కళాశాలలో సంగీత కచేరీ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంగీత కళాకారులు ఈ కచేరీలో పాల్గొంటారు. రాజు ఊరేగింపు ప్యాలెస్ మైదానంలో ప్రారంభమై లండన్ వీధుల్లో అబే వైపు కొనసాగుతుందని మెట్ పోలీసులు తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలు మే 8న ముగుస్తాయి.

# వ్లాదిమిర్ పుతిన్ హత్యకు ఉక్రెయిన్ కుట్ర

## రెండుడ్రోన్లను కూల్చివేసామని రష్యా భద్రతా బలగాలు వెల్లడి



**మాస్కో, మే 3:** తమ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్యచేసేందుకు ఉక్రెయిన్‌కుట్రలుచేసిందని రష్యా ఆరోపించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన రెండు డ్రోన్లను తమ సైనిక దళాలు మట్టుబెట్టాయని రష్యా సైనికాధికారులు తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన ప్రతీకార చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని క్రెమ్లిన్ ప్రకటించింది. ఇది ఒక వ్యూహాత్మకమైన ఉగ్రవాద చర్య అని రష్యాసమాఖ్య అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ప్రాణహాని తలపెట్టేందుకే ఈ డ్రోన్లను విడుదచలేసినట్లు వెల్లడించారు. రెండు మానవరహిత వాహికలు క్రెమ్లిన్ లక్ష్యంగా దూసుకువచ్చాయని అయితే సైనికదళాలు అప్రమత్తం కావడంతో వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. క్రెమ్లిన్ భవనానికిగాని అటు పుతిన్‌కు కానీ ఎలాంటి నష్టం జరగలేదని సైనిక అధికారులు చెప్పారు. రష్యా ఇందన, రవాణా మిలిటరీ స్థావరాలను డ్రోన్ల దాడులతో హడలెత్తిస్తున్నాయి. మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించినప్పటినుంచి ఉక్రెయిన్‌కూడా తగ్గకుండా ప్రతిదాడులకు దిగుతూనే ఉంది. అయితే ఈ దాడులకు తామే బాధ్యులమని క్యీవ్ ఇప్పటికీ ప్రకటించలేదు. రష్యా తమపై జరుపుతున్న యుద్ధాన్నిప్రతిఘటించడంలో భాగంగానేప్రతిదాడులు జరుగుతాయని ఆమె తెలిపారు.



## తండ్రి తుపాకీ దొంగిలించి తోటి విద్యార్థులను చంపిన బాలుడు!

**బెల్‌గ్రాడ్, మే 3:** ఏడో తరగతి చదువుతోన్న ఓ బాలుడు తుపాకీతో కలకలం సృష్టించాడు. ఇష్టారీతిగా కాల్పులు జరపడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. సెర్బియా రాజధాని బెల్‌గ్రాడ్‌కు సమీపంలోని ఒక ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం ఉదయం ఈ కాల్పులు జరిగినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఆ విద్యార్థి వయసు 12,13 ఏళ్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ బాలుడు ఏడో తరగతి చదువుతున్నాడు. హిస్టరీ క్లాస్ జరుగుతున్నప్పుడు ఆకస్మాత్తుగా విద్యార్థులపై కాల్పులు జరిపాడు. వాటిని ఆపేందుకు వచ్చిన సెక్యూరిటీ గార్డును షూట్ చేశాడు. దాంతో గార్డుతో సహా 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లోఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు. ఒక టీచర్, పలువురు విద్యార్థులు గాయలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాఠశాలకు చేరుకున్నారు. వారు వచ్చేసరికి బాలుడు తుపాకీతోసహా మైదానంలో నిలుచుని ఉన్నాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో విద్యార్థులంతా వణికిపోయారు. నిందితుడి క్లాస్‌మేట్ ఒకరు మాట్లాడుతూ అతడు చాలా నెమ్మదస్తుడు. ఎవరితోనూ ఎక్కువగా కలవడు. కానీ మంచిమార్కులు తెచ్చుకుంటాడు అని చెప్పారు. ఈ ఘటన జరిగిన పాఠశాల వ్రాచర్ ప్రాంతంలో ఉంది. అదొక సంపన్న ప్రాంతం. అక్కడ దౌత్యకార్యాలయాలు, మ్యూజియాలు ఉన్నాయి. ఈ కాల్పులతో చుట్టుపక్కల పాఠశాలను కూడా మూసివేశారు.

# ప్రపంచదేశాల్లో 68.73 కోట్లకు పెరిగిన కేసులు

## 68.67 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. కరోనావేరియంట్లు, ఒమిక్రాన్ ఉపవేరియంట్లతో చిన్నదేశాల్లో వైరస్ ఉధృతిపట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు మరింతపెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.73 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.67 లక్షలమందిచనిపోయారు. మరో 39,382 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 65.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.88 కోట్లమందికికరోనాసోకి 20.53 లక్షల మంది చనిపోయారు.

మరో 6403 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.62 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.29 లక్షల మంది చనిపోయారు. మరో 6534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.20 కోట్లకుపైగా ఉంటే మరో 26.07 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,667 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా ఉంటే మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,141 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,710 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాసోకినవారుంటే వారిలో ఇప్పటివరకూ 2,58,730 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,019 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.42 కోట్లమందికిపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 27,279 మంది చనిపోయారు.

రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,186 మందిపరిస్థితి మరింత సీరియస్‌గా ఉన్నట్లు ఆదేశాలనుంచి వెలువడిన హెల్త్‌బులిటెన్లు స్పష్టంచేస్తున్నాయి.

## రాజోనా మరణశిక్షను తగ్గించలేం: సుప్రీం

**న్యూఢిల్లీ, మే 3:** పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో మరణ శిక్ష పడిన బల్వంత్ సింగ్ రాజోనాకు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. అతడి మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌పై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. అతడి పిటిషన్‌పై తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని కేంద్ర హోంశాఖను ఆదేశించింది. సిక్కులకు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరుగుతున్న ఆందోళనల్లో భాగంగా 1995లో చండీగఢ్ సచివాలయం ముందు జరిగిన పేలుడులో అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌తో పాటు మరో 16 మంది మరణించారు. ఈ పేలుడులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బల్వంత్ సింగ్ రాజోనా ప్రమేయం ఉన్నట్లు రుజువు కావడంతో 2007లో అతడికి ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. గత 26యేళ్లుగా రాజోనా జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ 2012లో రాజోనా కేంద్రాన్ని ఆశ్రయించాడు. అప్పటి నుంచి అతడి పిటిషన్ పెండింగ్‌లోనే ఉంది. ఈ క్రమంలోనే తన మరణ శిక్షను జీవితఖైదుకు తగ్గించాలని కోరుతూ 2020లో రాజోనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ జరుపుతున్న న్యాయస్థానం, పలు మార్లు కేంద్రానికి సూచనలు చేసింది. తాజాగా మరోసారి విచారణ జరిపిన త్రిసభ్య ధర్మాసనం, శిక్షను తగ్గించబోమని తేల్చిచెప్పింది.

## వాప్‌కాస్ మాజీ సిఎండి ఇంట్లో రూ.38 కోట్లు సీజ్ - తండ్రీ, కొడుకు అరెస్ట్

**న్యూఢిల్లీ, మే 3:** కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నియంత్రణలో పనిచేసే ప్రభుత్వరంగ సంస్థ వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ మాజీ సిఎండి రాజిందర్‌కుమార్ గుప్తా



ఇంట్లో భారీగా నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపుతోంది. ఆయనకు చెందిన నివాసాల్లో సిబిఐ ఏకకాలంలో జరిపిన తనిఖీల్లో ఇప్పటివరకు మొత్తంగా రూ.38 కోట్లకు పైగా నగదు పట్టుబడింది. ఆదాయ మార్గాల కన్నా ఎక్కువగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించి గుప్తాపై ఇటీవల కేసులు నమోదు చేసినట్లు అధికారులు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టిన కేసులో గుప్తాతో పాటు ఆయన తనయుడు గౌరవ్ సింఘాల్‌ను సిబిఐ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. 2011 ఏప్రిల్ నుంచి 2019 మార్చి 31 వరకు వాప్‌కాస్ సంస్థలో గుప్తా పదవీకాలంలో ఉన్న సమయంలో భారీగా అక్రమార్జనకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రాజిందర్ కుమార్ గుప్తాతో పాటు ఆయన భార్య రీమా సింఘాల్, తనయుడు గౌరవ్ సింఘాల్, కోడలు కోమల్ సింఘాల్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సిబిఐ అధికారులు ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్, సోనీపట్, ఘజియాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 19 చోట్ల సోదాలు జరిపారు. ఈ సోదాల్లో రూ.20 కోట్ల నగదు స్వాధీనంచేసుకోగా మరో రూ.18 కోట్లకు పైగా డబ్బును సీజ్ చేసినట్లు సిబిఐ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారీగా నగదుతో పాటు నగలు, విలువైన ఆభరణాలు, ఆస్తులకు సంబంధించిన పలు దస్త్రాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుప్తా పదవీ విరమణ చేసిన తర్వాత ఢిల్లీలో ఓ ప్రైవేటు కన్సల్టెన్సీ వ్యాపారాన్ని ప్రారంభించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థిరాస్తుల్లో పలు ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీస్‌తో పాటు ఢిల్లీ, గురుగ్రామ్, పంచకుల, సోనీపట్, చండీగఢ్‌లలో ఫామ్‌హౌస్‌లు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని అధికారి వెల్లడించారు.

## పాకిస్థాన్‌లో చుక్కల్ని అంటిన ద్రవ్యోల్బణం

**ఇస్లామాబాద్, మే 3:** ఆసియాలో అత్యంత వేగంగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న దేశంగా ఏప్రిల్‌లో పాకిస్థాన్ నిలిచింది. గతంలో ఈ రికార్డు శ్రీలంక పేరిట ఉండేది. పాక్‌లో రిటైల్ ధరలు గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 36.4 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1964 తర్వాత ద్రవ్యోల్బణం ఈ స్థాయిలోకి చేరడం ఇదే తొలిసారి. ఒక సర్వే ప్రకారం ఏప్రిల్‌లో శ్రీలంక ద్రవ్యోల్బణం 35.3 శాతానికి తగ్గడంతో అక్కడి ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందనే సంకేతాలు వచ్చాయి. మరోసారి పాకిస్థాన్ కరెన్సీ పతనం కూడా ఆ దేశ కష్టాలను మరింత ఎగదోస్తోంది. 2023లో పాక్ రూపాయి డాలర్‌తో పోలిస్తే 20శాతం పతనమైంది. ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన కరెన్సీల్లో ఒకటిగా నిలిచింది. గత నెలలో పాక్ రూపాయి జీవిత కాల కనిష్టానికి చేరింది. రవాణా ధరలు 56.8 శాతం పెరిగాయి. ఇక ఆహార ద్రవ్యోల్బణం కూడా గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 48.1శాతం పెరిగింది. దుస్తులు, పాదరక్షల ధరలు 21.6 శాతం, హౌసింగ్, నీరు, విద్యుత్తుకు సంబంధించి ధరలు 16.9 పెరిగాయి. ఐఎంఎఫ్ నుంచి 6.5 బిలియన్ డాలర్ల రుణ కార్యక్రమాన్ని పునరుద్ధరించడానికి పాక్ ఆపసోపాలు పడుతోంది. తాజాగా ఆ సంస్థ మెప్పుకోసం దేశీయంగా పూర్తిస్థాయిలో పన్నులు పెంచాల్సి ఉంది. అప్పుడు ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. ధరల ఒత్తిడిని తగ్గించుకోవడానికి పాకిస్థాన్ గతనెల వడ్డీరేట్లను 21శాతానికి చేరింది. 1956 తర్వాత ఆ స్థాయిలో వడ్డీరేట్లు ఉండడం ఇదే తొలిసారి. ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం కారణంగా దేశ ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని కార్మిక నేతలు ఇటీవల మేడు సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల్లో ర్యాలీలను కూడా అధికారులు నిషేధించారు. మెరుగైన హక్కుల కోసం పెషావర్‌లో కార్మిక సంఘాలు గళమెత్తాయి. లాహోర్, కరాచీల్లో సెమినార్లు, ర్యాలీలు కొనసాగాయి.



## మా నిరసనను అణచివేయాలని చూశారు: వినేశ్ ఫొగాట్

**న్యూఢిల్లీ, మే 3:** లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలో అగ్రశ్రేణి క్రీడాకారులు నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నిరసన దీక్షను ముందుండి నడిపిస్తోన్న స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌పై ఆరోపణలు చేశారు. "చాలా కాలం పాటు అధికార దుర్వినియోగానికి పాల్పడుతోన్న ఓ శక్తిమంతమైన వ్యక్తికి వ్యతిరేకంగా నిలబడడం అత్యంత కష్టం. నాలుగు నెలల క్రితం మొదటిసారి ఆందోళన చేపట్టడానికి ముందు మే ఓ అధికారిని కలిశాం. మహిళా అథ్లెట్లు శారీరకంగా, మానసికంగా ఎలా వేధింపులకు గురవుతున్నారో మొత్తం వివరించాం. కానీ చర్యలు తీసుకోలేదు. అందుకే మేం ధర్నాకు కూర్చున్నాం. అనంతరం కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో మాట్లాడిన తర్వాత నిరసనను నిలిపివేశాం. ఆ సమయంలో లైంగిక వేధింపుల గురించి ఆయనకు చెప్పాం. అయితే కమిటీని ఏర్పాటు చేసి, ఈ వ్యవహారాన్ని అణచివేయాలని మంత్రి ప్రయత్నించారు. బ్రిట్‌భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఫొగాట్ ఆరోపించారు. మరో రెజ్లర్ బజరంగ్ పునియా మాట్లాడుతూ, ఒలింపిక్స్‌కు సంబంధించి తీసుకొచ్చిన నిబంధనలు నచ్చకే రెజ్లర్లు నిరసన చేస్తున్నారని బ్రిజ్ భూషణ్ అన్నారు. అసలు ఇక్కడ విషయం ఒలింపిక్స్ కాదు, లైంగిక వేధింపులు అని వెల్లడించారు. నిబంధనలు ఏవైనా, ట్రయల్స్ నిర్వహించే క్రీడాకారుల్ని ఎంపిక చేస్తారని పునియా గుర్తుచేశారు. ఈ ఆరోపణలపై ఇదివరకు బ్రిజ్ భూషణ్ స్పందిస్తూ తాను రాజీనామా చేస్తే, వాటిని తాను అంగీకరించినట్లు అవుతుందన్నారు. 90శాతం మంది హరియాణా రెజ్లర్లు తనకు అనుకూలంగా నిలబడ్డారని, జంతర్‌మంతర్ వద్ద ఒక్క కుటుంబమే నిరసన చేస్తోందని వ్యాఖ్యానించారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

## - మహేశ్వరరెడ్డి, మధుసూధన్‌రెడ్డిలపై అక్రమ కేసులు తగదు

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

**పులివెందుల, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, మహేశ్వరరెడ్డి, మధుసూధన్ రెడ్డిలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించు కోవాలని, నియోజకవర్గ పోలీసు అధికారులు వైకాపాకు తొత్తులుగా పనిచేస్తున్నారని, తెదేపా ప్రభుత్వం అధికారం లోకి వస్తే మళ్లీ న్యాయ విచారణ జరిపించి సంబంధిత అధి కారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని అధికారులు తెలుసుకోవాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. చక్రయాపేట మండలంలో సంఘటన జరిగితే వేంపల్లె పోలీ సుస్టేషన్‌లో పులివెందుల నియోజకవ్గంలోని ముగ్గురు పోలీ సు సీఐలందరు కలిసి కేసు నమోదు చేయడం చూస్తేనే రాష్ట్రంలో ఏమి జరుగుతోందో అర్థమవుతోందన్నారు. 20గం టల తరువాత ఫిర్యాదుదారు సుబ్బయ్య కేసు పెట్టడంలో అధికార పార్టీ పాత్ర అర్థమవుతోందన్నారు. సంఘటన జరి గిన సమయంలో మహేశ్వరరెడ్డి కానీ, తూగుట్ల మధుసూ ధన్‌రెడ్డి కానీ లేరని, కానీ వారిపై అక్రమ కేసులు బనాయిం చి తెదేపా నాయకులను, కార్యకర్తలను భయపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెదేపాలో క్రియాశీల కంగా వ్యవహరించే నాయకులు, కార్యకర్తలు సుమారు 15 వేల మంది ఉన్నారని, వారందరిపై కేసులు పెట్టినా భయ పడేది లేదన్నారు. ఇడుపులపాయ సీఐ, ఎస్సైలు సంఘ టనా స్థలంలోని లేని మహేశ్వరరెడ్డి, మధుసూధన్‌రెడ్డిలపై కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. సంఘటనలో 30మందికి పైగా కేసులు నమోదు చేశారని, వారిని కోర్టుకు హాజరు పరచకుండా 24 గంటలు దాటినా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించార న్నారు. విషయం తెలుసు కున్న జిల్లా టీడీపీ ఇన్ ఛార్జి శ్రీనివాసరెడ్డి స్టేషన్ కు వెళ్లి అధికారులతో మా ట్లాడారని, ఆ సమయం లో ఆయన వ్యక్తిగత కార్యదర్శి ఫోన్ ద్వారా ఫోటో తీశాడని డెలిట్ చేసి సెల్‌ఫోన్ కూడా స్వాధీనం చేసుకోవడం దారుణ మైన విషయమన్నారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఇది తగదన్నారు. ఎక్కడో బెంగళూరులో ఉన్న మహేశ్వరరెడ్డి సంఘటనలో ఉన్నట్లు కేసు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పులివెందు లకు చెందిన సీనియర్ నాయకులు మధుసూధన్‌రెడ్డి మద్యం షాపు వలన ఇబ్బందులు ఉన్నాయని నిరసన వ్యక్తం చేసి నందునే సంఘటనలో లేని మధుసూధన్‌రెడ్డిపై కేసు నమో దు చేశారన్నారు.

ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అప్పటికీ న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయిస్తా మన్నారు.

ఇప్పటికైనా అధికారులు అక్రమ కేసులు తొలగించి అధికార పార్టీకి తొత్తులుగా పనిచేయకుండా న్యాయంవైపు నిలవాలన్నారు. మహేశ్వర్‌రెడ్డి కానీ, మధుసూధన్‌రెడ్డి కానీ సంఘటనలో ఉన్నట్లు నిరూపిస్తే నా శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అన్నారు. గండి ఆంనేయస్వామి వద్ద ఎస్సై మల్లికార్జునరెడ్డి వారిరువురు ఉన్నట్లు ప్రమాణం చేయాలని ఆయన తెలిపారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో చైనాతో దీటుగా భారత్

## - సమాజ విలువల్ని కాపాడే పౌరులుగా ఎదగాలి

## - ఎఎన్‌యు గ్రాడ్యుయేషన్ డేలో ఇస్రో అధికారి సుధీర్‌కుమార్




విద్యార్థికి పట్టాను అందిస్తున్న సుధీర్‌కుమార్, వీసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే3, ప్రభాతవార్త:** ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా ఉన్న చైనాను వెనక్కునెట్టి భారత్ మొదటి స్థానంలో నిలిచిందని దానితో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో సైతం చైనాకు ధీటుగా ఉన్నామని బెంగుళూరులోని ఇస్రోకి చెందిన కెపాసిటీ బిల్డింగ్ అండ్ పబ్లిక్ ఔట్‌రీచ్ డైరెక్టర్ ఎన్.సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న సుధీర్‌కుమార్, ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ రాజశేఖర్‌తో కలిసి సంయుక్తంగా విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. తొలుత సుధీర్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆచార్యులు చెప్పే బోదనలను ఏకాగ్రతతో స్వీకరించి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేయడం విద్యార్థులబాధ్యత అని గుర్తుచేశారు. వర్సిటీలో నేర్చుకున్న విలువలతో కూడిన విద్యను నిజజీవితంలో సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని అందుకు నూతన ఆవిష్కరణవైపు దృష్టిసారించాలని పేర్కొన్నారు. దేశంలో 60వాతం యువశక్తి ఉందని యువతే దేశ భవిషత్తు అని పేర్కొన్నారు. సమాజానికి కరోనా విపత్తు ఒక గుణపాఠం నేర్పిందని మానవతా దృక్పదాన్ని అందరికీ అలవాటు చేసిందన్నారు. ప్రతీ విద్యార్థి ఏరంగంలో ఉన్నా మానవతా దృక్పదాన్ని కొనసాగించాలన్నారు. విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించుటకై కేంద్ర ప్రభుత్వం అత్యధిక నిధులను వెచ్చిస్తోందన్నారు. వాటిని సిఎస్ఐఆర్, డిఎస్‌టి, ఇస్రో, ఎస్ఇఆర్‌బి వంటి పరిశోధన సంస్థల ద్వారా పొందేవీలుంటుందన్నారు. ఇంజనీరింగ్‌లోని అన్ని విభాగాల విద్యార్థులు కలిసి నూతన ఆవిష్కరణపై దృష్టిసారించాలన్నారు. తద్వారా ప్రపంచం నలుమూలల ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాబ్యాస కాలంలో పొందిన జ్ఞానాన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి సమాజంలో ఎలాంటి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నారో అవగతం చేసుకోవాలన్నారు. విద్య అనేది ప్రతీ మనిషి వ్యక్తిత్వాన్ని వికసింప చేసే ఒక బలమైన శక్తి అన్నారు. విలువలతో కూడిన విద్యాబ్యాసం మనిషిలోని అంతర్లీనమైన దుర్గుణాల నిశింపచేసి ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దుతుందన్నారు. అనంతరం రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డిలు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి బాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో గురువారం నుంచి ప్రారంభం కానున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉదారి వేణుగోపాల్ కోరారు. సాయంత్రం 5 గంటలకు సాముహిక విష్ణుసహస్రనామ పారాయణం, విశ్వక్సే న ఆరాధన, పుణ్యావాచనం, దీక్షాధారణలతో బ్రహ్మోత స్వాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5న ఉదయం 10:30 గంటలకు జరిగే శ్రీఅలమేలుమంగ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్స వానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నారని చెప్పారు. ఈనెల 8వ తేదీ వరకు జరుగుతున్న స్వామి బ్రహ్మోత్స వాలలో భక్తులకు అవసరమైన చలువు పందిళ్లు, మంచినీటి సౌకర్యం, పారిశుద్య చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయానికి దాతల సహకారంతో రంగులు వేసి, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు యడవల్లి వినయ్‌శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాల పూజలు జరుగుతాయని, ఈనెల 6, 7 తేదీలలో దేవాలయ ఆవరణలో కబడ్డీ క్రీడాపోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. 7వ తేదీ ఉదయం 7 గంటలకు స్వామి రథోత్సవం, 8న సాముహిక సత్యనారాయణస్వామి వ్రతం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు రూ.1,116లు చెల్లించి రశీదు పొందాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో ఆలయ మాజీ చైర్మన్ నిరుడి అశోక్, వార్డుసభ్యులు నిరుడి హరీష్, నాయకులు నిరుడి శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్‌గౌడ్, నిరుడి లింగం, మాజీ వార్డుసభ్యులు శివరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణిగా ఎ.రమాదేవి నియమితులయ్యారు. ఈమేరకు దేవాదాయశాఖ అదనపు కమీషనర్ జ్యోతి ఆమెను ఈఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత పది సంవత్సరాలుగా ఈఓగా విధులు నిర్వహిస్తున్న ఎల్.భాగ్యలక్ష్మిని ఇక్కడి నుంచి బదిలీ చేశారు. ఎదులాబాద్ శ్రీసీతారామచంద్రస్వామి ఈఓగా ఉన్న రమాదేవికి వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అదనపు బాధ్యతలు అప్పగించారు. కమీషనర్ సూచన మేరకు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సిఎం కప్ క్రీడలలో ఆటగాళ్ల విజయం కోసం పోరాటం

**తిరుపతి (క్రీడా), మే 3, ప్రభాతవార్త:** ఏపీ సిఎం కప్ క్రీడలలో క్రీడాకారులు విజయం కోసం పోరాడుతున్నారు. హాకీ మహిళల విభాగంలో పది లీగ్ కం నాకౌట్ మ్యాచులు తలపడ్డాయి. బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో గెలిచిన టీములు నెల్లూరు 2-0, వెస్ట్ గోదావరి పై విజయం సాధించింది. విశాఖపట్నం 3-0 చిత్తూరు పై



విజయం సాధించింది. అనంతపురం 12-0, గుంటూరు పై విజయం సాధించింది. ఈస్ట్ గోదావరి 10-0, కృష్ణ పై విజయం సాధించింది. ఫుడ్ బాల్ పురుషుల విభాగంలో మూడు రోజు దాకా జరిగిన మ్యాచ్‌లు 12 మ్యాచులు జరిగాయి. బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో గెలిచిన టీములు కడప, అనంతపురం 0-0 డ్రాగ ముగిసింది. కర్నూలు నెల్లూరు 1-1 డ్రాగ ముగిసింది. గుంటూరు పై 0-1 వెస్ట్ గోదావరి విజయం సాధించింది. బాక్సింగ్ పురుషుల విభాగం 127 మంది పురుషులు పాల్గొన్నారు. 70 మహిళలు పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో 13 జిల్లాలు పాల్గొన్నారు. హోరాహోరీగా బాక్సింగ్ పోటీలు జరుగుతున్నాయి. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇండోర్ స్టేడియం నందు జరుగుతున్నాయి. మొదటిసారిగా తిరుపతిలో జరుగుతుంది. వాలీబాల్ బాలికల విభాగం చిత్తూరు పై విశాఖపట్నం విజయం సాధించింది. కర్నూలు పై వెస్ట్ గోదావరి విజయం సాధించింది. చిత్తూరు పై ప్రకాశం విజయం సాధించింది. నెల్లూరు పై విశాఖపట్నం విజయం సాధించింది. వాలీబాల్ పురుషుల విభాగం కర్నూలుపై ప్రకాశం విజయం సాధించింది. ఏలూరు పై వెస్ట్ గోదావరి విజయం సాధించింది. అనంతపురం పై కడప విజయం సాధించింది. తూర్పు గోదావరి పై శ్రీకాకుళం విజయం సాధించింది. నగరం పై గుంటూరు విజయం సాధించింది. చిత్తూరు పై ప్రకాశం విజయం సాధించింది. నెల్లూరు పై కృష్ణ విజయం సాధించింది. టేబుల్ టెన్నిస్ టీం ఈవెంట్ పురుషుల విభాగంలో విజేతలు మొదటి స్థానం విశాఖపట్నం రెండో స్థానం కృష్ణ, మూడో స్థానం ఈస్ట్ గోదావరి విజేతలుగా నిలిచారు. టేబుల్ టెన్నిస్ టీం ఈవెంట్ మహిళల విభాగంలో విజేతలు మొదటి స్థానం విశాఖపట్నం, రెండవ స్థానం కృష్ణ మూడవ స్థానం చిత్తూరు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలు సెట్విన్ సిఈవో మురళీకృష్ణ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

# న్యాయవాదిపై పోలీసుల దాడి విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**కడప లీగల్, మే 3, ప్రభాతవార్త:** కడప పట్టణంలోని ఐటీఐ సర్కిల్ వద్ద మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో కడప న్యాయవాదుల సంఘం ఎగ్జిక్యూటీవ్ మెంబర్, సీనియర్ న్యాయవాది సుబ్రమణ్యంపై తాలూకా ఎస్సై రామకృష్ణ మరో ఎస్సై తాహిర్ హుసేన్‌లు అమానుషంగా ఈడ్చుకెళ్లి అతన్ని కొట్టడం అమానుషమని కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీవీ రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి జాన్ కెనెడీలు తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేశారు. న్యాయవాది అని చెప్పినా కూడా పోలీసులు అమానుషంగా తోసుకుంటూ వెళ్లి లగేజీ ఆటోలో లాక్కెళ్లి వేయడం అమానుషం అని ఇందుకు నిరసనగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయస్థానాల్లో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు విధులకు బహిష్కరించాలని తీర్మానించడంతో బుధవారం న్యాయవాదులు విధులకు బహిష్కరించారు. న్యాయపరిరక్షణలో న్యాయవాదులు కీలక పాత్ర అని తెలిసినప్పటికీ న్యాయాన్ని రక్షించాల్సిన పోలీసులే న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గమని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో సమానంగా గౌరవ మర్యాదలు కోరే న్యాయవాదులపై ఈ విధంగా ప్రవర్తించడం పోలీసు అధికారులకు సమంజసమేనా అని వారు ప్రశ్నించారు. అలాగే పోలీసు స్టేషన్‌కు గతంలో వెళ్లిన న్యాయవాదులపై కొందరు పోలీసు అధికారుల ప్రవర్తన సరిగా లేదన్నారు. న్యాయవాది అని తెలిసినా కూడా కనీస గౌరవం పోలీసులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది సుబ్రమణ్యంపై అమానుషంగా ప్రవర్థించిన ఎస్సైలను తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎలాంటి నిరసనలకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. న్యాయవాదులపై అసభ్యకర పదజాలంతో దూషించి కూడా బైండోవర్ కేసులు పెట్టడం హిస్టరీ చార్ట్ తెరుస్తామని వేధించడం పోలీసు అధికారులకు పద్ధతి కాదని వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయవాదిపై దాడి చేసిన పోలీసు అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తికి, తదితర న్యాయమూర్తులకు వారు వినతిపత్రం సమర్పించారు.

సీనియర్ న్యాయవాది మృతి

కడప న్యాయవాదుల సంఘం సభ్యుడిగా ఉన్న ప్రభాకర్ మంగళవారం సాయంత్రం అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన సంతాప సూచికంగా బుధవారం న్యాయవాదులంతా విదులు బహిష్కరించి సంతాపం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది మృతి న్యాయవాదుల్లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల గౌరవవేతనం పెంపు


**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేసేవేతనాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.దాదాపు అయిదేళ్ళ తరువాత వీరి వేతనాలను పెంచారు.ఏఎన్ఎం, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్,స్టాఫ్ నర్సులకు 42శాతం నుంచి 43శాతం మధ్య వేతనం పెరుగుతుంది.వైద్యులు,కన్సల్టెంట్‌లు,ఎస్ఎన్‌సీయు డేటా మేనేజర్, డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్లు,ఆయుష్ మెడికల్ ఆఫీసరులు,అకౌంట్ అసిస్టెంట్‌లు, రిఫ్రిజరేటరు మెకానిక్‌లు,అటెండెంట్ క్లీనర్,డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్, డేటా అసిస్టెంట్, ఇతర కేటగిరిల వారికి 22శాతం నుంచి 23శాతం మధ్య వేతనాలు పెరిగాయి. పెరిగిన వేతనాలు మే నుంచే అమలయ్యే అవకాశముంది.ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.తిరుమల కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసారు.వీరిక వేతనాలు జాతీయ ఆరోగ్యమిషన్ కింద ఇచ్చే నిధుల నుంచే చెల్లిస్తున్నారు.2018లో వీరికి చివరిసారిఆ వేతనాల పెంపు జరిగింది.ప్రభుత్వం గత ఏడాది వీరి వేతనాల పెంపుకు నిర్ణయం తీసుకుంది.అయితే ఆర్థికశాఖలో ఇందుకు సంబంధించి కొర్రీలు పెట్టారు.వాటన్నింటిని క్లియర్ చేసి చివరికి ఉద్యోగులు డిమాండ్ మేరకు వారి వేతనాలను చెల్లిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# అవినాష్‌రెడ్డి అరెస్ట్ తథ్యం!

## - జగన్,భారతిలు సిబిఐ విచారణ ఎదుర్కోవాల్సిందే

## - మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్‌రావు జోస్యం

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 3 ప్రభాతవార్త:** దేశంలో ఎంత మంది సిఎంలు మద్దతిచ్చినా,లాబీయిస్టులు ఎందరో లాబీయిస్టులు విజయ్‌కుమార్ స్వామి లాంటివారు లాబీలు చేసినా అవినాష్‌రెడ్డి అరెస్ట్ అనేది తథ్యమని మాజీ ఎమ్మెల్యే,మాజీ ఆర్టీసీ చైర్మన్ గోనె ప్రకాష్‌రావు జోస్యం చెప్పారు.బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత,బీహార్‌కు చెందిన మాజీ కేంద్ర మంత్రి లల్లూ ప్రసాద్ యాదవ్ లాంటి వారే అవినీతికి పాల్పడి జైలు పాలవడం జరిగింది.అలాంటిది ఒక




ఎంపి అయిన అవినాష్‌రెడ్డి అరెస్టయి జైలుకెళ్లడం పెద్ద విషయం కాదన్నారు.వివేకా హత్యలో పాత్రదారులైన చాలా మందిని సిబిఐ అరెస్ట్ చేసింది.అందులో ఏ-7 గా ఉన్న అవినాష్‌రెడ్డి ఇప్పటికీ అరెస్ట్ కాబడలేదు.ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ చేసే విషయంలో దూకుడు ప్రదర్శించిన సిబిఐ,అవినాష్ విషయంలో ఎందుకు సంయమనం పాటిస్తుందో అర్థం కావడంలేదన్నారు.ఆధారాలన్నీ పక్కాగా ఉన్నా సిబిఐ అరెస్ట్ అతన్ని అరెస్ట్ చేయలేదంటే ఏవో కొన్ని పెద్ద శక్తులు అరెస్ట్ కాకుండా అడ్డుపడుతున్నాయి.కానీ కొన్ని రోజులు ఆలస్యం అయినా సరే అతని అరెస్టును ఏ శక్తీ అడ్డుకోలేదని,అరెస్ట్ అనివార్యమని ఆయన స్పష్టం చేశారు.2019 మార్చి 15వ తేదీ ఉదయం 4-30 గంటలకే వివేకా మరణించిన విషయం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి,భారతిలకు తెలిసిందన్నారు.అయితే ఏమీ తెలియనట్లు ఆరోజు సాయంత్రం 3 గంలకు పైన పులివెందుల వచ్చాడు.వివేకా ఎలా చంపబడ్డాడో తాను దగ్గరుండి మరీ చూసినట్లు గొడ్డలితో నరికి చంపారని చెప్పారు.ప్రపంచానికి తెలిసింది ఉదయం 7 గంటలకు పైన.కానీ ఈ విషయం 4-30 కే వీరిద్దకీ తెలిసింది.కావున సిబిఐ వీరిద్దరినీ విచారించక మానదన్నారు.దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రిపై లేనన్ని కేసులు జగన్‌పై ఉన్నాయని,బెయిల్ రద్దయితే జగన్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.తమ పాలనలో అవినీతికి చోటుండదని,ఎవరైనా అవినీతికి పాల్పడితే జైలుకు పంపుతామని జగన్,కేసిఆర్‌లు డాంభికాలు పలుకుతున్నా..ఇక్కడా,అక్కడా జరుగుతున్నదంతా అవినీతి పాలనేనని మండిపడ్డారు.దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రులు జగన్,కేసిఆర్‌లని,ఒకరికేమో ఎన్నికల అఫిడవిట్ ప్రకారం 510 కోట్ల ఆస్తులు ఉంటే..ఇంకో ఆయనేమో బిఆర్ఎస్ తరపున పోటీ చేసే వారందరికీ ఎన్నికల ఖర్చు పెట్టే స్థోమత ఉంది.

# కోడుమూరులో లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన జనం

## - సైకో పాలనకు చరమ గీతం పాడుదాం

## - జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కోడుమూరు, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర కోడుమూరు నియోజకవరగంలో బుధవారం రెండవ రోజు లోకేష్ పాదయాత్ర సాగింది. ఉదయం కోడుమూరు పట్టణం నుంచి మండలంలోని వెంకటగిరి,చిల్లబండ,ఎర్రదొడ్డి,అనుగొండ గ్రామాల మీదుగా పాదయాత్రను సాగించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన యువగళం పాదయాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు. పట్టణంలోని బుడగజంగాల ప్రజలు,చేనేత కార్మిక సంఘాలు, ఆర్యవైశ్యుల మహిళలు అంతా రోడ్లపైకి వచ్చి యువనేత లోకేష్‌ను కలుసుకున్నారు. పట్టణంలో ఎంతో కాలం నుంచి బుడగజంగాల ప్రజలకు జీవనం సాగిస్తున్నా తమకు కుల దృవీకరణ లేదని వారంతా లోకేష్‌కు మొరపెట్టుకున్నారు. ఈ మేరకు స్పందించిన లోకేష్ వచ్చేది మన ప్రభుత్వమే టీడీపీ పాలనలో బుడగ జంగాల సమస్యను పరిష్కరిస్తామని హామిచ్చారు. అదే విధంగా కోడుమూరు పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు లోకేష్‌కు ఎస్సీలకు చట్ట బద్దత కల్పించాలని వినతి పత్రం అందజేశారు. అంతే గాక పట్టణంలోని చేనత కార్మికులు కూడా వారి సమస్యలను విన్నవించేందుకు యువనేత దగ్గరకు వచ్చారు. కోడుమూరు మండలంలో దాదాపు 3వేల మంది చేనేత వృత్తిపై జీవనం సాగిస్తున్నా తమకు ఇక్కడ సొసైటీ లేదని గోడు వినిపించారు. ఈ విషయంపై లోకేష్ స్పందించారు. సైకో పాలనలో చేతి వృత్తులకు ఏలాంటి సంక్షేమం చూపడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాదయాత్రలో జనంతో మాట్లాడూతూ షాడో పాలనను సాగనంపేందుకు ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్యవైశ్యుల మహిళలు రోడ్లపైకి వచ్చి లోకేష్‌కు



హారతి పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర టీడీపీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా యువగళం నేత లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద పెట్టున టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇదే సర్కిల్ దగ్గర పట్టణంలోని యువ ముస్లింలు యువగళం నేతను కలుసుకున్నారు. వారి సమస్యలను యువనేతకు విన్నవించారు. ఆ తరువాత మండలంలోని వెంకటగిరి గ్రామానికి పాదయాత్రను సాగించారు. ఈ యాత్రలో భాగంగా వెంకటగిరిలో వెలసిన శ్రీగిడ్డాంజినేయ స్వామి సన్నిధిలో యువగళం నేత భక్తి శ్రద్దలతో పూజలు గావించారు. ఆ తరువాత చిల్లబండ, ఎర్రదొడ్డి, అనుగొండ గ్రామాల వరకు పాదయాత్రను సాగించారు. మండలంలోని ఆయా గ్రామాలలో సాగిన యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. మొదటి సారిగా ఈ ప్రాంతానికి వచ్చిన యువగళం నేతను చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చారు. లోకేష్‌ని కలిసిన వారంతా తమ గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి,ఆలూరు టీడీపీ ఇన్‌చార్జు కోట్ల సూజాతమ్మ,టీడీపీ నేతలు బిసి జనార్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు : కోడుమూరు మండలంలో రెండవ రోజున సాగుతున్న పాదయాత్రలో యువగళం నేతను రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.ఎస్ రాజు బృందం కలిసింది.

ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో దళితులపై వైకాపా ప్రభుత్వం దమనకాండను తుదముటించాలని లోకేస్‌కు విన్నవించారు. దళితులను హత్యలు,దౌర్జాన్యాలు, రౌడీయిజం,బెదిరింపులు చేస్తున్నా వీటిపై రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలుగా ఉన్న దళిత శాసన సభ్యులు వీటిపై నోరు మెదపడం లేదని వారు లోకేష్‌తో విన్నవించారు. ఈ మేరకు స్పందించిన యువనేత షాడో ముఖ్యమంత్రి పాలనను సాగనంపేందుకు దళిత ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ఆయేషా మీరా కేసులో మరోసారి విచారణ చేసిన సిబిఐ

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫార్మసీ విద్యార్ధినిపై అత్యాచారణ,అనంతరం హత్యా ఘటనపై సీబీఐ సుదీర్ఘ విరామం తరువాత విచారణ ప్రారంభించింది.అయేషా మీరా 2007 డిసెంబర్‌లో ఇప్పటి ఎన్టీఆర్ జిల్లా దుర్గా హస్టల్‌లో ఆశ్రయం ఉంటూ పట్టణంలోని నిమ్రా ఫార మ్మసీ కళాశాలలో బిఫార్మసీ చదువుతుంది.డిసెంబరు ఆఖరి వారం చివరిలో క్రిస్మస్ అనంతరం ఆమె తన బాత్‌రూమ్‌లో కట్టేసి,అత్యాచారం చేసిన స్దితిలో విగతజీవిగా ఉండి మరణించింది.ఈకేసులో అప్పటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొనేరు రంగారావు మనవడు కొనేరు సతీష్ ప్రమేయంపై అయేషా మీరా అనుమానం వ్యక్తం చేసింది.ఈ కేసులో అనేక మందిని పోలీసు విచారించింది.ఈ నేపథ్యంలో నందిగామ ప్రభుత్వ మహిళా కళాశాలల్లో ప్రవేశించి అక్కడ విద్యార్దులను భయబ్రాంతులకు గురిచేసిన నందిగామ శివారు వార్డులున్న అనాసాగరానికి చెందిన తాఫీ పని.చిల్లర దొంగతనాలు చేసే పిడతల సత్యంబాబును పోలీసులు పట్టుకున్నారు.ఈ కేసు విచారణ సందర్భంగా పిడతల సత్యంబాబు స్వచ్చంధంగా అయేషా మీరా హత్య కేసుతో సహా నందిగామలో వరలక్ష్మి అనే హస్టల్ వాచ్ ఉమెన్ హత్యకు.ఈ రెండు ఎంఘటనలకు ఇప్పుడు మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఒక యువతి, మరో గృహిణిలపై తాను దాడికి పాల్పడినట్లు అంగీకరించాడని పోలీసుల కథనం.ఇదే అంశంపై సత్యంబాబుపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసారు.విజయవాడ మహిళాలకు వ్యతిరేకంగా జరిగే నేరాల విచారణ కోర్టు అయేషామీరా కేసులో యావజ్జీవ కారాగార శిక్షణను విధించింది.నందిగామ కోర్టులో పాలిటెక్నికల్ కేసులోను,ఓ గృహిణి కేసులోను బాధితుల వాంగ్మూలం ఆధారం మూడేళ్ళ వరకు జైలుశిక్ష విధించింది.అంతకు ముందు సత్యంబాబుపై జైలు శిక్ష,నందిగామ కోర్టు విధించిన శిక్షను ఏకకాలంలో అనుభవించాలని



ఆదేశించారు.ఈ నేపథ్యంలో అయేషా మీరా కేసులో సత్యంబాబును అనా ్యయం ఇరికించారంటూ ప్రజాసంఘాల ఫిర్యాదు మేరకు హైకోర్టు విచారణ నిర్వహించింది.తగిన సాక్ష్యాధారాలు లేనందున సత్యంబాబు కేసును కొట్టివేసింది.దాంతో ఏడేళ్ళపై రాజమండ్రి జైలు శిక్షను అనుభవించిన సత్యంబాబును జైలు నుంచి విచారించారు.అనంతర పరిణామాలో అయేషామీరా హత్య కేసు సీబీఐకి అప్పగించారు.రెండేళ్ళకుపై సీబీఐ ఈ కేసును విచారిస్తుంది.తాజాగా సీబీఐ ఇబ్రహింపట్టణంలో అయేషా మీరా హత్యకు గురైన హస్టల్ వార్డెన్ విచారించింది విచారణ అనంతరం కోఠి లోని సిబిఐ కార్యాలయం నుండి వార్డెన్ వెళ్ళిపోయింది.. పిడతల సత్యంబాబును కోర్టు నిర్ధోషిగా తేలచ్చడంతో అసలు నిందితులను తేల్చే పనిలో సిబిఐ దర్యాప్తును వేగం చేసింది.ఇందులో భాగంగా ఆయేషా మీరా హస్టల్ వార్డెన్‌ను నాలుగు గంటల పాటు విచారణ జరపడం కీలక ప్రాధాన్యతను సంతరించుకుంది.

# టిడిపి అవినీతిని బయటకు తీస్తాం - ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వ హయంలో దారుణాతిదారుణంగా ఆర్దిక అరాచకత్వం చోటు చేసుకుందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.అమరావతి పేరుతో భారీ అవినీతి జరగిందన్నారు.సిట్ దర్యాప్తుతో మరిన్న వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పారు.కచ్చితంగా ఆధారాలతో సహా ఈ నేరాలు నిరూపితమవు తాయన్నారు. నేరస్తుల అరెస్ట్‌లు జరుగు తాయన్నారు. సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ విజయం దక్కిం దనా్నరు.ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ విధాన పరమైన నిర్ణయాలతో రాష్ట్రానికి నష్టం కలిగిస్తే తప్పేనన్నారు.గతంలో జరిగిన తప్పులను తప్పకుండా సమీక్ష చేయాల్సిందేనన్నారు. రాష్ట్ర సంపదకు నష్టం కలిగించే కుట్రలను బయటకు తీస్తామన్నారు.టీడీపీ హయంలో తప్పుచేయక పోతే వారికి భయం ఎందుకన్నారు.చంద్రబాబు ఈ మధ్య నీతి కబుర్లు మాట్లాడుతున్నారన్నారు.ఆయనంత అవినీతిపరుడు లేడన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలోను చంద్రబాబు హస్తం ఉందని సజ్జల అభియోగించారు. అమరావతి పేరు చెప్పి దోచుకోవాలనుకున్నారన్నారు. అరచేతిలో స్వర్గం చూపించి రైతులను మోసం చేసారన్నారు. తాత్కాలిక నిర్మాణాల్లోను అవినీతికి పాల్పడ్డారన్నారు.టీడీపీ హయంలో దేశంలోనే అతి పెద్ద భూ కుంభకోణం జరిగిందన్నారు.తప్పు చేయకపోతే స్టేకోసం కోర్టులకు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు.టీడీపీ సహా చంద్రబాబు ముఠాకు ఎందుకంత బయమన్నారు.టీడీసీ హయంలో అక్రమాలపై సిట్ ఏర్పాటు జరిగిందన్నారు.

సిట్ దర్యాప్తుపై స్టే తెచు ్చకుంటే అందులో ఏదో మతలబు ఉన్నట్లేనన్నారు.టీడీపీ నేతల్లో ఒక వైపు బయం, మరో వైపు అహంకారం కనిపిసోమ్తుందన్నారు. సిట్ ఏర్పాటు కక్ష సాధింపు కానే కాదన్నారు,.చంద్రబాబు క్షుద్ర రాజకీయాలను జనం గమనిస్తున్నారన్నారు.సీఎం జగన్‌పై ఎన్ని విష ప్రచారాలు సాగించిన జనం నమ్మరన్నారు. ప్రభుత్వానికి లభిస్తున్న ఆదరణ గమనించి చంద్రబాబు అక్కసుతో వ్యవహరిస్తున్నారన్నారు.

# ఆర్-5 జోన్ అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తీర్పు రిజర్వు

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:**సీఆర్డీఏ పరిధిలోని అమరావతి ఆర్-5 జోన్ అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు ముగిసాయి.అమరావతి రైతులు, ప్రభుత్వం హైకోర్టు ధర్మాసనం వాదనలు విన్న తరువాత ఈ అంశంపై తీర్పును రిజర్వులో ఉంచింది.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం ఇస్తామని వెల్లడించింది. రాష్ట్రంలో సీర్డీఏ పరిధిలోని ఏ ప్రాంతానికి చెందిన పేదలకైనా రాజధాని అమరావతిలో 1134 ఎకరాల్లో ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు గుంటూరు(550,65 ఎకరాలు), ఎన్టీఆర్(583.93) జిల్లా కలెక్టర్లుకు భూబదలాయింపు నిమిత్తం సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతిని ఇస్తూ పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఈ ఏడాది మార్చి31 జీవో 45 జారీ చేసారు.ఆ జీవోను సవాలు చేస్తూ రాజధాని ప్రాంత రైతులు యు.శివయ్య,కె.రాజేశ్, బెజవాడ రమేశ్‌బాబు, ఆలూరి రాజేశ్ కుర్రా బ్రహ్మ, కట్టా రాజేంద్రనాథ్ హైకోర్టులో వేర్వేరుగా హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసారు.ఆయా పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం ఈ అంశంపై హైకోర్టు వాదన ప్రతి వాదనలు విన్నది,విచారణ ముగించినట్లు ప్రకటించింది.తీర్పును రిజర్వ్ చేసినట్లు వెల్లడించింది. రాజధానిలో పేదలకు భూములు కేటాయించడం వలన సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని,ఇతర సమస్యలు వస్తాయని కొందరు రైతులు బహిరంగంగానే అభిప్రాయాలు వెల్లడించారు.కొందరు ఇతర ప్రాంతాల రైతులకు ఇక్కడ భూములు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు.ఈ క్రమంలో రైతులు ఆర్-5 జోన్ అంశంపై హైకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు కోరారు.ఇందుకు హైకోర్టు నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.అక్కడ పేదలకు ఎందుకు భూములు ఇవ్వకూడదని రైతులను ప్రశ్నించింది.హైకోర్టులో కేసు విచారణలో ఉండగా సుప్రీం కోర్టుకు రావడంపై ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో రైతులు సుప్రీం కోర్టులో తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు: సిఎం జగన్



**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందు తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.తడిసిన వానలకు దెబ్బతిన్న వ్యవసాయ ఉత్పత్తులకు కచ్చితంగా కొనుగోళ్ళు చేస్తామనే భరోసాను రైతులకు కల్పించాలన్నారు.పంట నష్టానికి సంబంధించి అంచనాలు సిద్ధం చేయాలని,వారికి తక్షణం నష్ట పరిహారం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సీఎం జగన్ బుధవారం పూర్తి బిజీ షేడ్యూల్‌లో ఉన్నప్పటికి అకాల వర్షాలు,పంటనష్టం,రైతుల ఇబ్బందిపై ఆయన వర్చువల్‌గా అధికారులతో సహాయక కార్యక్రమాలపై సమీక్షను నిర్వహించారు. రాష్ట్రంలో అకాలవర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా వర్షాలు పడ్డాయి.దీంతో మిర్చి తదితర వాణిజ్యపంటలకు అనుహ్యంగా నష్టం వాటిల్లింది.రైతులు ఈ పరిస్థితితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.భారీవానలు కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పార్వతీపురం మన్యం, అనకాపల్లి,అల్లూరి సీతారామరాజు,కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు,సత్యసాయి,అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ పడ్డాయి,వీటి ప్రభావం వ్యవసాయరంగంపై ఉంది.పలు చోట్ల పిడుగులు పడటంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలతో పాటు,కొన్ని చోట్ల భారీవర్షాలు పడ అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.కీలకంగా వడగళ్ళ వానలు,పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఆ శాఖ వెల్లడించింది.ఈ నేపధ్యంలో ఇప్పటికే వర్షాల వలన దెబ్బతిన్న పంటలు,ఆయా ప్రాంతాలకు వానల వలన కలిగిన నష్టాన్ని సీఎం జగన్ అధికారులతో సహాయ కార్యక్రమాల సమీక్షలో అడిగి తెలుసుకున్నారు.రైతులకు మన ప్రభుత్వం అన్ని సమయాల్లోను సహాయంగా ఉంటుందన్నారు.రైతుల సంక్షేమ విషయంలో మనం అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న పంటలప మొదలైన ఎన్యూమరేషన్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.వెంటన నివేదికను సంబంధిత నివేదికను ఖరారు చేయాలన్నారు.ఈ నెలల్లోనే మనం ఖరీఫ్ సీజన్ కన్నా ముందే వైఎస్సాఆర్ రైతు భరోసా ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తున్నామన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేలా ఇన్‌పుట్ సబ్సిడీ జారీకి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.నష్టపోయిన రైతుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించి సామాజిక తనిఖీ పూర్తి చేయాలన్నారు.మార్చి నెలలో కురిసిన వర్షాలకు సంబంధించి ఇప్పటికే పంట నష్టం అంచనాలు తయారు చేసామని సీఎం జగన్ సమావేశంలో తెలిపారు.తాజా వానలకు సంబంధించి అలెర్ట్‌గా ఉండాలని సీఎం జగన్ అన్నారు..పంట నష్టం అంచనాపై ఎన్యుమరేషన్ చురుగ్గా జరాలన్నారు.అకాల వానలు,పిడుగుపాట్లు తదితర కారణాలతో ఎక్కడైన ఆస్తినష్టం జరిగినా,రోడ్లు దెబ్బతిన్నా అధికారులు స్పందించాలన్నారు.స్థానికంగా అధికారులు ఈ అంశాలపై శ్రద్ధ పెట్టాలన్నారు.విద్యుత్తు సరఫరా అంశంలో దృష్టి కేంద్రీకరించాలన్నారు.మురుగునీటి పారుదల వ్యవస్థ,ఇతర ఇబ్బందికర అంశాలపైన దృష్టి ఉండాలన్నారు.వానలు కురిసే అవకాశాలు ఇంకా ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతున్నందున ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

# విజయవాడ-హైదరాబాద్ రహదారిపై ప్రమాదం

## లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు -24 మందికి గాయాలు



సీటులోనే చిక్కుకుపోయిన బస్‌డ్రైవర్‌ను బయటకు తీస్తున్న పోలీసులు.

**జగ్గయ్యపేట, మే 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని చిల్లకల్లు పెట్రోల్ బంక్ సమీపంలో హైవే-65పై బుధవారం ఉదయం ప్రమాదం జరిగింది. ముందున్న వాహనాన్ని క్రాస్‌చేస్తుండగా ఎదురుగావున్న లారీని బస్సు ఢీకొనటంతో ప్రమాదం జరిగింది. దాదాపు 40 మంది ప్రయాణీకులతో వెళ్తున్న బస్సు లారీని ఢీ కొనటంతోనే డ్రైవర్ సీటు భాగం మొత్తం శిధిమైంది. సీటులో చిక్కుకుపోయిన డ్రైవర్ కాలు ఇరుక్కొని తీవ్రగాయాలు కాగా అతడ్ని వెలికి తీసేందుకు పోలీసులు దాదాపు రెండు గంటలపాటు శ్రమించారు. ఈప్రమాదంలో 24 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే సిఐ జానకీరామ్, చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాదు జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. ప్రధమ చికిత్స అనంతం ఐదు అంబులెన్స్‌లో క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ స్థానికంగా లేకపోయినా ప్రభుత్వ వైద్యాధికారులను అప్రమత్తంచేసి, తన పిఏ తోట సుధాకర్‌ను సంఘటన స్థలానికి పంపి క్షతగాత్రులకు సేవలందింపజేశారు. ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు, డ్రిల్లింగ్ ఖాజా కూడా గాయపడిన వారికి వైద్యశాలలో ప్రధమ చికిత్స వేగవంతంగా జరిపేందుకు కృషిచేశారు. డిసిపి వి అజిత, నందిగామ ఏసిపి జనార్ధన్ నాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించి సిఐ జానకీరామ్, ఎస్ఐ దుర్గాప్రసాద్ ద్వారా ప్రమాదం జరిగిన తీరుతెన్నుల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డిసిపి వి అజిత, నందిగామ ఏసిపి జనార్ధన్ నాయుడు వేదాద్రి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి 4వ తేదీ రాత్రి జరుగనున్న శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి తిరుక్కళ్యాణ వేడుకలకు ఏర్పాటుచేసిన బందోబస్తును పరిశీలించారు. భక్తులకు సౌలభ్యాలు కల్పించటం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్థానికాధికారులకు పలు సూచనలిచ్చారు.

# డ్రైనేజి, విద్యుత్ వ్యవస్థను మెరుగుపరచాలి

## - వైపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సురేష్

**యర్రగొండపాలెం, మే 3, ప్రభాతవార్త** ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి తమ ఇంటి ముంగిటకు అన్ని శాఖలకు చెందిన అధికారులను పంపుతున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని సచివాలయం-2 పరిధిలోని ఇందిరానగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వై.ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు ఏమేరకు లబ్ధిపొందారు, ఇంకా ఏమైన అవసరం ఉందా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇందిరా నగర్‌లోని ప్రజలు డ్రైనేజిలో నిళ్ల వెల్లడం లేదని మంత్రి ముందు విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన మంత్రి సురేష్ ఇందిరానగర్‌లో డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచాలని అలాగే విద్యుత్ సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడి , మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, సర్పంచ్ అరుణబాయి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, నాయకులు, అధికారులు ఎ పాల్గొన్నారు.



లబ్దిదారులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

# కర్ణాటకలో కాంగ్రెస్ వైపు ప్రజల చూపు

## - దేవనహళ్లి ప్రచారంలో పిసిసి కోచైర్మన్ చిట్టిబాబు

**తిరుపతి,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని, కర్నాటక ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించడానికి సిద్దంగా ఉన్నారని ఏపి పిసిసి ఎస్సీ సెల్ విభాగం కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు తెలిపారు. కర్నాటక రాష్ట్రం దేవనహళ్ళి నియోజకవర్గంలో ఎన్నికల పరిశీలకుడుగా ఉన్న చిట్టిబాబు ఆ ప్రాంతంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. అక్కడ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీకేంద్రమంత్రి కెహెచ్ మునియప్ప విజయం కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. ప్రజలు కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోపై విశ్వాసంతో ఉన్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఆ రాష్ట్రప్రజలు సిద్ధమైపోయారని అన్నారు.

# ఎవరెస్ట్ పర్వతం బేస్ క్యాంపు ఛేదించిన శ్రీనివాస్

## - చిరకాల స్వప్నం నెరవేరడంతో అవధుల్లేని ఆనందం



**శంఖవరం, మే 3, (ప్రభాతవార ):** పర్వాతారోహణ చేయడమంటేనే ప్రాణాలను లెక్కచేయకుండా తన లక్ష్యాన్ని ఛేధించాలనుకునే వారికి మాత్రమే సాధ్యమయ్యే కార్యసాధన. దీనిలో ఆనందం, అనుకోని ప్రమాదాలు, థ్రిల్లింగ్ కలగలిపి అనుభవించే అనుభూతి కూడా ఉంటుంది. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలోని వంగపల్లిపేటకు చెందిన కానూరు శ్రీనివాస్ ప్రస్తుతం శంఖవరం మండలంలోని కత్తిపూడి శివారున చేందుర్తి పరిధిలో గల దొడ్ల డెయిరీలో విధులు నిర్వహిస్తున్నాడు. తన చిన్ననాటి నుండి పర్వతారోహణ చేయాలనే కోరిక శ్రీనివాస్‌లో బలంగా ఉండేది. ఈ కోరికకు తాను ఉద్యోగం చేస్తున్న దొడ్ల డెయిరీ ప్రోత్సాహం లభించడంతో తనకు ఎన్నాళ్లగానో స్వప్నంగా మిగిలిపోయిన పర్వతారోహణ కార్యరూపం దాల్చింది. దీనితో 6 నెలల పాటు కొన్ని వ్యాయామాలు చేయడం, కొంతమంది సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకున్నారు. గత నెల ఏప్రిల్ 16న ఎవరెస్ట్ పర్వతంపై 5364 మీటర్ల దూరంలో గల బేస్ క్యాంప్‌కు చేరుకుని, మన భారతీయులు గర్వపడేలా మన మువ్వెన్నెల జాతీయ జండాను ప్రదర్శించి, శ్రీనివాస్ తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు. తన చిన్ననాటి నుండి కన్న స్వప్నం నెరవేరడంతో శ్రీనివాస్ అవధుల్లేని ఆనందం వ్యక్తం చేశారు. ఎవరెస్ట్ పర్వతం బేస్ క్యాంపు ఛేధించిన శ్రీనివాస్‌ను బుధవారం తాను విధులు నిర్వహిస్తున్న దొడ్ల డెయిరీ యాజమాన్యం, ప్లాంట్ మేనేజర్ ఎల్ నదాశివరావు, హెచ్ఆర్ మేనేజర్ ఎ సుధాకర్, డెయిరీ సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ నెల 13,14 తేదీల్లో జర్నలిస్టులకు ఉచిత హెల్త్ క్యాంపు

## రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి

**విజయవాడ,మే 3 ,ప్రభాతవార్త ప్రతినిధి:**పభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా అహర్నిశలు శ్రమించి,విధులు నిర్వహించే జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనే సదుద్దేశ్యంతో వైద్య ఆరోగ్య శాఖ సమాచార పౌర సంబంధాల శాఖల సంయుక్త సౌజన్యంతో అక్రిడేటెడ్ జర్నలిస్టుతలు వారి కుటుంబ సభ్యులు మే 13,14 తేదీల్లో రెండు రోజుల పాటు హెల్త్ క్యాంపు నిర్వహించి, ఉచితంగా వైద్య సేవలందించనున్నామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శిబిరం గురించి సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని,ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు,ఆరోగ్యశ్రీ సిఈఓ హరిందర్ ప్రసాద్‌లతో తాను కూడ పాల్గొని పలుమార్లు సమీక్షలను నిర్వహించిన అనంతరం రెండు రోజుల పాటు మెడికల్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అక్రిడేటెట్ జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు ప్రముఖ ఆస్పత్రులకు చెందిన అనుభవజ్ఞులైన వైద్య బృందంచే విజయవాడ లోని లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. హెల్త్ క్యాంపులో సేవలు పొందాలనుకునే అక్రిడేటెట్ జర్నలిస్టులు తమ వివరాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరుస్తూ ఈ నెల 10వ తేదీ లోగ హెచ్‌టిడిపిఎస్//ఎఫ్ఓఆర్ఎస్ఎస్.జిఎస్ఇ/ యుఇకెడిఎక్స్ 4ఎఫ్‌జెడ్‌జి7వైయుజిబిఎన్ఎస్ 7 లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.వైద్య సేవల కోసం అక్రిడేటెడ్ జర్నలిస్టులు తమతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.మే 10వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ప్రముఖ ఆస్పత్రులకు చెందిన వైద్య బృందచే వైద్యసేవలు అందిస్తారు.ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో 17 రకాల వైద్య పరీక్షలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చేస్తారు. క్యాంపుకు వచ్చే కొత్తగా అక్రిడేటేషన్ పొందిన జర్నలిస్టుల కోసం,క్యాంపు లోనే హెల్త్ కార్డులిచ్చేలా డెస్క్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు.ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

# సామాజిక సమన్యాయం వైసీపీకే సాధ్యం

**మాచర్ల, మే 3 ప్రభాతవార్త:** రాజకీయంగా, సామాజికంగా ప్రతి వర్గానికి సముచిత స్థానం కల్పిస్తూ సమన్యాయం పాటించడం వైసీపీకే సాధ్యమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని 27వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాలను సమన్యాయంతో చూస్తూ వారిని ఆర్ధికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లోనూ వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ ఛైర్మన్ కిషోర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మదార్‌సాహెబ్, సుబానిసాహెబ్, అబ్దుల్ జలీల్, మస్తాన్, యాసిన్, ముస్తఫా, రెహమాన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



**దివ్యాంగులకు ట్రైమోటారు సైకిళ్ల పంపిణీ**

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పీఆర్కే చేతుల మీదుగా దివ్యాంగులకు ట్రైమోటారు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. సంక్షేమ పథకాల్లో పేదలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కేను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ మల్లుస్వామి, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయపథంలో నడిపిస్తాయి

**రెంటచింతల, మే 3 ప్రభాతవార్త:**



సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయపథంలో నడిపిస్తాయని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మిట్టగుడిపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుతాయన్నారు. అనంతరం గ్రామంలోని జగనన్న పాలకేంద్రం, వైఎస్ఆర్ క్లినిక్ నూతన భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పూజల రామయ్య, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, జడ్పీ వైస్ ఛైర్మన్ నర్సిరెడ్డి, ఏఈలు పాశం శ్రీనివాసరెడ్డి, నరేంద్రరెడ్డి, ఏవో బ్రహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కరరెడ్డి, గొట్టం నాగిరెడ్డి, ఎంపీడీవో గౌసియాబేగం, గొట్టం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలి** ప్రతి ఒక్కరూ కక్షలను వదిలేసి ఆధ్యాత్మిక బావాలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మిట్టగుడిపాడులో రూ. 70 లక్షలతో బుధవారం నిర్వహించిన వివిధ దేవతా విగ్రహాల ప్రతిష్ఠలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో అందరూ ఐక్యమత్యంతో ఉండాలన్నారు. శ్రీనాగేశ్వరస్వామి, శ్రీవీరాంజనేయస్వామి ఆలయాల్లో గణపతి, ఒంటె వాహనం, శిఖరం, పార్వతిదేవి, సుబ్రహ్మణ్యేశ్వర, చండీశ్వర, నందీశ్వర విగ్రహాలను పూజారులు శర్మ, నరసింహమూర్తిలు శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గొట్టం నాగిరెడ్డి, సర్పంచ్ గొట్టం ప్రమీలా గురవారెడ్డి, సుబ్బారెడ్డి, దోర్నాల బంగారురెడ్డి, లక్ష్మారెడ్డి, అంకిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మజా నాసరరెడ్డి, షేక్ సైదా, మస్తాన్, చిన లక్ష్మయ్య, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పు టిడిపికి చెంపపెట్టు

**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఏపి హైకోర్టు ఇచ్చిన స్టేని కొట్టివేయడం టిడిపికి చెంపపెట్టులాంటిదని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అమరావతి రాజధాని విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విచారణకు సిట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నుంచి ఆ పార్టీ నాయకుల వరకు వారి అవినీతిని వెలికితీసేందుకు విచారణలు చేపడితే స్టేలు తెచ్చుకోవడం ఆ పార్టీ అధినేతకు, నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను విచారణను అడ్డుకొనేందుకు టిడిపి హైకోరుటను ఆశ్రయించి స్టే తెచ్చుకొందన్నారు. హైకోర్టు ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు హైకోర్టు ఇచ్చిన స్టేను కొట్టివేయడం, కేసును మెరిట్ ప్రకారం విచారించాలని చెప్పడం శుభపరిణామమన్నారు. టిడిపిపై అవినీతి ఆరోపణలు వస్తే వాటిని ఎదుర్కొని సచ్చీలతను నిరూపించుకోవాల్సి ఉండగా ఆ పార్టీ నాయకులు స్టేలు తెచ్చుకొని దొరల్లా తిరుగుతూ ప్రజలకు ఏమని సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. అమరావతి రాజధాని విషయంలో సింగపూర్, టోక్యో, లండన్ లా రూపుదిద్దుతానని చెప్పి ప్రజలను చంద్రబాబునాయుడు మోసం చేశారన్నారు. రాజధాని నిర్మాణానికి రెండు వేల ఎకరాలు సరిపోతాయని, అయితే టిడిపి నాయకులు మాత్రం 50వేల ఎకరాలు సేకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు పేదల భూములను అక్రమంగా లాక్కున్నారన్నారు. దళితుల భూములు, ఎసైండ్ భూములను కూడా అతి తక్కువకు కొనుగోలు చేసి తమ పేర్లపైకి మార్చుకొని పెద్ద ఎత్తున లాభాలను ఆర్జించారన్నారు. వాస్తవాలు చెప్పే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు లేదన్నారు. జగన్ ప్రవేశపెట్టి పథకాలపై మాట్లాడే దమ్ములేక జగన్‌పై, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మైనింగ్ డాన్ ధూళిపాళ్ళ మైనింగ్‌పై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాడిరైతులను అడుగడుగునా మోసం చేసిన ఘనత ధూళిపాళ్ళదేనన్నారు. పాడి రైతులకు చెల్లించాల్సిన బోనస్‌ను, డీవీసి ట్రస్టుకు మళ్ళించి వైద్యశాల నిర్మాణం చేసి పెద్ద ఎత్తున లబ్ది పొందుతున్న వ్యక్తి నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలులో అక్రమ మైనింగ్‌కు పాల్పడిందెవరంటే ధూళిపాళ్ళ అని ఏ చిన్న పిల్లాడిని అడిగినా చెప్తారన్నారు. టిడిపికి నిజాయితీ ఉంటే వారిపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కొని నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రం విభజన అయ్యాక అభివృద్ధి చేయడంలో టిడిపి పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. విడిపోయిన రాష్ట్రానికి పూర్తిస్థాయిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత జగన్మోహనరెడ్డిదన్నారు. రాజధాని నిర్మాణానికి, విడిపోయిన రాష్ట్రాభివృద్ధికి గట్టి పునాదులు వేస్తున్న ఘనత జగన్మోహనరెడ్డిదేననా న్నరు. తాము చేసిన అభివృద్ధిని వివరించేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నామని, అదే విధంగా 2014-2019 టిడిపి చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల వద్దకు వెళ్ళి చెప్పే దమ్ము వారికుందా..?అని ప్రశ్నించారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు బొద్దులూరి రంగారావు, అమిరినేని సాంబశివరావు, యందేటి వెంకట సుబ్బయ్య, దేవరకొండ గోపి, దేగల శ్రీరామమూర్తి, మల్లెల రాజు, షేక్ నయీంబాషా, షేక్ సుబాని, ప్రగడ వీరభద్ర బాలాజి, రుద్రపాటి ఆదిశేషు, గూడవల్లి గంగాధరరావు, ఆరేటి మధు, రమేష్, మూకిరి అనీలకుమారి, షేక్ షర్మిల, మోపర్తి ప్రమీల, భవనం వంశీరెడ్డి తదితరులున్నారు.



# ప్రతి ఇటికి నీటి కుళాయి ఏర్పాటు చేస్తాం

**మాచవరం మే 3 ప్రభాతవార్త:** అందరూ ధైర్యంగా ఉండండి.. రానున్నది మన ప్రభుత్వమే.. అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుదాం అని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని గంగిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్వహించిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ.. ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యరపతినేని ముందుకు సాగారు. గ్రామానికి వచ్చిన యరపతినేనికి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. యరపతినేని మాట్లాడుతూ రానున్నది టీడీపీ ప్రభుత్వమని, అధికారంలోకి రాగానే ఇంటింటికి నీటి కుళాయి ఏర్పాటు చేస్తామని అన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి మినహా ఎక్కడా అభివృద్ధి కనపడడం లేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. నియోజకవర్గంలో తెలంగాణ మద్యం, గుట్కాలు విచ్చలవిడిగా అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారపార్టీ నేతల అక్రమార్జనకు అధికారులు తోడుగా నిలుస్తున్నారన్నారు. ఇంకెంతో కాలం ఈ అక్రమాలు జరగవన్నారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు ఏర్పాటు చేస్తామన్నారు. పల్లెలను ప్రగతిపథంలో నడిపిస్తామన్నారు. ప్రతి గ్రామానికి సుందరంగా తీర్చిదిద్దుతామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ వెంకట్రావు, మల్లయ్య, ఎడ్లపల్లి రామారావు, ప్రసాద్, యారసి నరేంద్ర, రాంబాబు, రాయల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.



## నాసిరకం మెటీరియల్ వాడడం వల్లే గోడ కూలింది

**పొన్నూరు,మే 3,ప్రభాతవార్త:** నాసిరకం మెటీరియల్ వాడకం వల్లే 26వ వార్డులో నిర్మాణంలో ఉన్న డ్రెయిన్ గోడ కూలిందని మాజీ కౌన్సిలర్ షేక్ సిలార్ బాషా అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిర్మాణంలో ఉన్న సైడ్ కాలువ పడిపోవడంపై వైకాపా నాయకులు సమర్థించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. గోడపడితే కాలువ వాల్ ఆ ప్రాంతంలోనే పడిపోతుంది కానీ 80మీటర్లు కూలిపోతుందా..? అని ప్రశ్నించారు. నాసిరకం మెటీరియల్ వాడారు అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. అక్కడ గడ్డలు కట్టిన సిమెంట్ బస్తాలు, నాసిరకం డస్ట్ కలిపిని మెటల్, తక్కువ గేజి వాడిన ఐరన్ రాడ్సు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కాంట్రాక్టర్లను కాపాడేందుకు ఎమ్మెల్యే అనుచరులతో అసత్యాలను ప్రచారం చేస్తున్నారన్నారు. మునిసిపల్, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకుండా వాలంటీర్ల పర్యవేక్షణలో పనులు చేపడితే ఇలాగే ఉంటాయన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు చిత్తశుద్ధి ఉంటే పురపాలక సంఘంలో జరిగే రోడ్లు, సైడ్ కాలువలు, బిల్డింగ్స్‌పై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సమావేశంలో పఠాన్ అహ్మద్‌ఖాన్, అనిశెట్టి వీరబాబు, జంగం విజయకుమారి, ఎండి గౌస్, అలపర్తి చంద్రమోహన్, ఎరసాని శ్రీరామమూర్తి, ఆకుల సాంబశివరావు, తానికొండ లక్ష్మీనారాయణచౌదరి షేక్ బాజిసాహెబ్, పిన్నమనేని కోటేశ్వరరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లక్నో వర్సెస్ చెన్నై జట్ల మ్యాచ్ రద్దు

## అకాల వర్షంతో చెరొక పాయింట్‌తో సరి




**లక్నో:** ఐపిఎల్ 2023సీజన్‌లో 45వ మ్యాచ్‌గా జరిగిన లక్నో పోరు అర్థాంతరంగా ముగిసింది. చెన్నై సూపర్‌కింగ్స్, లక్నోసూపర్‌జెయింట్స్ జట్లమధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. బుధవారం సాయంత్రం ఈ మ్యాచ్‌మొదలుకావడమే వర్షం కారణంగా ఆలశ్యంగా మొదలయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో ఇన్నింగ్స్ పూర్తికావడా నికి నాలుగు బం తులు ఉండగా 19.2 ఓవర్లవద్ద వరుణుడు మరోసారి ఎంట్రీ ఇచ్చాడు. దీనితో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేసారు. తర్వాతకూడా మ్యాచ్ నిర్వహించేపరిస్థితి లతేకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను పూర్తిగా రద్దుచేస్తు న్నట్లు ప్రకటించారు. ఐపిఎల్ చరిత్రలో వర్షం కారణంగా రద్దయిన అతికొద్దిమ్యాచ్‌ల్లో ఈ మ్యాచ్‌కూడా చేరింది.

ఈ మ్యాచ్‌కు ముందువరకూ చెన్నై 9 మ్యాచ్‌లు ఆడి ఐదింట విజయం సాధించి పాయింట్ల పట్టికలో నాలుగోస్థానంలో ఉంది. లక్నోపైనెగ్గి 12 పాయింట్లతో రెండోస్థానానికి రావాలనిచూసింది. మ్యాచ్ రద్దయి ఒక్కపాయింట్ రావడంతోమూడోస్థానానికి చేరింది. అటు లక్నోకూడా మూడోస్థానంనుంచి రెండోస్థానానికి ఎగబాకింది. గుజరాత్ టైటాన్స్ 12పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా లక్నో, చెన్నై సూపర్‌కింగ్స్ చెరొక 11 పాయింట్లతో వరుసగా రెండుమూడుస్థానాల్లోకొనసాగుతున్నాయి.

మ్యాచ్‌కు ముందువరకూ పది పాయింట్లతో రెండోస్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ నాలుగోస్థానంలోకి పడిపోయింది.ముంబై పంజా బ్‌మధ్య నేడు జరుగుతున్న రెండో మ్యాచ్‌లో పంజాబ్ విజయం సాధిస్తే ఆ జట్టు 12 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకే అవకాశం ఉంటుంది.



# కాల్‌గర్ల్స్‌తో షమీ కాలక్షేపం

## షమీభార్య హసీన్ జహాన్ ఆగ్రహం

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్‌పేసర్ మహ్మద్‌షమీపై ఆతడిభార్య హసిన్‌జహాన్ మరోసారి సంచలన ఆరోపణలుచేసారు. షమీ తనను కట్నం డిమాండ్‌చేసాడని, ఆతడికి వేశ్యలతో వివాహేతర సంబంధాలున్నాయని ఆమె ఆరోపించారు. ఇప్పటికీ ఆతడు వేశ్యలతో గడుపుతున్నాడని ఆమె ఆరోపించింది. షమీ అరెస్టు వారంట్‌పై స్టే ఎత్తివేయాలని ఆమె దాఖలుచేసిన పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు కొట్టివేసింది. దీనితో తనభర్తపై మరిన్ని ఆరోపణలుచేసిన ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్‌పిటిషన్ దాఖలుచేసారు. షమీ జహాన్‌మధ్య సంబందాలు దెబ్బతిన్నాయి. షమీపై గృహహింసకేసు పెట్టిన హసన్ ఆతడికి ఇతరస్త్రీలతో సంబంధాలున్నాయని ఆరోపించారు. దీనితోకోల్‌కత్తా పోలీస్ ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ షమీని ప్రశ్నించింది. తర్వాత ఆతడిపై అరెస్టు వారంట్ జారీ అయింది. తనపై హసిన్‌చేసిన ఆరోపణలు షమీ ఖండించారు. 2019సెప్టెంబరులోసెషన్స్‌కోర్టు అరెస్టు వారంట్‌తోపాటుక్రిమినల్ విచారణపైనా స్టే విధించిందని చెప్పాడు. దీనితో హసిన్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. అక్కడా ఆమెకు బ్రేక్‌పడింది. ఈసారి సేఉప్రీం కోర్టుకువెళ్లింది. షమీ కట్నం కావాలని డిమాండ్‌చేసాడని, వేశ్యలతో సంబందాలుపెట్టుకున్నాడని, ముఖ్యంగా బిసిసిఐ పర్యటనల సమయంలో ఆతడు వేశ్యలతోగడిపాడని తాజాగా ఆరోపించింది. నెలకు పదిలక్షలు భరణం చెల్లించాలని ఆమె కోర్టునుకోరారు. కాని కోర్టు మాత్రం ప్రతినెలా రూ.1.30 లక్షలు భరణంగా చెల్లించాలని షమీని ఆదేశించింది. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న షమీ ఇప్పటివరకూ తొమ్మిది మ్యాచ్‌లు ఆడి14 వికెట్లుతీసిపర్పుల్‌క్యాప్‌అందుకున్నాడు. ఢిల్లీకేపిటల్స్ మ్యాచ్‌లో షమీ 4వికెట్లుతీసాడు.



# కోహ్లీ వర్సెస్ గంభీర్

## జరిమానా సరిపోదు.. శిక్ష పడాల్సిందే

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్

**న్యూఢిల్లీ:** గౌతమ్ గంభీర్, విరాట్‌కోహ్లీ మైదానంలోచేసిన హల్‌చల్ సోషల్‌మీడియాలో పదేపదే వైరల్ అయింది. దీనితో ఐపిఎల్ నిబంధనలమేరకు వారిద్దరికి మ్యాచ్‌ఫీజులో 100శాతం కోత విధించారు. విరాట్‌కు కోటిరూపాయలకుపైగాను, గౌతమ్ గంభీర్‌కు 25 లక్షలవరకూ జరిమానాపడింది. ఈక్రమంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. సీనియర్లుప్రవర్థించిన తీరు ప్రపంచానికి ఏం చెపుతామనుకున్నారని ప్రశ్నించాడు. ఇలాంటి సంఘటన జరిగినపుడు కేవలం జరిమానాతో సరిపెట్టడం సరైందికాదని కఠిన శిక్ష విధించాలనిసూచించాడు. లక్నో ఆర్సీబీ మ్యాచ్ లైవ్ చూడలేదని, వాగ్వాదం మాత్రం విజువల్స్ చూసానని ఇలాంటివి క్రికెట్‌కు మంచిది కాదు. వందశాతం జరిమానా ఏంటి. కోహ్లీ సీజన్‌కు 17 కోట్లు తీసుకుంటాడు. టోర్నీమొత్తం ప్లే ఆఫ్స్ ఫైనల్‌కలిపి 16 మ్యాచ్‌లు ఆడతాడనుకుంటే ఒక్కోమ్యాచ్‌ఫీజు కోటి అవుతుంది. ఆతడిపై జరిమానా కోటి అవుతుంది. ఇది భారీ జరిమానాయే. అయితే గంభీర్‌పరిస్థితి నాకు తెలియదు. ఆతడి ఫీజువివరాలుఫ్రాంచైజీకే తెలుసు. ఐపిఎల్ నిర్వాహకులు ఇలాంటివి మళ్లీ రాకుండా చూడాలి.

ఇప్పటికైతే భారీ శిక్ష వేసినట్లే అయితే ఇది సరిపోదు. పనిష్‌మెంట్‌మోతాదు పెంచాలి. మాకాలంలోను మైదానంలో పోటీతత్వం ఉండేది. మరీ ఇంత దూకుడును ఎవరిలోనూ చూడలేదు. ఇపుడు అంతా టీవీల్లోప్రత్యక్షంగా మ్యాచ్‌లను చూస్తున్నారని కాబట్టి మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం క్రికెటర్లుకు ఎంతో ఉందని అన్నాడు. మళ్లీరిపీట్‌చేస్తే క్రికెటర్లను సస్పెండ్‌చేయాలని సూచించాడు.



## పిచ్‌కవర్లను కప్పుతూ జాంటీరోడ్స్ పెద్దమనసు!

**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్న దక్షిణాఫ్రికా క్రికెటర్ జాంటీ రోడ్స్ మంచి ఫీల్డర్‌మాత్రమేకాకుండా ఎంతోమంచి మనసున్నవాడు కూడా. సాధారణంగా మ్యాచ్‌లకు వర్షం అంతరాయి కలిగిస్తే పిచ్‌పై కవర్లను కప్పడం చూస్తాం. కానీ ఆ కవర్లు లాగడానికి గ్రౌండ్‌మెన్ చాలా కష్టపడతారు. చాలా బరువుండే దానికి గ్రౌండ్‌లోకి తీసుకురావడం కత్తిమీద సామే. ఆకష్టం తెలిసినోడు కాబట్టే జాంటీరోడ్స్ గ్రౌండ్‌మెన్‌కు తనవంతు సాయం చేసాడు. బుధవారం సిఎస్కే, ఎల్‌ఎస్జీ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. లక్నో ఇన్నింగ్స్‌సమయంలో వర్షం రావడంతో గ్రౌండ్ సిబ్బంది రెయిన్ టర్పుయిన్ కవర్‌తో గ్రౌండ్‌లోకి వస్తున్నారు. ఇదిచూసిన జాంటీరోడ్స్ వారితోపాడు కవర్‌ను లాగేందుకు యత్నించాడుఏ. సిబ్బంది వద్దని వారించినా రోడ్స్ వినిపించుకోకుండా తన పనిచేసాడు. ఇంతలో ఒక వ్యక్తి వచ్చి వద్దుసార్ మేం చూసుకుంటాం అనగానే రోడ్స్ అక్కడినుంచి నిష్క్రమించాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. లక్నో తొలి ఇన్నింగ్స్‌లోనే ప్రారంభం అయిన వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఐపిఎల్‌కు లక్నోకెప్టెన్ దూరం

## మిగిలిన మ్యాచ్‌లకు కృనాల్‌పాండ్య కెప్టెన్

**లక్నో:** ఐపిఎల్2023సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌షాక్ తగిలింది. గాయంతో లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. సోమవారం ఆర్సీబీతో జరిగినమ్యాచ్‌లో కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్క్‌చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. బౌడరీ లైన్‌వద్ద బంతిని ఆపేందుకు పరిగెడుతూ మైదానంలో కుప్పకూలాడు. దీనితో తొడ కండరానికి గాయం కావడంతో లేవడానికి ఇబ్బందిపడ్డాడు. ఫిజియోలు వచ్చి స్ట్రెచర్‌పై రాహుల్‌ను తీసుకెళ్లారు. అయితే లక్నో బ్యాటింగ్ సమయంలో చివరిలో వచ్చిన రాహుల్ పరిగెత్తడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం లక్నోజట్టుతో ఉన్నప్పటికీ సిఎస్కేతో మ్యాచ్‌కు దూరం అవుగతాడు. రాహుల్ బుధశారమే ముంబయికి బయలుదేరాడు. బిసిసిఐ అధ్వర్యంలో వైద్యులు స్క్రీనింగ్‌చేసారు. రిపోర్టులతో వచ్చే ఫలితంపైనే కెఎల్‌రాహుల్ ఆడతాడా లేదా అనే అంశంపై స్పష్టత రానుంది. రాహుల్ గాయంతో తీవ్రత ఎక్కువ ఉంటే ఐపిఎల్ టోర్నీమొత్తానికే దూరం అవుతాడు. డబ్ల్యుటిసి ఫైనల్ కూడా అనుమానమే. ఆర్సీబీతో మ్యాచ్‌కుముందుప్రాక్టీస్‌లో గాయపడిన లక్నో బౌలర్ జయదేవ్ ఉనద్కత్ ప్రస్తుతంముంబైలో బిసిసిఐ పర్యవేక్షణలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఇక లక్నోకు కెప్టెన్‌గా కృనాల్‌పాండ్యా కొనసాగుతాడు. జూన్ 7నుంచి 11వరకూ జరిగే డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు టీమిండియా జట్టులో రాహుల్ ఉన్నాడు. రాహుల్ దూరంఅయితే ఆతనిస్థానంలో ఎవరిని ఎంపికచేయాలన్నది బిసిసిఐ ఆలోచిస్తోంది. సోషల్‌మీడియాలోమాత్రం రాహుల్ దూరం అయితే సర్ఫరాజ్‌ఖాన్ ఇషాన్‌కిషన్ హనుమ విహారిల్లో ఎవరో ఒకరిని ఎంపికచేసే అవకాశం ఉందని అభిమానులు వెల్లడించారు.



## ఇదే నా రిటైర్మెంట్ అని మీరే డిసైడ్‌చేసుకున్నారు!

### కామెంటేటర్‌కు ధోనీ ఝలక్

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్ సిఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీకి చివరిదని అందరూ అనుకుంటున్నారు. అందుకే సిఎస్కే ఎక్కడ మ్యాచ్ ఆడినా కేవలం ధోనీని చూడటంకోసమే పోటెత్తినట్లుగా ఫ్యాన్స్ వస్తున్నారు. సిఎస్కే గెలవడంతో సంబంధం లేకుండా కేవలం ధోనీకోసమే ఐపిఎల్‌చూస్తున్నట్లుగా అభిమానులుసైతం వివరిస్తున్నారు. ఎక్కడ మ్యాచ్ ఆడినాధోనీ బ్యాటింగ్‌కోసమే ఎంతో ఆతృతతో చూస్తున్నారు. రెండు బంతులాడినా చాలన్నట్లుగా ఫ్యాన్స్‌తీరు ఉంది. స్టేడియంలోని స్టాండ్స్‌మొత్తం సిఎస్కే జెర్సీలతో నిండిపోతాయి. టాస్ పడటానికి ముందునుంచే స్టేడియానికి పోటెత్తిన అభిమానులు ధోనీ ధోనీ అంటూ లక్నోస్టేడియంలో బుధవారం హోరెత్తించారు. టాస్ గెలిచిన సిఎస్కే కెప్టెన్‌ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇది చివరి ఐపిఎల్ అని ఫేర్‌వెల్‌గా మీకు సపోర్టుచేయడానిక ఇఇంతమంది వచ్చారు. దీన్ని ఎలా స్వీకరిస్తారు అని కామెంటేటర్ ప్రశ్నించాడు. ధోనీ ఇదినా చివరి ఐపిఎల్ అని మీరే డిసైడ్ అయ్యారు. నేనుకాదు అని నవ్వుతూ చెప్పాడు. అయితే వచ్చే ఏడాది ఐపిఎల్‌లో లక్నోలో మళ్లీ ధోనీని చూస్తాం సిద్ధంగా ఉండండి అనగానే అభిమానులు ధోనీ ధోనీ అని గట్టిగా అరుస్తూ చప్పట్లు చరిచారు. ఐపిఎల్ తర్వాత రిటైర్ కావాలని అనుకోడంలేదని, వచ్చే ఐపిఎల్‌కూడా ఆడే ఛాన్స్ ఉందని అభిమానులు తమకుతాము ఊహించుకుంటున్నారు. ఏదైనా ధోనీ రిటైర్మెంట్ వెనుక ఉన్న మిస్టరీకి కొంత జవాబు దొరికింది. క్లియర్ కావాలంటే ఐపిఎల్ 16వ సీజన్‌ఎండింగ్‌వరకూ చూడాల్సిందే.

# గోఫస్ట్‌పై ప్రాట్ అండ్ విట్నీ కౌంటర్!

**న్యూఢిల్లీ, మే 3:** బడ్జెట్ ధరలో విమాన సేవలు అందించే గోఫస్ట్ విమాన సంస్థను ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. దీంతో మూడు రోజుల పాటు సర్వీసులను నిలిపివేసింది. స్వచ్ఛంద దివాలా ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లను సరఫరా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని గోఫస్ట్ ఆరోపించింది. ఈ ఆరోపణలను పిడబ్ల్యూ సంస్థ ఖండించింది. తమకు గోఫస్ట్ సంస్థ సకాలంలో చెల్లింపులు చేయని దాఖలాలు చాలా ఉన్నాయని తెలిపింది. 'ప్రాట్ అండ్ విట్నీ సంస్థ ఎయిర్‌లైన్ కస్టమర్ల విజయానికి కట్టుబడి ఉంటుంది. మేం కస్టమర్లందరికీ డెలివరీ షెడ్యూల్‌ల విషయంలో ప్రాధాన్యత నిస్తూనే ఉన్నాం. గో ఫస్ట్‌కి సంబంధించిన మార్చి 2023 మధ్యవర్తిత్వ తీర్పును మా సంస్థ పాటిస్తోంది. ఇది న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఇంతకుమించి మేం ఏమీ మాట్లాడబోం' అని ప్రకటనలో పేర్కొంది. చెల్లింపుల వివరాలను మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు. ఇంజిన్ల సమస్యలతో గోఫస్ట్ సంస్థ 57 విమానాల్లో 28 కార్యకలాపాలు ఆపేయడంతో ఆర్థిక సమస్యలు తీవ్రమయ్యాయి. ఫలితంగా ఈ నెల 3,4 తేదీల్లో సర్వీసులను నిలిపి వేయడంతో పాటు దివాలా పరిష్కార ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టి ఢిల్లీ బెంచ్‌కి స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంది.




గోఫస్ట్‌కు అనుకూలంగా సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు అమెరికా ఇంజిన్ల సంస్థ ప్రాట్ అండ్ విట్నీ నిరాకరించడంతోనే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపింది. ఎన్‌సిఎల్‌టి కనుక తమ దరఖాస్తును అంగీకరిస్తే, విమానాలు మళ్లీ నడుపుతామని సంస్థ తెలిపింది. గోఫస్ట్ దివాలా నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, స్పైస్‌జెట్ షేర్లు పరుగులు తీశాయి. గోఫస్ట్ దివాలా పరిష్కారానికి దరఖాస్తు చేయడం, మూడు రోజుల పాటు సర్వీసుల రద్దు నేపథ్యంలో ఈ స్టాక్స్‌కు కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బిఎస్ఇలో ఇండిగో షేరు 7.99 శాతం మేర లాభంతో 2,235 వద్ద ట్రేడవుతుండగా, స్పైస్‌జెట్ షేరు కూడా 5.58 శాతం లాభంతో 33.25 వద్ద ట్రేడవుతోంది.

## గుజరాత్‌లో అంబానీ వర్సెస్ అదానీ..

**అహ్మదాబాద్, మే 3:** కొంత గ్యాస్ తీసుకున్న తర్వాత గౌతమ్ అదానీ మళ్లీ పత స్పీడ్ అందుకున్నారు. అయితే ఈ సారి పోరుకు గుజరాత్ క్షేత్రంగా మారబోతోంది. దేశంలోని దిగ్గజ వ్యాపారవేత్తలు అంబానీ, అదానీ ఒక కంపెనీ కోసం సొంత రాష్ట్రంలో పోటీకి దిగడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దివాలా తీసిన కంపెనీని కొనుగోలు చేసేందుకు దిగ్గజాల మధ్య గట్టి పోటీ మొదలైంది. ఈ క్రమంలో గుజరాతకు చెందిన భద్రేశ్వర్ విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీపవర్, టొరెంట్ పవర్, వేదాంత, జిందాల్ పవర్ సహా 14 కంపెనీలు రేసులో నిలిచాయి. దివాలా ప్రక్రియలో ఉన్న భద్రేశ్వర్ విద్యుత్‌ను సొంతం చేసుకునేందుకు వీటి మధ్య గట్టి పోటీ జరగనుందని తెలుస్తోంది. విద్యుత్ ప్లాంట్‌కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ మధ్య పోటీ ఎలా ఉండనుందనే దానిపై మార్కెట్లో ఆసక్తి నెలకొంది.



గతంలో కూడా రెండు సంస్థలు అనేక ప్రాజెక్టుల్లో ముఖాముఖి పోటీలో నిలిచాయి. ఈ రెండు హెవీవెయిట్ కార్పొరేట్ హౌస్‌లు గతంలో ఎస్‌కెఎస్‌పవర్, ల్యాంకో అమర్‌కంటక్ పవర్ కోసం రిజల్యూషన్ ప్లాన్‌లను అందించిన విషయం విదితమే. అయితే అప్పటిలో రెండు దూకుడుగా వేలం వేయలేదని అంతర్గత వర్గాల ద్వారా సమాచారం. ఇప్పటికే రెండు గ్రూప్స్ తమ బిడ్లను దాఖలు చేశాయి. అలాగే పెద్ద కార్పొరేట్ సంస్థలైన రిలయన్స్, అదానీ గ్రూప్స్ ఫ్యూచర్ రిటైల్ వ్యాపారాన్ని చేజిక్కించుకోవడం కోసం తమఆసక్తిని సమర్పించాయి. భద్రేశ్వర్‌విద్యుత్‌పై ఆసక్తి చూపిన ఇతర కంపెనీలు షెరీషా టెక్నాలజీస్, అనిల్ జైన్‌కు చెందిన రిఫెక్స్ ఇండస్ట్రీస్‌లో కంపెనీ ఇటీవల 22.7శాతం వాటాలను కొనుగోలుచేసింది. జెపి ఇస్కాన్, కాండ్లా అగ్రో అండ్ కెమికల్స్, కచ్ కెమికల్స్ ఇండస్ట్రీస్ కూడా ప్రారంభ బిడ్‌లను సమర్పించినట్లు సమాచారం. భద్రేశ్వర్ విద్యుత్‌కు గుజరాత్‌లోని కచ్‌లో ఒక్కొక్కటి 150 ఎండబ్ల్యూ సామర్థ్యంతో రెండు బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. మొదటి యూనిట్ 2015 ఫిబ్రవరిలో పూర్తికాగా, రెండో యూనిట్ ఫిబ్రవరి 2016లో పూర్తయింది.

## స్పైస్‌జెట్ సేవలు పునరుద్ధరణ

**ముంబై, మే 3:** దేశీయ విమానయాన రంగంలో కొంత గందరగోళ పరిస్థితులు అలుముకున్నాయి. మంగళవారం గో ఫస్ట్ డబ్బు కొరతతో దివాలా తీస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. అయితే ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకోవాలని స్పైస్‌జెట్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గోఫస్ట్ దివాలా తీసిన తీయడంతో స్పైస్‌జెట్ పెద్ద నిర్ణయం తీసుకుంది. గ్రౌండ్ ఫ్లీట్‌ను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు స్పైస్ జెట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. దాదాపు 25 విమానాలను పునరుద్ధరించడానికి రూ.400కోట్ల రుణం తీసుకోవాలని చూస్తోంది. పునరుద్ధరణ కోసం నిధులను ప్రభుత్వ ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఇసిఎల్‌జిఎస్) తీసుకోనున్నట్లు తెలిపారు. త్వరలోనే గాల్లోకి తమ గ్రౌండెడ్ విమానాలు తిరిగి సేవల్లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు అజయ్‌సింగ్ తెలిపారు. ఇసిఎల్‌జిఎస్ నిధుల్లో ఎక్కువ భాగం వినియోగించి, రాబోయే పీక్ ట్రావెల్ సీజన్‌ను కేపిటలైజ్ చేయడంలో, సద్వి నియోగం చేసుకోవాలని కంపెనీ ప్రయత్నిస్తోంది.




ఇంజిన్ తయారీదారు ప్రాట్ అండ్ విట్నీ సరఫరాను నిలిపివేయడంతో చాలా విమానాలు ఎగరగలేని పరిస్థితిలో ఉన్నాయని వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ గోఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా తెలిపారు. దీనివల్ల కంపెనీకినిధుల కొరత ఏర్పడి చమురుకంపెనీలకు బకాయిలను చెల్లించలేనిపరిస్థితులు ఏర్పాడ్డాయి. దీంతో కంపెనీలు చమురు సరఫరాను నిలిపివేయగా, రెండు రోజులు పాటు విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది.

## 13యేళ్ల గరిష్టానికి సేవల రంగం


**న్యూఢిల్లీ, మే 3:** కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి అత్యంత వేగంగా వృద్ధి చెందడంతో భారత సేవల రంగ కార్యకలాపాలు ఏప్రిల్‌లో దాదాపు 13యేళ్ల గరిష్టానికి చేరాయి. బుధవారం విడుదలైన డేటా ప్రకారం, ఎస్‌అండ్ పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి ఏప్రిల్‌లో 62 పాయింట్లకు పెరిగింది. 2010జూన్ తర్వాత ఇదే అత్యధికం కావడంవిశేషం. అంతకుముందు మార్చిలో పిఎంఐ సూచి 57.8 పాయింట్లుగా నమోదైంది. ధరల ఒత్తిడి ఉన్నప్పటికీ సేవల రంగ కార్యకలాపాలకు డిమాండ్ ఊపందుకుంది. ముఖ్యంగా ఆర్థిక, బీమా రంగాల్లో కొత్త ఆర్డర్లతోపాటు అంతర్జాతీయఆర్డర్లు కూడా భారీగా పుంజుకున్నాయి. వరుసగా మూడోనెలా కొత్త ఎగుమతి వ్యాపారాలు పెరిగాయి. అందుకు సేవల పిఎంఐ రికార్డు దశాబ్దానికి పైగా గరిష్టంగా నమోదయ్యాయి. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గడచిన మూడు నెలల్లో అత్యధికంగా పెరిగాయి. గిరాకీతో పాటు ఖర్చులు పెరగడంతో ఈ రంగంలోని కంపెనీలు సేవల ధరలను పెంచాయి. అయితే కొత్త ఉద్యోగాలు మాత్రం స్థిరంగానే ఉన్నాయని ఎస్‌అండ్‌పి నివేదిక తెలిపింది. కాగా పిఎల్ఐ సూచి సాధారణంగా 50పాయింట్లకుపైన నమోదైతే వృద్ధిగాను, 50కంటే తక్కువ ఉంటే క్షీణతగాను పరిగణిస్తారు.



# వాణిజ్యం


## తగ్గనున్న వంట నూనె ధరలు!

**ముంబై, మే 3:** ఆర్థిక సంవత్సరం మొదలైందంటే చాలా ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తుంటారు. నిత్యావసర వస్తువుల ధరల్లో మార్పులు జరుగుతాయని ఆశతో ఉంటారు. నిత్యావసర వస్తువుల్లో ఒకటైన వంట నూనె ధరలు కొద్ది రోజుల నుంచి స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో కేంద్రం గుడ్ న్యూస్ అందించింది. వంట నూనె ధరలను తగ్గిస్తూ ఊరటనిచ్చారు. గ్లోబల్ మార్కెట్‌లో రేట్ల తగ్గుదలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లో కూడా వంట నూనె ధరలను తగ్గించాలని ఆయిల్ కంపెనీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కుకింగ్ ఆయిల్ ధరలను ఏకంగా 6శాతం తగ్గించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కమొడిటీ రేట్లకు అనుగుణంగా వంట నూనె ధరలు కూడా తగ్గించాలని తెలిపింది. ఫార్చ్యూన్ బ్రాండ్ ఆయిల్, జెమిని ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ వంటి కంపెనీలు వంట నూనె ధర లీటరుకు రూ.5 నుంచి రూ.10 చొప్పున తగ్గించనున్నట్లు తెలిసింది. ఈ రేట్లు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది.



## అదానీ విల్మార్ లాభాలు 60% డౌన్


**ముంబై, మే 3:** మార్చి 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలోని చివరి నాలుగో త్రైమాసికంలో అదానీ విల్మార్ లాభం యేడాది ప్రాతిపదికన ఏకంగా 60శాతం తగ్గి రూ.94 కోట్లకు పరిమితమైంది. ఆదాయం కూడా 7శాతం క్షీణించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.234 కోట్లుగా నమోదయింది. ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.13,872.6గా నమోదయింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.14,917.2 కోట్లుగా నమోదయింది. అంటే ఏడు శాతం క్షీణించింది. 2022-23 పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను ఆదాయం రూ.58,185 కోట్లు కాగా, లాభం రూ.582 కోట్లుగా నమోదైంది.




2023లో ఈ కంపెనీ సేల్స్ 5 మిలియన్ మెట్రిక్ టన్నులను క్రాస్ చేసింది. వీట్, రైస్ ఈ రెండింటి వ్యాపారం గత ఆర్థిక సంవత్సరంలో రూ.1000 కోట్లు దాటింది. ఎడిబుల్ ఆయిల్ రంగంలో 8శాతం వృద్ధి నమోదయింది. అదానీ విల్మార్ అన్ని కేటగిరీల వ్యాల్యూమ్ పెరుగుదల 3శాతంగా నమోదైంది. 2023లో ఫుడ్ అండ్ ఎఫ్‌ఎంసిజి సెగ్మెంట్ రెవెన్యూ రూ.4000 కోట్లుగా నమోదయిందని, యేడాది ప్రాతిపదికన 39శాతం వృద్ధిని నమోదు చేసిందని, వ్యాల్యూమ్ పరంగా 55శాతం పెరిగిందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఎడిబుల్ ఆయిల్స్ బ్రాండెడ్ సేల్స్ వ్యాల్యూమ్ 4 శాతం పెరిగినట్లు వెల్లడించింది. కాగా హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదిక అనంతరం గత కొన్ని నెలలుగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు నష్టాల్లో కూరుకుపోయిన విషయం విదితమే.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 3:** సెన్సెక్స్‌లో వరుస ఎనిమిది రోజుల లాభాలకు బుధవారం బ్రేక్ పడింది. ఉదయమే నష్టాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 61,274.96 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 61,024.44 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. సెన్సెక్స్ చివరికి 161.41 పాయింట్ల నష్టంతో 61,193.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 57.80 పాయింట్లు క్షీణించి 18,089.85 వద్ద ముగిసింది.



మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఆరు పైసలు పుంజుకొని 81.81 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి షేర్లు పుంజుకున్నాయి. భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, యాక్సిస్‌బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, రిలయన్స్, ఎస్‌బిఐ, విప్రో వంటి షేర్లు నష్టపోయాయి. హావెల్స్ ఇండియా షేరు బుధవారం 1.57 శాతం పెరిగి రూ.1,244 వద్ద నిలిచింది. రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.4.50 తుది డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ నిర్ణయించింది. మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలను అదానీ విల్మార్ ప్రకటించింది. పన్నేతర లాభాలు 56శాతం, ఆదాయం 8శాతం క్షీణించడం విశేషం. దీంతో కంపెనీ షేరు ఈ రోజు 4.59 శాతం నష్టపోయి రూ.396.40 వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14